ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HV137

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

123661

సంపుటి 17 సంచిక 258 | విజయవాడ, మార్చి 24, 1977 గురువారం | 6 పేజీలు 30 పైసలు

USHA LARGEST RANGE WIDEST CHOICE

ఉషా పంకాలు

టోకు ధరలకు లభించును.

విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్ | ప్రకాశం రోడ్డు, విజయవాడ - 2.

లోకసభలో 18 మంది మహిళలు

న్యూఢిల్లీ, మార్చి 23— కొత్త లోకసభ సభ్యులలో 18 మంది మహిళలు వున్నారు. రద్దయిన లోకసభలో కంటే కొత్త లోకసభలో మహిళల సంఖ్య తక్కువ. రద్దయిన లోకసభలో 21 మంది మహిళలు సభ్యులుగా వుండేవారు.

కొత్త లోకసభకు ఎన్నికైన మహిళలలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌ల నుంచి చెరి ముగ్గురు, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో ఒక్కొక్కదాని నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, జమ్ము-కాశ్మీర్, నాగాలాండ్, కర్ణాటకల నుంచి ఒక్కొక్కరి చొప్పున వున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా శ్రీ చవాన్ ఎన్నిక

ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర వహిస్తామని హామీ

న్యూఢిల్లీ, మార్చి 23— విదేశాంగ మంత్రిగా పదవీ విరమణ చేయనున్న శ్రీ వై. బి. చవాన్ పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆయన పేరును శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించగా, శ్రీ సి. ఎం. స్టీఫెన్ బలపరచారు.

పార్లమెంట్‌లో తమ పార్టీ ప్రతిపక్షంగా "నిర్మాణాత్మకమైన పాత్ర వహించగలదని శ్రీ చవాన్ పత్రికా విలేకరులకు చెప్పాడు.

"నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం అంటే పార్లమెంట్‌లో నిర్దిష్టమైన ఎజెండాలో పని చేయడమే. కాంగ్రెసు ఏ విధానాలకైతే కట్టుబడి వున్నదో వాటిని పరిరక్షించి పటిష్టం చేయడమే" అని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమైక్యతతో పటిష్టంగా మనగల్గుతుందనడంలో ఎట్టి సందేహం లేదని శ్రీ చవాన్ స్పష్టీకరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఇక్కడ పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో సమావేశమై కొత్త నాయకుని ఎన్నుకొన్నది. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. దేవరాజ అర్స్ అధ్యక్షత వహించారు. దాదాపు 300 మంది సభ్యులు హాజరైనారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో ఇప్పుడు మొత్తం 316 మంది సభ్యులు వున్నారు. వారిలో 153 మంది రాజ్యసభకు, 153 మంది కొత్త లోకసభకు చెందినవారు.

అర్థిక మంత్రిగా పదవీ విరమణ చేయనున్న శ్రీ సి. సుబ్రహ్మణ్యం పార్టీ నాయకత్వానికి శ్రీ చవాన్ పేరును ప్రతిపాదించారు. [illegible] లోకసభలో పార్టీ డిప్యూటీ లీడర్ శ్రీ సి.ఎం. స్టీఫెన్ బలపరచారు.

పార్టీ కొత్త నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

ఈ సమావేశంలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, తమ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంగా ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించబోతున్నదని తెలిపాడు.

తాము ఏ ప్రజాస్వామ్య వ్యవస్థకైతే నిర్మాతలమై వున్నామో అది వర్ధిల్లడం కోసం ప్రతిపక్షంగా తాము నిర్మాణాత్మకమైన పాత్ర వహించబోతున్నామని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

"కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్యానికి పెట్టనికోట. పార్లమెంట్‌లో మేము సమర్థవంతంగా సమర్థమైన పాత్రను నిర్వహిస్తాము"అని శ్రీ చవాన్ హామీ ఇచ్చాడు.

ఎదకొండు సంవత్సరాలపాటు నాయకురాలుగా వుండి పార్టీకి శ్రీమతి ఇందిరా గాంధీ చేసిన దృఢమైన సేవకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసే తీర్మానాన్ని కూడా సమావేశం ఆమోదించింది. ఆ తీర్మానాన్ని అధ్యక్షులు ప్రతిపాదించారు.

ఆ కాలంలో ఆమె పార్టీని సమైక్యంగాను, సుస్థిరంగాను, పుంజుడమేగాక, సరైన మార్గాన నడిపించారని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ మరొక తీర్మానం ఆమోదించారు.

లోకసభలో చీఫ్ విప్‌గా శ్రీ కె. రఘురామయ్యను ఎన్నుకొన్నారు. రాజ్యసభలో చీఫ్‌విప్‌గా శ్రీ ఓమ్ మెహతాను ఎన్నుకొన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఎన్నికయిన తరువాత శ్రీ చవాన్ విలేకరులను కలుసుకొన్నప్పుడు. 42వ రాజ్యాంగ సవరణ చట్టం రద్దు,పత్రికలపై విధించిన ఆంక్షల రద్దు వంటి సమస్యలను జనతా పార్టీ సభలో తీసుకొచ్చినప్పుడు కాంగ్రెసు పార్టీవలాంటి వైఖరి అవలంబిస్తుందని అడిగిన ప్రశ్నకు. వాస్తవంగా ఆ ప్రతిపాదనలపై అధారపడి తమ పార్టీ వైఖరి వుంటుందని శ్రీ చవాన్ చెప్పారు.

ఒక వ్యక్తిగా తాను పనిచేయనని, పార్టీ అభిప్రాయం, విధానాలననుసరించి తాను పనిచేస్తానని మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ చెప్పారు.

అత్యయిక పరిస్థితి కాలంలో మితిమీరి చేసిన అక్రమాలపై విచారణ జరపాలని కొంత మంది జనతాపార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనల గురించి ఒక విలేకరి ప్రశ్నించగా, మొదటి విషయం అసలు అతిగా అక్రమాలు ఏవైనా జరిగాయేమో చూడవలసి వుందని శ్రీ చవాన్ చెప్పారు. బాధ్యతగల ప్రజలు తమ తప్పులను యిత

(మిగతా 3 వ పేజీలో)

లోకాంతరు

"నిన్న మీవారితో ఎగ్జిబిషన్‌కు వెళ్ళారుకదా. ఏం కొనిచ్చారు?"

"ఓ అప్పడం కొనిచ్చారు!"

కౌన్సిల్‌లో ఛలోక్తులు

హైదరాబాద్, మార్చి 23— శాసన మండలిలో నిన్న వినిపించిన ఛలోక్తులు దిగువ ఇస్తున్నాము:

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ: వర్షాలు లేక పైర్లు పోతే భగవంతుడు చేశాడని అంటారు. పంటలు పండితే ప్రభుత్వం పండించిందని అంటారు.

అబద్ధాలకు కూడా ఒక పరిమితి వుండాలి.

కాగితాలతోను, ఉపన్యాసాలతోను పనులు జరగవు.

ఇదువరకు సూత్రాలే కాదు, మొత్తం ఎన్ని సూత్రాలు వున్నాయో మాకే కాదు- మీకు కూడా తెలియదు.

అన్నింటికి ఒకే ఒక సూత్రం అ సూత్రం తెగింది.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ 24 గంటలూ రేడియోలో చెప్పిందగానే ధరలు పడిపోవు.

ప్రజలను తప్పుదారి పట్టించే బడ్జెట్

—ప్రతిపక్ష నాయకుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు. మార్చి 23 — నేడు రాష్ట్రశాసన మండలిలో బడ్జెట్ అంచనాలను సభా నాయకుడు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సమర్పించాడు.

మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ ఓంకార్ బడ్జెట్‌పై వ్యాఖ్యానిస్తూ, ఇది మన ఆర్థిక సంక్షోభాన్ని సూచిస్తుందన్నారు.

కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ చేమురుపల్లి శ్రీకృష్ణ బడ్జెట్‌లో ఉక్కు కర్మాగారం. పైర్ ఫ్యాక్టరీ. అల్యూమినియం ఫ్యాక్టరీల ప్రస్తావన లేకపోవడం ఆశ్చర్యకరమని, లోటును ఎలా భర్తీ చేస్తారో అర్థం కావడంలేదని అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు : "ఇది ధనికుల బడ్జెట్, ఇది పేదలను ఇంకా పేదవారిని కావస్తుంది."

విద్యావ్యాప్తికి సంబంధించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేదని శాసనమండలి సభ్యుడు శ్రీ కొదేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

శ్రీ వి. పి. రాఘవాచారి : "ఈ బడ్జెట్ డబ్బుగలవారిదే. ఇది సామాన్యునికిసంబంధించింది కాదు".

ఈ బడ్జెట్ లెక్కలతాడు మాదులో ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా విస్తారంగా వున్నదని శాసనమండలి సభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశ రెడ్డి వ్యాఖ్యానించారు.

శాసనమండలికి శ్రీ రాజగోపాలనాయుడు రాజీనామా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23— చిత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గంనుంచి కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ పి. రాజగోపాలనాయుడు శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఈ ఉదయం ఈ విషయాన్ని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుడు శ్రీ నిపర్తి వెంకట సుబ్బయ్య శాసనమండలిలో ప్రకటించారు.

ఎన్నికల ఫలితాలు

పోటీ లేకుండా కాంగ్రెస్ గెలుచుకొన్న రెండు సీట్లతోసహా వరకు ప్రకటించిన స్థానాలు : 539

జనతా :	270
కాంగ్రెస్ :	153
ప్రజాస్వామ్య కాంగ్రెసు	28
ఎ. ఐ. అన్నా డి ఎమ్.కె	19
మార్క్సిస్టు	22
సి. పి. ఐ.	7
ఇతరులు	23
డి. ఎం కె.	1
అకాలీదళ్	8
ఇండిపెండెంట్స్	8

లోకసభలో సగం స్థానాలు జనతాపార్టీ కైవసం

న్యూఢిల్లీ, మార్చి 23— లోకసభలోని 542 స్థానాలలో జనతాపార్టీ ఈ ఎన్నికలలో 271 స్థానాలను గెలుచుకొంది. ఇంత వరకు 539 స్థానాల ఫలితాలను మాత్రమే ప్రకటించారు.

మిగిలిన మూడు నియోజకవర్గాలలో యింకా పోలింగ్ జరగవలసి వుంది. జనతా పార్టీ తన స్వంత ఎన్నికల చిహ్నంపై 270 స్థానాలు గెలుచుకొంది. జనతాపార్టీ బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా గెలుపొందాడు.

జమ్ము కాశ్మీర్‌లో రాష్ట్ర శాఖ నిలబెట్టిన అభ్యర్థిని అధిష్టానవర్గం తరువాత తిరస్కరించింది. కాని, ఆ అభ్యర్థి అధికార జనతా అభ్యర్థిని ఓడించి లోకసభకు ఎన్నికయ్యాడు.

ఈ ఎన్నికలలో ఘోర పరాజయాలు పొందిన పార్టీలలో కాంగ్రెసు కాక, డి. యం. కె., కమ్యూనిస్టు పార్టీలు కూడా వున్నాయి.

(మిగతా 3 వ పేజీలో)

లోకసభ ఎన్నికలలో 34 మంది కేంద్ర మంత్రుల ఓటమి

న్యూఢిల్లీ, మార్చి 23— సాధారణ ఎన్నికలలో పోటీచేసిన కేంద్ర మంత్రులలో మూడింట రెండు వంతులకు పైగా మంది ఓడిపోయారు.

49 మంది పోటీ చేయగా,15 మంది మాత్రమే తిరిగి ఎన్నికయ్యారు. 13 మంది క్యాబినెట్ మంత్రులలో ఎడుగురు ఎన్నికయ్యారు. అయితే పోటీ చేసిన 17 మంది స్టేట్ మంత్రులలో నలుగురు, 19మంది డిప్యూటీ మంత్రులలో నలుగురు మాత్రమే తిరిగి ఎన్నికయ్యారు.

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గంలో పోలింగ్ తరువాత జరుగుతుంది. ఆ నియోజకవర్గం నుంచి టూరిజం శాఖ డిప్యూటి మంత్రి శ్రీ వీర భద్రసింగ్ పోటీచేస్తున్నాడు.

ఓడిపోయిన క్యాబినెట్ మంత్రులలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కాక, శ్రీ బన్సీలాల్, శ్రీ జి ఎస్. ధిల్లాన్, శ్రీ హెచ్. ఆర్. గోఖలే, శ్రీ కె డి. మాలవీయ, డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ వున్నారు.

ఓడిపోయిన స్టేట్ మంత్రులలో శ్రీయుతులు ప్రణబ్ కుమార్ ముఖర్జీ, కె. సి. ఎంత్. వి సి శుక్లా. బంద్రజిత్ యాదవ్, హెచ్. కె. ఎల్. భగత్, రామ్ సేవక్. వి.ఎన్. గాడ్గిల్, షానవాజ్ ఖాన్, ఎ.పి. మౌర్యా, ఎ.పి. శర్మ, సురేంద్ర పాల్ సింగ్, విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్, జె బి. పట్నాయక్ వున్నారు.

ఓడిపోయిన డిప్యూటీ మంత్రులలో శ్రీయుతులు జియావుర్ రహమాన్ అన్సారీ, ఎ. కె. ఎం. ఇసాక్, అరవింద నీతమ్, జగన్నాథసహాడియా, సిద్ధేశ్వర ప్రసాద్, సుఖదేవ్‌ప్రసాద్, శ్రీమతి సుశీలారోహాట్గీ శ్రీ భుటాసింగ్, శ్రీ బల్బీర్‌సింగ్, కేదార్‌నాథ్‌సింగ్, రణ్‌జీత్‌సింగ్, బాలగోవిందవర్మ, డి.పి. యాదవ్, సి.పి. మజ్జీ వున్నారు.

ఎన్నికలలో విజయం పొందిన క్యాబినెట్ మంత్రులలో శ్రీయుతులు టి. ఎ. పాయ్ శ్రీ కె బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ కరణ్ సింగ్, సి సుబ్రహ్మణ్యం, హితేంద్రదేశాయ్, కె రఘురామయ్య వున్నారు.

గెలుపొందిన స్టేట్ మంత్రులలో శ్రీ ఎస్. జాక్సి, డాక్టర్ వి ఎ సయీద్ మహ్మద్, మహ్మద్ షఫీఖురేషి, ఎ. పి షిండే వున్నారు.

గెలుపొందిన డిప్యూటీ మంత్రులలో శ్రీయుతులు ఎఫ్. హెచ్. మొహిసిన్, టి శంకరానంద్, జి. వెంకటస్వామి వున్నారు.

52.5కోట్లనికరపు లోటుతో 1977-78 సంవత్సరపు తాత్కాలిక బడ్జెట్ శాసనసభకు సమర్పణ

రెవిన్యూ ఖాతాలో ఆదాయం 763.36 కోట్లు, ఖర్చు 697.55 కోట్లుగా అర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి అంచనా: పెట్టుబడి ఖర్చుగా 201.17 కోట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23— ఆంధ్రప్రదేశ్ అర్థిక మంత్రి శ్రీ విడవల రంగారెడ్డి నేడు 62.5 కోట్ల రూపాయల లోటు బడ్జెట్‌ను శాసన సభకు సమర్పించాడు. శిస్తులు, బకాయిలు సమర్థంగా వసూలు చేయడం, కేంద్రం నుంచి అధికసహాయం, రిజర్వు నిధుల వినియోగంద్వారా లోటును భర్తీ చేయగలమని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

రెవిన్యూ ఆదాయం 763.36 కోట్లుగాను ఖర్చు 697.55 కోట్ల రూపాయలుగాను తాత్కాలిక బడ్జెట్‌లో అంచనా వేశారు.

సమగ్రమైన రూపంలో బడ్జెట్‌ను మరొక పారి శాసన సభకు సమర్పించగలమని శ్రీ రంగారెడ్డి వాగ్దానం చేస్తూ, జులై వరకు నాలుగు నెలల పద్దులను (వోట్ ఆన్ అకౌంట్) ఆమోదం తెలుపవలసిందిగా సభను అభ్యర్థించాడు.

కొత్త బడ్జెట్‌లో వచ్చేఏడాది పెట్టుబడుల ఖాతా కింద వ్యయం 201.17 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. 1976-77 సవరించిన అంచనాలలో ఈ మొత్తం 168.90 కోట్లు మాత్రమే.

శ్రీ రంగారెడ్డి తమ సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగంలో ధరలలో పెరుగుదల కట్టించినట్లు అంగీకరించాడు. అయితే, 1975లో పోలిస్తే ఇప్పుడు ధరలు తగ్గాయని ఆయన తెలిపాడు.

భూమిలేని పేదలకు 22 లక్షల ఎకరాలు పంచినట్టు, 50 వెలమంది పేదలకు ఇండ్ల స్థలాలపై యాజమాన్యపు హక్కు సంక్రమింప చేసినట్టు శ్రీ రంగారెడ్డి వెల్లడించాడు.

వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతిని అర్థిక మంత్రి క్లుప్తంగా సమీక్షించాడు.

అర్థిక మంత్రి శ్రీ విడవల రంగారెడ్డి బడ్జెట్ ప్రసంగం సంగ్రహ పాఠం;

అధ్యక్ష మహాశయా!

1977-78 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెటును సమర్పిస్తున్నాను. ఇటీవల మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల దృష్ట్యా మీ శాసన సభ, శాసన మండలి సమావేశాలు కొద్ది కాలం మాత్రమే జరుగుతున్నందున, అర్థిక సంవత్సరం త్వరలో నేపథ్యాన్ని కాబోతున్నందున తిరిగి సమావేశం జరిపి బడ్జెటును సవరంగా పరిశీలించే వరకు పరిపాలన నిర్వహణకు తగినంత నిధులను ఆమోదించి సమకూర్చడం అవసరమయింది. అందువల్ల "ఏ-అన్-అకవుంట్" పద్ధతిలో, 1977 జులై నెల వరకు, రాబోయే నాలుగునెలలకు మాత్రమే తాత్కాలికంగా యీ బడ్జెటును ప్రవేశపెడుతున్నాను పూర్తి బడ్జెటును మళ్ళీ ఒకసారి తమకు నివేదించుదుంటాను.

అర్థిక స్థితిగతులు

1976-77 సంవత్సరానికి ముందు వరుసగా మూడేండ్లపాటు రాష్ట్రంలో గణనీయమైన అర్థిక ప్రగతి సాధించాము. 1975-76 సంవత్సరాల మధ్యకాలంలో, స్థిరమైన ధరల ప్రకారం లెక్కించుకుంటే మన రాష్ట్ర అర్థిక వ్యవస్థలో సంవత్సరానికి సగటున 7.3 శాతం రాబడి పెరుగుదల రేటు కనిపించింది. ఈ మూడేండ్ల కాలంలో అపార ధాన్యాల ఉత్పత్తి 27.3 లక్షల టన్నులు పెరిగింది. అంటే 40.5 శాతం పెరిగిందన్నమాట. పారిశ్రామికోత్పత్తుల సూచీ సంఖ్య, 1973 కంటే 74 లో 14.4 శాతం. 1974 కంటే 75 లో 12.4 శాతం. 1975 కంటే 76 లో 10.6 శాతం పెరిగింది. ఈ విధంగా కడచిన మూడేండ్ల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన అర్థిక ప్రగతి సాధించడమే కాకుండా మన అర్థిక వ్యవస్థ విలక్షణాత్మకమైన నిరాటంకంగా ముందుకు సాగిపోవడానికి తగినంత బలంగా గట్టి పునాదులు ఏర్పడినాయి.

తుపానుల పల్లగింపు

అయితే వ్యవసాయ రంగంలో మాత్రం ఈ యేడు మనకు గట్టి దెబ్బ తగిలింది. గత సంవత్సరం అక్టోబరు,నవంబరు నెలల్లో కోస్తాజిల్లాలలో వరుసగా వచ్చినతుపానులలో అర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. దీనికి తోడు అంతకుముందే సకాలంలో వర్షాలు లేక తెలంగాణాలో కొంత భాగం లోనూ, రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోనూ తీవ్రమైన అనావృష్టి పరిస్థితి కూడా ఏర్పడింది. ఈ కారణాల వల్ల యీ యేడు సమృద్ధిగా పంటలు పండుతాయనుకున్న మన ఆశలు అడియాసలయ్యాయి. ఖరీఫ్ తరుణంలో పంటల ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. దీనికి తోడు గోదావరి ఆనకట్టకు గండిపడడం మూలంగా వ్యవసాయ పరిస్థితి మరీ దిగజారిపోయింది.

ఖరీఫ్ తరుణంలో మన రబీపంట కాలంలోనూ గోదావరి డెల్టా తూర్పు, మధ్య ప్రాంతాలలోబాలాలకు తగినంతనీరు లభించడానికి అవకాశం లేకపోయింది. ఈ గడ్డు పరిస్థితులనన్నిటినీ తట్టుకోడానికి ప్రభుత్వం తనకు అనేక సహాయక చర్యలు తీసుకున్నది. తుపానులవల్లా, అనావృష్టి వల్లా దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయక చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం 12 కోట్ల 18 లక్షల రూపాయల మొత్తం మంజూరు చేసింది. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం తుపాను బాధితుల సహాయార్థం ప్రణాళిక సహాయం క్రింద అదనంగా రూ. 8 కోట్ల 53 లక్షల మొత్తాన్ని విడుదల చేసింది. ఇందులో చేనేత పారిశ్రామికులకు సహాయంకోసం రూ. 50 లక్షలు, మత్స్య పారిశ్రామికుల కోసం రూ 25 లక్షలు చేరి వున్నాయి. రైతులను ఆదుకోడానికి వారి

(మిగతా 5 వ పేజీలో)

ఆరవ లోకసభ అవతరణ: ఎలెక్షన్ కమిషన్ ప్రకటన

—శుక్రవారంనాడు తొలి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 23—ఎలెక్షన్ కమిషన్ నేడొక ప్రకటన జారీ చేయడంతో ఆరవ లోక సభ నిర్మితమైంది.

1951 ప్రజా ప్రతినిధుల చట్టంలోని 73 వ నిబంధన ననుసరించి ఎలెక్షన్ కమిషన్ పోలింగ్ జరగనివి మినహాగా ఇతర అన్ని నియోజక వర్గాలలో ఆరవ జనరల్ ఎన్నికల ఫలితాలను గజట్‌లో ప్రకటించింది.

దీనితో ఎన్నికల కార్యక్రమం పరిసమాప్తమైంది. కొత్తలోకసభ శాసన బద్ధంగా అవతరించింది.

ఆరవ లోకసభ మొదటి సమావేశం తాత్కాలిక కార్యక్రమం ప్రకారం శుక్రవారం నాడు జరుగుతుంది.ఆ రోజున కొత్త సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు.

లోకసభ వారు శనివారంనాడు కొత్త స్పీకర్‌ను ఎన్నుకొనగలరని భావిస్తున్నారు.

తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి మార్చి 28 వ తేదీన పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు.

తర్వాత ఉభయ సభలు విడిగా సమావేశమౌతాయి.

శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ స్మృతికి శ్రద్ధాంజలి సమర్పిస్తూ అని తీర్మానాలు ఆమోదిస్తాయి.

లోకసభ సమావేశం కొన్ని రోజుల పాటు వాయిదాపడిన తర్వాత తిరిగి సమావేశమై 1977-78 వ సంవత్సరపు తాత్కాలిక బడ్జెట్టును, రైల్వే బడ్జెట్టును పరిశీలిస్తుంది. తమిళనాడు, పుదుచ్చేరి, నాగాలాండ్ బడ్జెట్లు కూడా ప్రతిపాదింపబడతాయి.

ఈ బడ్జెట్లపైన ఇండియా ప్రభుత్వం తాత్కాలికపు బడ్జెట్ పైన మార్చి 30వ తేదీన చర్చ జరుగుతుంది.

రాజ్యసభ కూడా ఈ బడ్జెట్లను చర్చించి, అదేరోజున లేదా మార్చి 31వ తేదీన వాటిని లోకసభకు త్రిప్పి పంపుతుంది.

రద్దయిన కొన్ని పౌరుల ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మార్చి 23— 1975 జూన్ నెలలో అత్యయిక పరిస్థితి ప్రకటించిన ఫలితంగా రాజ్యాంగంలోని 359 నిబంధన క్రింది రాష్ట్రపతి ఉత్తర్వుద్వారా రద్దుచేసిన పౌరుల కొన్ని ప్రాథమిక హక్కులను యిప్పుడు పునరుద్ధరించారు.

ఈ హక్కులు రాజ్యాంగంలోని 14 19. 21. 22 నిబంధనలకు సంబంధించినవి

అత్యయిక పరిస్థితి రద్దు చేయడంలో లోగడ రాష్ట్రపతి ఉత్తర్వు రద్దు అయిపోతుందని హోంశాఖ విడుదల చేసిన అధికార ప్రకటనలో తెలియజేశారు.

అదే విధంగా అంతరంగిక భద్రతా నిర్వహణ చట్టంలోని 16 (ఎ) నిబంధనలు విదేశీ మారక ద్రవ్యం రక్షణ చట్టం దొంగ రవాణా నివారణ చట్టంలోని 12వ సెక్షన్ కూడా అమలు జరగదు ఇందుకొనం ప్రత్యేక చర్యఅవసరంలేదు ఆ నిబంధనల క్రింది డిటెయిన్ చేసిన వారి నందరిని విడుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇంతకు ముందే సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

లోకసభ ఎన్నికలలో 34 మంది కేంద్ర మంత్రుల ఓటమి





ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఒక సమీక్ష

మూడు దశాబ్దాలపాటు ఇండియాలో తిరుగులేని అధికారం చెల్లించుకున్న కాంగ్రెస్ నేటి నుంచి ప్రతిపక్ష స్థానంలో కూర్చోబోతున్నది. ఇది అనూహ్య పరిణామం, చరిత్రాత్మక పరిణామం.

కాంగ్రెసును అధికార పీఠంపై కూర్చోబెట్టినది భారత ప్రజలే. వారే నేడు తిరిగి దాన్ని ప్రతిపక్ష స్థానంలోనికి పంపించారు. ప్రజల తీర్పును శిరసావహించక తప్పదు.

ప్రజాస్వామ్యం పటిష్ఠంగా వర్ధిల్లడానికి అధికారపక్షం ఎంత అవసరమో ప్రతిపక్షం కూడా అంతే అవసరం. అధికార పక్షానికి ప్రత్యామ్నాయ పక్షం ఎల్లప్పుడు వుండితీరాలి. ఇంతవరకు అది లేకపోవడం మన ప్రజాస్వామ్యంలో ఒక లోటుగా కూడా కనిపించింది ఇప్పుడు ఆ లోటు తీరబోతున్నది. కాని, పలువురు ఊహించనవిధంగా ఇప్పటివరకు అధికార పక్షంగా వున్న కాంగ్రెసే ప్రతిపక్షం కాబోతున్నది; ప్రత్యామ్నాయపక్షం కాబోతున్నది. ఇదొక విచిత్ర పరిణామం.

కడచిన ముప్పదేళ్ళలో కాంగ్రెసు కాక మరొక పార్టీ అధికారంలో వుంటే ఈ దేశ చరిత్ర ఏ విధంగా వుండేది? అది నెమ్మదిగా రిస్టు విధానాలను అనుసరించి వుండేదా? ప్రజాస్వామ్యబద్ధమైన సోషలిస్టు విధానాలను అమలుచేసి వుండేదా? అంతర్జాతీయంగా అలీన విధానాన్ని అవలంబించి వుండేదా? ఏమో చెప్పలేము. ఈ విధానాలన్నీ కాంగ్రెసు దేశ స్వాతంత్ర్య సమరాన్ని నడుపుతున్న రోజులలోనే రూపొందినట్టివి.

దేశంలో దారిద్ర్యాన్ని, దాని అనుబంధ సమస్యలను కాంగ్రెసు పరిష్కరించలేక పోయిందని ఒక విమర్శ. ఇది నిజమే. కాని, ఇందుకు కాంగ్రెసు ప్రయత్నించకపోలేదు. సమాజంలోని ఆర్థిక అసమానతలను, ప్రాంతీయమైన అసమానతలను తొలగించడానికి, దేశాన్ని పారిశ్రామికంగా, వ్యాపారాయికంగా ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెసు కృషిచేయక పోలేదు మన పంచవర్ష ప్రణాళికలే ఈ కృషికి నిదర్శనం.

అయినా, మన దేశ దారిద్ర్యం తొలగిపోలేదు, నిజమే. ఈ దారిద్ర్యం తరతరాల నాటిది దాన్ని ఒక్క తరంలో తొలగించగల మంత్రదండం కాంగ్రెసువద్దనేకాదు. ఏ ఇతర రాజకీయపక్షం వద్దనైనా కలదని మేము నమ్మలేము.

దేశాభ్యుదయానికి, దేశంలో అట్టడుగున పడివున్న బడుగువర్గాల సముద్ధరణకు, శతాబ్దాలుగా అణగతొక్కబడిన అభాగ్యవర్గాల అభ్యుత్థానానికి ఎన్నో నిర్మాణాత్మక చర్యలను చేపట్టడంతోపాటు, ఈ దేశానికి కడచిన ముప్పదేళ్లుగా రాజకీయ సుస్థిరత్వాన్ని చేకూర్చింది కూడా కాంగ్రెసే అదికాక, మరొక పార్టీ అధికారంలో వుండివుంటే ఈ సుస్థిరత్వం ఎంతవరకు సురక్షితంగా వుండేదో చెప్పలేము.

మొన్నటి లోకసభ ఎన్నికలలో కాంగ్రెసును మేము సమర్థించడానికి ఇట్టి కారణాలే మాకు ప్రేరణలైనాయి. కాంగ్రెసు విజయాన్ని మేము కోరుకున్నాము కాని, అది గెలిచితీరగలదని మేము జోస్యం చెప్పలేదు. అందువల్ల కొందరు భావిస్తున్నట్లుగా ఇక్కడ మా పరాజయం ప్రశ్న లేదు.

ఈ సందర్భంలో మేము మరికొన్ని విషయాలను చెప్పదలచాము. మేము కాంగ్రెసును సమర్థించడమే నేర మన్నట్లుగా కొందరు ఆగ్రహించారు. మేము కాంగ్రెసు మౌలిక విధానాలను ఎవరి ఆగ్రహానుగ్రహాలను లెక్కచేయక సమర్థించిన మాట నిజమే. ఆ విధానాలనుబట్టి మేము దాని విజయాన్ని కోరినమాట నిజమే ఇది ఏ విధంగా తప్పో మాకు తెలియడం లేదు కాంగ్రెసేతర పక్షాలను సమర్థించే హక్కు తక్కిన పత్రికలకు వున్నప్పుడు, కాంగ్రెసును సమర్థించే హక్కు మాకు ఎందుకు వుండరాదు? మాది బహుజనాభిప్రాయం కాదనా? అయితే, ప్రజాస్వామ్యంలో బహుజనాభిప్రాయానికి తప్ప మరొక దానికి తావు లేదా? బహుజనాభిప్రాయానికి భిన్నమైనదాన్ని కలిగి వుండే స్వేచ్ఛ ప్రజాస్వామ్య మూలసూత్రాలలో ఒకటి కాదా?

అయినా, మాది బహుజనాభిప్రాయం కాదని మేము అనుకొనలేదు. ఇప్పుడైనా అనుకొనడం లేదు. పెక్కు పత్రికలకు, కొందరు మేధావులకు, రాజకీయ పండితులకు, మరికొన్ని వర్గాలకు సంబంధించినంత వరకు మాది అల్పసంఖ్యాక అభిప్రాయమై వుండవచ్చు. కాని, కనీసం ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాబాహుళ్యానికి సంబంధించినంతవరకు మాది మైనారిటీ అభిప్రాయం కాదు. ఆంధ్రప్రదేశ్‌లో మేము సమర్థించిన కాంగ్రెసునే ప్రజలు సమర్థించారు. అది సాధారణ సమర్థనకాదు, అఖండమైన సమర్థన. కాంగ్రెసువారైనా ఊహించనంతటి సమర్థన. మొత్తం 42 స్థానాలలో 41 స్థానాలకు కాంగ్రెసును ప్రజలు గెలిపించారు. పెద్ద మెజారిటీలతో గెలిపించారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెసుకు అయిదుకు మించి స్థానాలు రావని కొందరు, పదిహేను రావచ్చునేమో నని కొందరు రాజకీయపండితులు అంచనాలు గుణించి చెప్పారు. పరాజయమన్న ప్రశ్న వస్తే, అది వారిదే అయివుండాలి.

ఇక్కడ చెప్పవలసిన విషయం మరొకటి వున్నది. మేము కాంగ్రెసును సమర్థించినందున "ఆంధ్రజ్యోతి"ని కేవలం కాంగ్రెసు పత్రికగా కొందరు ప్రచారం చేశారు. మేము కాంగ్రెసును సమర్థించినప్పటికి, అన్ని పార్టీల వార్తలకు ప్రాధాన్యమిచ్చినవిషయం మా పాఠకులకు తెలిసినదే. వార్తాపత్రిక ప్రధానకర్తవ్యం వార్తాప్రచురణ; ప్రచురించదగిన, ప్రచురించగలిగిన అన్ని వార్తల ప్రచురణ. శ్రీమతి ఇందిర ప్రసంగాలకు మేము ఎంత ప్రాధాన్యమిచ్చామో, శ్రీయుతులు జగజీవన్‌రాం, మురార్జీ దేశాయ్, జయప్రకాశ్ నారాయణ్, సంజీవరెడ్డి ప్రభృతుల ప్రసంగాలకు కూడా అంతే ప్రాధాన్య మిచ్చాము. కొన్ని సందర్భాలలో కాంగ్రెసువారి ప్రసంగాలకంటె కాంగ్రెసేతర నాయకుల ప్రసంగాలకే ఎక్కువ ప్రాధాన్య మివ్వడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెసును ఎంతగా సమర్థించినా, దాని వైఫల్యాలను మా సంపాదకీయాలలో పేర్కొనడానికి మేము వెనుకాడలేదు. ఇది కొందరు కాంగ్రెసు మిత్రులకు కష్టం కలిగించింది కూడా. వార్తాపత్రికల ప్రధాన ధర్మం నిష్పాక్షికత. అంతమాత్రాన అవి ఏవో కొన్ని రాజకీయ సిద్ధాంతాలకు, విధానాలకు, వైఖరులకు "కమిట్" కారాదన్న నియమం లేదు.

చివరగా ఒక మాటచెప్పి, ఈ సంపాదకీయాన్ని ముగించ గోరుతున్నాము. కేంద్రంలో నేడు ఒక కొత్త ప్రభుత్వం అధికారానికి రాబోతున్నది ఏ ప్రభుత్వానికైనా ప్రజా సేవ, ప్రజా శ్రేయస్సాధన ప్రధానకర్తవ్యాలు. రానున్న కొత్త ప్రభుత్వం ఈ కర్తవ్య నిర్వహణలో పొందే విజయాలను హర్షించడంలో మేము ఎవరికీ తీసిపోము. అదే సమయంలో దాని వైఫల్యాలను విమర్శించడానికి సయితం మేము వెనుకాడబోము.

నీతి సూక్తులు

స్త్రీలు తెలివితక్కువవారు కారని నేను చెప్పడం లేదు. అన్ని విషయాలలోను పురుషులకు వారు సమఉజ్జీలుగా వుండాలనే వారిని భగవంతుడు అలా చేశాడు. —జార్జి ఇలియట్.

కొత్త ప్రభుత్వం చేపట్టవలసిన కొన్ని చర్యలు

దేశంలో ఎన్నికలు పూర్తయ్యాయి. కొత్త ప్రభుత్వం త్వరలో ఏర్పాటు కావున్నది. ఇక ఇప్పుడు అందరి ఆలోచనలు కొత్త ప్రభుత్వం ఏ ఏ సమస్యలను ఎలా ఎదుర్కొంటుంది? అనే విషయంపై సాగుతాయి.

ఏది ఏమైనా, 29 సంవత్సరాల రాజకీయ స్వాతంత్ర్యం, దేశంలోని అన్ని కుటుంబాలకు రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను సమకూర్చడంలో విఫలమైంది. రోజుకు ముప్పూటలా తిండి, తలదాచుకోవడానికి ఒక ఇల్లు కట్టుకొనడానికి తగినన్ని వస్త్రాలు సమకూర్చడం ద్వారా దేశంలోని ప్రతి ఒక్కరికి రాజ్యాంగం హామీ ఇచ్చిన పని హక్కు, విద్యా హక్కులను కల్పించడం జరగలేదు. ఈ హక్కులను అనుసరించి ఉపాధికల్పన, విరుద్యోగభృతి, వైద్య సౌకర్యం, ప్రసూతి సదుపాయాలు, వృద్ధాప్యపు పెన్షన్లు తదితరమైన సౌకర్యాల కల్పనలో కూడా ప్రజలకు రాజ్యాంగం మంచి హామీ లభిస్తున్నది.

గాంధీ మహాత్ముడు అనాడు రాజకీయ స్వాతంత్ర్యం మన లక్ష్యంగా చేర్కొన్నప్పటికి, అంతిమ లక్ష్యమైన ఆర్థిక స్వాతంత్ర్య సాధనలో రాజకీయ స్వాతంత్ర్యం ప్రథమ సోపానం మాత్రమేనని అయన ఎన్నోసార్లు ఉద్ఘాటించారు. ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం కేవలం నిరర్థకం, నిష్ప్రయోజనం.

పందవర్ష ప్రణాళికలపై ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించిన ఫలితంగా అనేక భారీపరిశ్రమలు నెలకొల్పడానికి సాధ్యమైంది. దేశావసరాలదృష్ట్యా దేశాన్ని స్వయంసమృద్ధిగా రూపొందించడానికి పరిశ్రమల స్థాపన అత్యంతావశ్యకం. అయితే దేశ జనాభాలో 40 నుంచి 50 శాతం వరకువున్న విరుపేద ప్రజలపై వీట ప్రభావం అంతగా వుండదా అనే విషయం ఆలోచించవలసి వుంది. లక్షల మంది ప్రజలు నిరుద్యోగులై వున్నప్పుడు సామూహిక వ్యవస్థ రూపకల్పన సాధ్యంకాదు. బాధలు, కష్టాల నుంచి వారప్పుడు విద్వేషం, ఫలితంగా హింసాకాండ చెలరేగుతుంది.

కుటీర పరిశ్రమలు

ప్రతి కుటుంబంలో ఉద్యోగార్హత వున్న వారికి ఉద్యోగాలు కల్పించడంద్వారా మాత్రమే ఈ విధమైన పరిస్థితి తలెత్తకుండా చూడడం సాధ్యం కాగలదు. కాని అటు ప్రభుత్వ రంగంలోను ఇటు ప్రైవేటు రంగంలోను తగినంతగా ఉద్యోగావకాశాలు లేవనేది అందరికి తెలిసిన విషయమే.

మన దేశంలో ప్రణాళికల అమలు ప్రారంభించిన వెంటనే 6500 సమాజ వికాస కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగింది ఈ వికాస కేంద్రాలు చేపట్టే అభివృద్ధి కార్యకలాపాలలో గ్రామీణులకు జోక్యం కల్పించి, తద్వారా వారికి

శ్రీ
వి. వి. గిరి
(మాజీ రాష్ట్రపతి)

సహకరించాలనేది ఈ కేంద్రాల ఏర్పాటు లక్ష్యం. వీటి పట్ల గ్రామీణులు మొదట ఎంతో ఆసక్తి కనబరచారు కూడా.

గ్రామీణులతో పాటు విద్యావంతులు, విరక్తరాష్ట్రులైన యువకులు కూడా ఈఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరగాలి. వ్యవసాయం, కూరగాయల పెంపకం, కోళ్ళ పెంపకం, చేనేత పరిశ్రమ, తేనెటీగల పెంపకం, అట్టబొమ్మల తయారీ, కుట్టుపని తదితర అనేక కుటీర పరిశ్రమల నిర్వహణలో వారికి శిక్షణ ఇవ్వాలి.

ప్రతి ఇంటా ఒక పరిశ్రమ

ప్రతిఇంటా ఒక కుటీర పరిశ్రమను నెలకొల్పాలి. ప్రతి ఎకరం నేల సస్యశ్యామలంగా వుండేలా చూడాలి. అలా చేసిననాడు విరుద్యోగులైన యువకులకు ఉపాధికల్పన సులభం అవుతుంది. ఇతరులపై ఆధారపడకుండా ఎవరికివారు స్వయం ఉపాధి కల్పించుకొనడానికి ఇది దోహదం చేస్తుంది.

భూమిపై ప్రభుత్వం యాజమాన్యం

దేశంలో మొత్తం భూమిపై యాజమాన్యం ప్రభుత్వానికే వుండాలి. జీవనోపాధిగా ప్రభుత్వం ప్రజలకు భూమిని పంపిణీ చేయాలి. అయితే మంజూరుచేసిన భూమిని బదలాయింపు చేయడానికి అధికారం వుండకూడదు.

సాగుచేసేవారికి భూమిపట్టాలు మంజూరు చేయడమనేది సరియైన పద్ధతి కాదు. సాగుకు అవసరమైన పెట్టుబడికోసం వారు ఋణదాతలపై ఆధారపడక తప్పదు. తద్వారా వారు ఆ భూమి దక్కించుకోలేకపోవడం అది ఋణదాతలకు దక్కడం జరుగుతుంది. పట్టాలు మంజూరు చేయడమనేది సమం కోడుకుంటున్న సమసమాజ స్థాపనోద్దేశానికి వ్యతిరేకం.

విద్యార్థులు సెకండరీ స్థాయి విద్యాభ్యాసం పూర్తిచేసిన అనంతరం కనీసం ఒక సంవత్సరం పాటు నిర్బంధంగా వారికి సమాజ వికాస కేంద్రాలలో శిక్షణ ఇవ్వాలి. ఈ పథకం విజయవంతమైతే గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు తరలి వెళ్ళాలనే ల్యామోహానికి స్వస్తి చెప్పడం జరుగుతుంది. అంతే ప్రభుత్వం కూడా గ్రామ ప్రాంతాలను నివాసయోగ్యంగా రూపొందించి పట్టణాలలోని సౌకర్యాలు గ్రామాలలో సమకూర్చాలి.

దేశం స్వయం సమృద్ధం కావిదే ఏ సమస్యనూ పరిష్కరించడం సాధ్యంకాదు. అయితే స్వయం సమృద్ధి సాధనకూడా సామాజిక న్యాయానికి అనుగుణంగానే వుండాలి. పారిశ్రామిక సుసంపన్నత, వ్యాపారాయిక అభివృద్ధి సాధించాలంటే దేశంలో రాజకీయ, సాంఘిక, సాంస్కృతికవాతావరణం అనుకూలంగా వుండాలి. ప్రజలలో సహనం, పరస్పర విశ్వాసం లోపిస్తే ప్రజాస్వామ్యం నామ మాత్రమే అవుతుంది. ఏ పార్టీకి చెందిన వారైనప్పటికి, అందరూ కలసికట్టుగా కృషిచేస్తే ఏ సమస్యకైనా పరిష్కారం సులభమవుతుంది.

శ్రీ గోపాలన్ మృతికి తాత్కాలిక రాష్ట్రపతి ప్రభృతుల సంతాపం

తిరువేంద్రం, మార్చి 23 మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మృతికి సంతాపం తెలియజేస్తూ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. డి. జట్టి రాష్ట్రగవర్నర్‌కు ఒక సందేశం పంపించారు. మృతిని కుటుంబానికి తన సానుభూతిని తెలియజేయవలసిందిగా గవర్నరును శ్రీ జట్టి కోరారు.

ప్రధానమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 23— శ్రీ ఎ. కె. గోపాలన్ మృతికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి సంతాపం ప్రకటించారు. శ్రీ గోపాలన్ మృతి కేరళకు, దేశానికి నష్టమని ప్రధాని చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

శ్రీ గోపాలన్ మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పొలిట్ బ్యూరో నిన్న సంతాపం ప్రకటించింది. మార్క్సిజమ్-లెనినిజమ్ ప్రాతిపదికన కమ్యూనిస్టు పార్టీ పునర్వ్యవస్థీకరణకు అవిరళ కృషి చేసిన నాయకుడు ఎ. కె. జి. అని పొలిట్ బ్యూరో అమోదించిన తీర్మానం అభివర్ణించింది.

"పేదల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుడు"

తిరువేంద్రం, మార్చి 23— కేరళలోని పేదలు, దుర్బలవర్గాలవారు, నిస్సహాయుల అభ్యున్నతి కోసం జీవిత పర్యంతం కృషిచేసిన నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తన సంతాప సందేశంలో అన్నారు.

శ్రీ గోపాలన్ నిరాడంబరమైన వ్యక్తి అని హోమ్ శాఖ మంత్రి శ్రీ కె. కరుణాకరన్ తమ సందేశంలో అన్నారు.

శ్రీయుతులు గోవిందన్ నాయర్, కె. ఎమ్. మణి, పెల్లా ఈచెరన్, దేవాలన్ (మంత్రులు), జనతాపార్టీ నాయకుడు శ్రీ సి. విశ్వాంభరన్ సంతాప సందేశాలు పంపారు.

"తీరని నష్టం"

కోతకొండ, మార్చి 23—సి.పి.ఐ(ఎమ్) పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ వి. టి. రణదివే తన సంతాప సందేశంలో శ్రీ గోపాలన్ మృతి ఇండియాలో ప్రజాస్వామిక, కార్మికోద్యమాలకు తీరని నష్టమని అన్నారు.

శ్రీ గోపాలన్ స్మృతిపట్ల గౌరవ చిహ్నంగా ఇక్కడ జరుగుతున్న అఖిలభారత బారీలాల్ పోటీలను నిన్న రద్దుచేశారు.

మౌస్వామ్య విధానం, అస్పృశ్యతలపై నిరంతరం పోరాటంసాగించిన గొప్ప పార్లమెంటేరియన్ అని ముస్లింలీగ్ (ప్రతిపక్షం) అధ్యక్షుడు శ్రీ ఎమ్. కె. హాజీ తన సంతాప సందేశంలో శ్రీ గోపాలన్‌ను అభివర్ణించారు. ఆయన కుటుంబానికి శ్రీ హాజీ తమ సానుభూతి సందేశం పంపించారు.

కోతకొండలో నిన్న హర్తాల్ జరిగింది. ప్రజలు ప్రేమించిన నాయకుడు శ్రీ గోపాలన్ అని ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. పి. దాతో తమ సంతాప సందేశంలో అన్నారు.

పుష్పాంజలి

కొచ్చిన్, మార్చి 23— కన్ననూరు జిల్లాలోని పెరింజెర్రికి తీసుకువెడుతున్న శ్రీ ఎ. కె. గోపాలన్ భౌతికకాయం నిన్న ఇక్కడికి వచ్చినసమయం పలువురు దాని మీద పుష్పగుచ్ఛాలుంచారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ.కె ఆంటోని ప్రభృతులు సంతాపం ప్రకటించారు.

"దేశాభిమాని" దినపత్రిక కార్యాలయం వద్ద మార్క్సిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఏ. రామమూర్తి, ఎర్నాకులం జిల్లా కలెక్టర్ ప్రభృతి అధికార, అనధికారులు శ్రీ గోపాలన్ భౌతిక కాయంమీద పుష్పగుచ్ఛాలుంచారు. భౌతికకాయం వెంట శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ప్రభృతి సి.పి.ఐ. (ఎమ్) నాయకులు వెళ్ళారు.

శ్రీ ఎ.కె. గోపాలన్ స్మృతిపట్ల గౌరవ చిహ్నంగా కొచ్చిన్‌లో నిన్న మౌనంగా పెక్కు ఫ్లోరేగింపులు జరిగాయి.

అలీయవార్‌జంగ్, ఏ.కె. గోపాలన్‌లకు శాసనమండలి జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23— మహారాష్ట్ర మాజీగవర్నర్ అలీయవార్ జంగ్, మార్క్సిస్టు పార్టీ నాయకుడు ఎ.కె గోపాలన్ మృతికి నివాళి అర్పిస్తూ రాష్ట్ర శాసన మండలి రెండు నిముసాల పాటు సంతాప తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించింది

సభా నాయకులు శ్రీ కృష్ణ మూర్తి నాయుడు తీర్మానాలు ప్రతిపాదించారు. సభ రెండు నిముషాలపాటు సంతాప సూచకంగా వాయిదా మౌనం పాటించింది.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ బివర్తి వెంకట సుబ్బయ్య, శ్రీవి. రామారావు, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ శ్రీ కె. ఎల్. మహేంద్ర, శ్రీ పి. వి. కృష్ణారావు శ్రీ రాంబ్రహ్మం, శ్రీ మార్కు బాల కృష్ణమ్మ ప్రభృతులు నివాళు లర్పించారు

ఆంథోనీ విచారం

కొచ్చిన్, మార్చి 23— శ్రీ ఎ.కె. గోపాలన్ గొప్ప మానవతావాద్యధ్యక్షుడు కలిగిన ప్రజా నాయకుడని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ ఎ. కె. ఆంథోనీ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు

"ప్రజల కోసం అంకితమైన నాయకుడు"

న్యూఢిల్లీ, మార్చి 23— ప్రముఖ మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మృతిపట్ల మాజీ కేంద్ర మంత్రి శ్రీ కాదిల్కార్ నిన్న తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ శ్రీ గోపాలన్ పేద ప్రజల ప్రయోజనాలకోసం అంకితమైన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు.

రాజేశ్వరరావు సంతాపం

త్రివేంద్రం, మార్చి 23— శ్రీ ఎ.కె. గోపాలన్ మృతిపట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) జాతీయ మండలి నేడు తన తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చింది. శ్రీమతి సుశీలాగోపాలన్‌కు సి.పి.ఐ. ప్రధాన కార్యదర్శి పంపిన ఒక సంతాప సందేశంలో "శ్రీ గోపాలన్ శ్రామిక ప్రజల ప్రయోజనాలకోసం పోరాడిన దేశభక్తుడు, వీరోదాత్తుడు" అని పేర్కొన్నారు.

జనతాపార్టీ ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు

కలకత్తా సభలో పలువురు నాయకుల హామీ

కలకత్తా, మార్చి 23—కేంద్రంలో జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రభుత్వాన్ని సమర్థించాలన్న విధానాన్ని ఎత్తివేయ బెంగాల్‌లోని మార్క్సిస్టులు, ఇతర వామపక్షాలవారు నిన్న పునరుద్ఘాటించారు.

మార్క్సిస్టు, ఆర్. ఎస్. పి., ఫార్వర్డ్ బ్లాకు నాయకులు నిన్న ఇక్కడి సమావేశం అరిసిన అనంతరం మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు ఈ విషయం వెల్లడించి, రెండు, మూడు రోజులలో జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెసు పార్టీలతో చర్చలు జరుపుతామని అన్నారు.

ఎన్నికల అనంతరపు పరిస్థితిని గురించి తమ వామ్ట్ కేంద్ర కార్యవర్గం ఈనెల 16 నుంచి చర్చలు జరుపుతుందని మహారాష్ట్ర శ్రీ లదు అన్నారు

ఫార్వర్డ్‌బ్లాక్ వైఖరి

కేంద్రంలో ఎప్పుడే కొత్త ప్రభుత్వంతో మార్క్సిస్టులు. ఇతర వామపక్షాలవారు ఒకే వైఖరి అవలంబించాలని తాము అభిలషిస్తున్నట్లు ఫార్వర్డ్‌బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ ఘోష్ నిన్న ఇక్కడి పేర్కొన్నారు.

ఆర్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ మథన్ పాల్ నిన్న విలేకరులతో ప్రసంగిస్తూ ప్రభుత్వ ఏర్పాటులో తమ పక్షం సంప్రదింపుల విషయమై ఢిల్లీలో చర్చలు జరుపుతామని అన్నారు

ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణకు కొత్త ప్రభుత్వం గైకొనే అన్ని చర్యలను తాము బలపరచగలమని, ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రభుత్వ చర్యలను వాటి ప్రయోజనాల దృష్టిలో పరిశీలించడం జరుగుతుందని అయన అన్నారు.

నియంతృత్వ ధోరణుల నిరోధానికి ఏర్పాట్లు

కలకత్తా, మార్చి 23— ఏక వ్యక్తి నిరంకుశత్వం దేశంలో తిరిగి పురావృతం కాకుండా రాజ్యాంగపరిపాలకంగాగల కట్టుదిట్టాలు చేయడం జరుగుతుందని ఇటీవలి ఎన్నికలలో విజయం పొందిన జనతా పార్టీ అభ్యర్థులు నిన్న ఇక్కడ జరిగిన ఒక సభలో వాగ్దానం చేశారు.

21 నెలల పాటు సాగిన అత్యయిక పరిస్థితిని వారు విశేషంగా విమర్శిస్తూ ప్రజాస్వామ్యాన్ని హత్యచేసే వ్యక్తులకుగాని, పార్టీలకుగాని దేశంలో ఇకపై చోటుండబోదని స్పష్టం చేశారు.

ఈ సభలో ఎన్నికయిన బెంగాల్ జనతా పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎ. బి. సేన్, మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు, ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకుడు శ్రీనివాసయంగ్ సహారీ సమీరుగుహ, అశోక ఘోష్ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ఎ కె గోపాలన్ మృతికి సంతాప సూచకంగా ఒక నిమిషం పాటు ఈ సమావేశం మౌనాన్ని పాటించింది.

దేశంలో పౌరహక్కులు, వ్యక్తిగత స్వాతంత్ర్యం, మానవ హక్కుల పునరుద్ధరణకై తమపార్టీలన్నీ సంయుక్తంగా కృషి చేయగలవని ఈనాయకులు పేర్కొన్నారు.

శ్రీ పి. సి. సేన్ ప్రసంగిస్తూ దేశంలో శాంతియుత పరివర్తనం సంభవించిందని, మూడు నెలల క్రితం ఇటువంటి పరివర్తనాన్ని గురించి ఊహించడంకూడా జరుగలేదని అన్నారు.

విరంకుశ పాలనా విధానాన్ని పదిలం చేసుకొనడానికి శ్రీమతి గాంధి సవ్రిన ఎత్తుగడలను విచ్ఛిన్నం చేసినందుకు వారు ప్రజలను అభినందించారు

ఈనెల 26 నుంచి ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, మార్చి 23 — ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 26 వ తేదీనుంచి ప్రారంభమవుతాయి. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను తమ కళాశాలల ప్రిన్సిపాల్ వద్దనుంచి తీసుకోవాలని ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలియజేస్తున్నది.

వార్తలలోని వ్యక్తి

లోకసభలో ప్రతిపక్ష నాయకుడు

శ్రీ వై. బి. చవాన్

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా—అంటే అధికార లోకసభ ప్రతిపక్ష నాయకుడుగా—ఎన్నికైన శ్రీ యశ్వంతరావ్ బిచ్వంతరావు చవాన్, శ్రీమతి ఇందిరా గాంధి తర్వాత ఆ పార్టీ నాయకులలో అ పదవిని నిర్వహించడానికి అన్ని విధాల అర్హుడైనవాడు.

నిండైన విగ్రహం, విశాలమైన నుదురు, గంభీరమైన ముఖం, తొణకని బిందువుండే మనస్సు, ప్రశాంతంగా ఆలోచించి, సముచిత నిర్ణయానికి వచ్చే శక్తిగల శ్రీ చవాన్ 1946 లో బొంబాయిలో అనాటి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేరకు పార్లమెంటరీ కార్యదర్శిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.

తదుపరి అయన మురార్జీ మంత్రివర్గంలో సివిల్ సప్లయిస్ మంత్రిగా పనిచేసి, 1966 లో పశ్చిమ బొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు.

1962లో చైనా దురాక్రమణ సమయంలో శ్రీ కృష్ణ మేనన్ రక్షణ మంత్రి పదవినుంచి వైదొలగగా, అత్యంత క్లిష్టమైన ఆ పదవిని నిర్వహించే భారాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ అయనకు అప్పగించారు నెహ్రూ, లాల్ బహదూర్, ఇందిరా గాంధి మంత్రివర్గాలలో రక్షణ, హోం, విదేశాంగశాఖల వంటి ముఖ్య శాఖలను నిర్వహించిన శ్రీ చవాన్ మహారాష్ట్రలోని సతారా జిల్లా దేవరాష్ట్రి గ్రామంలో జన్మించారు.

చిన్నప్పుడు పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడే అయనపై గాంధీజీ ప్రభావముద్ర పడగా, మధ్య మధ్య సత్యాగ్రహాలలో పాల్గొంటూ, జైలు శిక్షలు అనుభవిస్తూ, విరుదలకాగానే తిరిగి పాఠశాలలో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ వుండేవారు. పన్నాలుగు సంవత్సరాల ప్రాయంలోనే అయన మొదటిసారి సత్యాగ్రహంలో పాల్గొన్నారంటే శ్రీ చవాన్ విప్లవ తత్వాన్ని అర్థం చేసుకోవచ్చు.

రాజకీయ రంగంలో పాల్గొంటున్నా, విద్యాభ్యాసాన్ని మాత్రం అయన విడనాడలేదు కొల్హాపూర్ రాజారామ్ కాలేజీలో పట్టభద్రులైన తర్వాత అయన పూనా కాలేజీలో న్యాయశాస్త్ర పట్టభద్రులైనారు.

క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంలో 29 సంవత్సరాల వయస్సులో వున్న శ్రీ చవాన్ సతారా జిల్లాలోని బ్రిటిష్ ప్రభుత్వానికి పోటీప్రభుత్వాన్ని స్థాపించి, అక్కడి తెల్లవారి ప్రభుత్వానికి తాత్కాలికంగానైనా తిలోదకాలిచ్చారు.

స్వాతంత్ర్య సిద్ధి పిదప అయన విప్లవకారుడు నుంచి ప్రజాస్వామిక పదవిలోనికి, పరిపాలకుని పాత్రధరించారు. బేర్, మురార్జీ దేశాయీలవద్ద శిక్షణ పొంది, బేరేలోని నమ్రతను, మురార్జీలోని దాక్షిణ్యాన్ని పుణికి పుచ్చుకున్నారు.

అన్నట్లు, ఒకానొకప్పుడు శ్రీ చవాన్‌కు శ్రీమతి ఎమ్. ఎస్. రాయ్ అంటే అభిమానం.

ముగ్గురు ప్రధానుల ప్రశంసలు పొందిన—ఒకప్పుడు ప్రధాని పదవికి అర్హుడుగా భావించబడిన—శ్రీ చవాన్ లోకసభలో ప్రతిపక్ష నాయకత్వానికి తగినవాడే అంటే కాదు—ఒకప్పటి తన రాజకీయ గురువు శ్రీ మురార్జీకి వ్యతిరేకంగా అయన ప్రతిపక్ష నాయకుడు కావడం కూడా విశేషమే.

శ్రీ చవాన్ వయస్సు 64 సంవత్సరాలు.

—టి

జనవాక్యం

వినుకొండలో విద్యుత్ సప్లై పరిస్థితి

గుంటూరు జిల్లా వినుకొండ పట్టణంలో విద్యుత్శక్తి సప్లై పరిస్థితి ఇతర ప్రాంతాల కన్నా అధ్వాన్నస్థితిలో వున్నది. ఇక్కడ కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.

ముఖ్యంగా నిత్యం సాయంత్రం

వర్గీకృత ప్రకటనలు

రీ టెండరు నోటీసు

కారంచేడు గ్రామ పంచాయితీ

ప్రకాశం జిల్లా చీరాల తాలూకా కారంచేడు గ్రామ పంచాయితీలో ఈ దిగువ పనులు చేయుటకు 3 వ సారి రీ టెండర్లు కోరబడుచున్నవి. సీలువేసిన టెండర్లు ది. 6-4-77 తేదీన పంచాయితీ ఆఫీసులో సాయంత్రం 3 గంటలకు తీసికొనబడును. అదేరోజు 3½ గంటలకు హాజరయిన టెండరు దారుల సమక్షములో తెరిచి చూడబడును, షెడ్యూలు ది. 25-3-77 తేదీ నుండి అమ్మబడును.

1. తర్పీ నుండి చిన్న వంతెనవరకు కాండ్రోడ్డు వేయుట
ఎస్టిమేటు: రు. 60,000.
ధరావత్తు: రు: 3000/-
2. కృష్ణ కాలువ దగ్గరనుండి చిన్న వంతెనవరకు కాండ్రోడ్డు వేయుట.
ఎస్టిమేటు: రు. 60,000.
ధరావత్తు రు. 3000/-

వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

కారంచేడు. (సం) కె. గురవయ్య,
20-3-77 కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

పంచాయితీ సమితి కార్యాలయం ఈపూరు.
Rc 16/77 E 2 Dt. 18-3-77

ఈపూరు పంచాయితీ సమితిలోని 13 స్పెషలు న్యూట్రిషన్ సెంటర్లకు కావలసిన ఈ క్రింద తెలిసిన సామానులు కావలసి యున్నది. పదిరు సామానులు సప్లై చేయుటకు వాటి ఖరీదును ఈ ఆఫీసునకు సీల్డు కవరులలో ఈ ఆఫీసుకు 25-3-77 సాయంత్రము 3 గంటలకు స్వయముగా బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి ఇవ్వవలయును. ఈపూరు పంచాయితీ సమితి జనరల్ ఫండులకు రు. 200/— చలానా ద్వారా చెల్లించి చలానాకూడా జతపరచవలయును. అదేరోజు అనగా 25-3-77 సాయంత్రము నాలుగు గంటలకు సీల్డు కవర్లు తెరువబడును. అన్ని అధికారములు ఆఫీసరుగారికి కలవు. తక్కువ టెండరు దారు సామానులు ఈ ఆఫీసునకు 31-3-77 లోగా సప్లయి చేయవలసి యుండును.

సామాను వివరము

1. దబరాలు(పెద్దవైజు)	13	అల్యూమినియం
2. మూతలు	13	
3. గ్లాసులు	800	ఇండాలియం
4. ప్లేట్సు	800	
5. త్రాసు	1	ఇనుపది
6 రవ్వలు	13	సినారేకు
7. నీళ్ళజగ్గులు	13	ఇండాలియం
8. గరిటలు	13	
9. అట్లకాడ (పెద్దవి)	13	
10. బాండీలు	13	ఇనుము

(సం) జి. నాగేశ్వరరావు
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు,
పంచాయితీ సమితి, ఈపూరు.

వేలము నోటీసు

ఆర్.ఓ.సి. నెం 2664/77 A6 ది 19-3-77

గుడివాడ మునిసిపాలిటీవారిచే శ్రీవేంకటేశ్వర చెరువు తూర్పు వైపున నూతనముగా నిర్మించిన 18షాపులను ది 1-6-1977 నుండి 31-3-1982 వరకు గుత్తకు ఇచ్చుటకు ది 14-4-1977 వ తేదీ ఉదయం గం॥ 11-41 నిలకు గుడివాడ మునిసిపల్ ఆఫీసు ఆవరణలో గుడివాడ మునిసిపల్ కమిషనరు షరియు ప్రత్యేకాధికారివారిచే గావి. లేక వారిచే నియమింపబడిన అధికారిచేగాని బహిరంగముగా వేలముపాటలు జరుపబడును. పదిరు పాటలో పాల్గొన దలచినవారు పాట ప్రారంభమునకు ముందుగా ఒక్కొక్క షాపునకు ధరావత్తు క్రింద రూ 1000/-లు (వెయ్యి రూపాయలున్నూ.) ఎగ్రిమెంటు, రిజిస్ట్రేషన్ ఖర్చుల నిమిత్తం రూ 500/-(ఆయిదు వందల రూపాయలు) మునిసిపల్ ఖజానాలో చెల్లించవలయును. మరియు రూ 16000/-లకు తక్కువకాని సాల్వెన్సీ సర్టిఫికెట్సు కూడా దాఖలు చేయవలయును. గుడివాడ మునిసిపాలిటీవారిచే తయారు చేయబడిన నోటీసు విశేషములోని షరతులు నియమములకు లోబడి పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములను ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును.

గుడివాడ (సం) సి. యస్. రాజశేఖరన్
10-3-77 మునిసిపల్ కమిషనరు
మరియు స్పెషల్ ఆఫీసరు

కోర్టు నోటీసు

చీరాల డి॥ మునసిఫు కోర్టులో

OP 2/1977

పిటిషనరు :- పద్దాల లక్ష్మణ కుమారి
VS
రెస్పాండెంట్లు - పద్దాల వెంకటేశ్వర్లు చుండూరు వరదరాజం చుండూరు వెంకట మన్నమ్మ

లేటు పద్దాల అన్నపూర్ణమ్మ తాలూకు చీరాల సబ్ కోర్టు పైల OS 150/70 దావాలో విల్వయున్న రు 24,999-00 రాబట్టుకొనుటకు గాను succession Certi ficate ఇప్పించకోరుచూ. పిటిషనరు పై నందురున పిటిషన్ దాఖలు చేయగా, రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తం ది 18-4-1977 వ తేదీకి వాయిదా వేసి యున్నారు.

పదిరు పిటిషన్ విషయమై ఆక్షేపణలున్నవారు ది 18.4-1977వ తేదీ ఉదయం 11-00 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలసినదిగా ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

ఎస్. రామచంద్రరావు.
పిటిషనరు తాలూకా అడ్వకేటు

ప్రతిపక్షంగా కాంగ్రెసు

పైఖరి: శ్రీ చవాన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

రులపై నెట్టే ధోరణిలో వ్యవహరించరని తన విశ్వాసమని ఆయన అన్నారు.

ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వుండకూడదంటారా : అని అడిగిన ప్రశ్నకు "అంతిమంగా ఆ బాధ్యత అసెంబ్లీదే"ని శ్రీ చవాన్ చెప్పారు.

సక్రమంగా ఎన్నికైన సంస్థలను తొలగించే పాత పద్ధతులను అనుసరించబోరన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కొత్త ప్రభుత్వం క్రింద ఆలీన విదేశాంగ విధానం ఏర్పాటుకు గల అవకాశాలను గురించి అడిగిన ప్రశ్నకు, ఇప్పటి వరకు రూపొందించిన విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందని తాను ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. "గత ముప్పయి సంవత్సరాలలోను రూపొందించిన ముఖ్యమైన విధానాలలో విదేశాంగ విధానం ఒకటి. "అది సరియైన విధానమని ఋజువైంది. దేశానికి పటిష్టత చేకూరింది"ని శ్రీ చవాన్ అన్నారు.

ప్రజల తీర్పును కాంగ్రెసు అరమరికలు లేకుండా ఆమోదించిందని శ్రీ చవాన్ మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎన్నికల తరువాత అత్యయిక పరిస్థితిని రద్దు చేసిందన్నారు.

ప్రశ్న : ప్రజల తీర్పు అత్యయిక పరిస్థితికి వ్యతిరేకంగా నని భావిస్తున్నారా శ్రీ చవాన్ : కొంతవరకు అంతే.

పార్టీలో శ్రీమతి ఇందిరాగాంధి పాత్రను గురించి అడిగిన ప్రశ్నకు, కాంగ్రెసు సంస్థ నాయకులుగా సహజంగానే ఆమె చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తారు అని శ్రీ చవాన్ సమాధానంగా చెప్పాడు.

శ్రీమతి గాంధి నాయకత్వం గురించి ఆమెదించిన తీర్మానంలో ఆమె నాయకత్వం క్రింద దేశం రాజకీయ సుస్థిరత సాధించిందని, ఆర్థిక పురోగతి త్వరితం అయిందని, అంతర్జాతీయ సంబంధాలు సన్నిహితమైనాయని పేర్కొన్నారు.

పార్టీ నిర్వహించవలసిన చరిత్రాత్మకమైన పాత్రలో ఆమె అండదండలు కొనసాగాలని పార్టీ కోరుతున్నదని ఆ తీర్మానంలో తెలియజేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, 14 సంవత్సరాలు తాను సభ్యత్వం కలిగివున్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి ఎన్నిక కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు శ్రీ చవాన్ చెప్పారు.

దేశ చరిత్రలో, కాంగ్రెసు చరిత్రలో క్లిష్టమైన సమయంలో, నా భుజస్కంధాలపై పెట్టిన గురుతర బాధ్యతను తాను గుర్తించానని ఆయన అన్నారు.

కాంగ్రెసుకు ఉజ్వలమైన చరిత్రవుందని భవిష్యత్తు కూడా ఉజ్వలంగా వుంటుందని శ్రీ చవాన్ అన్నారు.

ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం, చేయకపోవడం కాక, దేశ నిర్మాణం, దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడడం అన్నిటికంటె ముఖ్యమైనదని ఆయన చెప్పారు. పెక్కు విధానాలను కాంగ్రెసు రూపొందించిందని వాటివల్లనే అధునిక భారతదేశం రూపొందిందని ఆయన అన్నారు.

ఇప్పుడు తాము ప్రభుత్వ పక్షంలో కూర్చోబోవడంలేదు, ప్రతిపక్షం స్థానాలలో కూర్చోబోతున్నాం. ప్రజాస్వామ్యం పని చేయడానికి నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం పాత్ర నిర్వహించబోతున్నాం. ఇంతకాలంగా పార్టీ గౌరవాన్నే కాక, పార్లమెంటు గౌరవాన్ని కూడా కాపాడుతూ వచ్చామని శ్రీ చవాన్ చెప్పారు.

శ్రీ చక్రధారి అగ్రవాల్ ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరిక

న్యూఢిల్లీ, మార్చి 23 — ఔత్సాహిక యువపారిశ్రామికవేత్తల జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చక్రధారి అగ్రవాల్ ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరాడు.

శ్రీ అగ్రవాల్ మొన్న జగ్‌జీవన్‌రామ్‌ను కలుసుకున్నాడు.

ఎన్నికల తరువాత ఏర్పడిన నూతన వాతావరణంలో ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలకు నూతన అవకాశాలు అవిర్భవించాయని శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు వ్రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.

విజయవాడలో అగ్ని ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 23 — నేటి మధ్యాహ్నం స్థానిక కేదారేశ్వర పేటలోని మామిడికాయ పాకలు దగ్ధమయ్యాయి. అగ్నిమాపకదళం మంటలను అదుపులోకి తేవడానికి కృషిచేస్తున్నాయి. నష్టం వివరాలు ఇంకా అందలేదు.

అనంతపురం జిల్లా గ్రామంలోని దేవాలయంలో చోరీ

50 వేల నగల తస్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 — అనంతపురంజిల్లా ఉందోబండలోని వీరభద్రస్వామి దేవాలయంలోకి గత అదివారం గుర్తుతెలియని వ్యక్తులు కొందరు అక్రమంగా ప్రవేశించి 53,020 రూపాయల విలువగల బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుపోయినట్టు పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి విన్న అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కత్రలు, బరిసెలతో ఆ వ్యక్తులు ప్రహరీగోడదూకి. దేవాలయంలోకి ప్రవేశించి. దేవస్థానం గుమాస్తాను, అర్చకుణ్ణి బెదిరించి, తాళం చెవులు బలవంతంగా లాకొన్నారట. ఆ తర్వాత వారు గర్భగుడి తలుపులుతెరిచి, మూడు తులాల బంగారాన్ని, 25 రూపాయల విలువగల వెండి బీరువాలో వున్న 98 తులాలబంగారు నగల వంటి వాటిని, భక్తుల వద్ద నుంచి 2,280 రూపాయల విలువగల నగలను కూడా తస్కరించుకుపోయినట్టుప్రకటనలో వున్నది.

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ తివారీ రాజీనామా చేస్తారా?

న్యూఢిల్లీ, మార్చి 23— ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారాయణ్ దత్ తివారీ మొన్న ఇక్కడకు వచ్చారు. ప్రధాని శ్రీమతి గాంధిని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవకాంత్ బరువాను ఆయనకలుసుకొన్నారు.

ముఖ్యమంత్రి పదవి నుంచి శ్రీ తివారీ వైదొలగబోతున్నట్టు వచ్చినవార్తలు అసత్య ప్రచారాలని శ్రీ తివారీ సన్నిహితవర్గాలవారు పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ తివారీ కొనసాగుతారని కూడా వారు వెల్లడించారు.

ప్రస్తుత క్లిష్టదశలో పార్టీని విడిచివెళ్ళవలదని అనేకమంది కాంగ్రెస్ సభ్యులు శ్రీ తివారీని కోరినట్టు ఆ వర్గాల వారు చెప్పారు.

'ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తి లేదు'

కలకత్తా, మార్చి 23 — తాము ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు వచ్చిన వార్తలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే మొన్న ఖండించారు. ఈ విషయమై వచ్చే వదంతులన్నీ నిరాధారమైనవని శ్రీ రే అన్నారు.

పూరి నుంచి తిరిగి రాగానే పత్రికా ప్రతినిధులతో శ్రీ రే ముచ్చటించారు.

"మిమ్మల్ని ఆహ్వానిస్తే మీరు ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరతారా" అని ఒక విలేకరి ప్రశ్నించగా, "నేను కాంగ్రెస్‌లోనే పుట్టాను. కాంగ్రెస్‌లోనే కొనసాగుతాను" అని శ్రీ రే స్పష్టం చేశారు. 'ఏది ఏమైనా నేను కాంగ్రెసును విడిచి వెళ్ళే ప్రసక్తి లే"దని ఆయన ఉద్ఘాటించారు.

ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధి ఓటమిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇది దేశానికే చాలా నష్టదాయకమని, దేశ ప్రజలు దీని ఫలితాన్ని కొద్ది మాసాలలోనే గుర్తించగలుగుతారని అన్నారు. ప్రజల తీర్పును తాము గౌరవిస్తామనికూడా ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగుతాయా అని మరొక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ. "ఎన్నికలు ఎప్పుడు పెట్టినా మేము సన్నద్ధంగానే ఉన్నాము" అని అన్నారు.

శ్రీ బినాయక్ ఆచార్య ప్రకటన

భువనేశ్వర్, మార్చి 23— లోకసభ ఎన్నికల ఫలితాలవల్ల రాష్ట్రంలో తన మంత్రివర్గానికి ఎటువంటి ప్రమాదం లేదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బినాయక్ ఆచార్య స్పష్టంచేశారు.

శ్రీ ఆచార్య మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్ర శాసన సభలోని అధికారపక్ష సభ్యులెవరూ పార్టీ నుంచి వైదొలగరనే తాను ఆశిస్తున్నట్టు చెప్పారు. అయితే, కొద్దిమంది వెళ్ళినా తనకు ఆశ్చర్యం గలిగించదని ఆయన పేర్కొన్నారు.

"ఎన్నికలలో ప్రజల తీర్పుకు మేము అత్యంతగౌరవాన్నిస్తాము"అని శ్రీ ఆచార్య స్పష్టం చేశారు.

ప్రజాస్వామిక శక్తుల విజయం

శ్రీనగర్, మార్చి 23— ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానించడానికి జమ్మూ-కాశ్మీర్ పీ.సీ.సీ అధ్యక్షుడు ముస్తి మహ్మద్ సయీద్ విరాకరించాడు. కాని, ఫలితాలు తమను ఆశ్చర్యపరచినట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రాజీనామా చేసి, ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరిన శ్రీ వేద్‌భాసిన్ మాట్లాడుతూ. "ప్రజాస్వామ్య కాంగ్రెస్ శక్తుల విజయమే ఈ ఎన్నికల ఫలితాలు" అని అన్నారు. ప్రజాస్వామ్యశక్తులు బలపడడం వల్ల కాశ్మీర్ ప్రదేశంలోని ఇతర ప్రాంతాలతో సంబంధాలు మెరుగుపడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రతిపక్షాల విజయానికి దారితీసిన సమైక్య కృషి

ఒరిస్సా ఫలితాలపై పరిశీలకుల వ్యాఖ్య

భువనేశ్వర్, మార్చి 23—ఒరిస్సాలోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల కూటమి సమైక్యంగా, కట్టుదిట్టంగా పనిచేసిన ఫలితంగానే అక్కడ ఆ పార్టీల ఘనవిజయం సాధ్యమైనదనిరాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

1971 తో పోలిస్తే కాంగ్రెసువట్ల ప్రజల అభిమానం అతిస్వల్పంగానే తగ్గింది. కాంగ్రెసుకు అప్పుడు వచ్చిన వోట్లకంటే 0.26 శాతం మాత్రమే ఇప్పుడు తగ్గాయి.

1971 లో చెల్లుబడి వోట్లలో 38.4 శాతం వోట్లను మాత్రమే సంపాదించుకున్న కాంగ్రెసుపార్టి, తానుపోటీచేసిన 19 స్థానాలలో 15 స్థానాలను గెలుచుకున్నది.

ప్రస్తుతం 20 స్థానాలలో ఈ పార్టీ పోటీచేసి మొత్తం చెల్లుబాటైన వోట్లలో 38 20 శాతాన్ని గెల్చుకున్నా సీట్లు మాత్రం నాలుగే దక్కాయి.

1971 ఎన్నికలలో ప్రతిపక్షాలు 55 27 శాతం వోట్లు సంపాదించినా వాటికి నాలుగు స్థానాలు మాత్రమే లభించాయి.

అయితే ఆతరువాత ప్రతిపక్షాలు మరింత సంఘటితమయ్యాయి. 1971 లో ఎన్నికలలో పోటీచేసిన ప్రతిపక్షాల సంఖ్య పదివరకు ఉండగా, ఈ ఎన్నికలలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సంఖ్య బాగుగ తగ్గడమేకాక, వీటిలో మూడుపార్టీలు ఎన్నికల ఒప్పందం కుదుర్చుకొని సమైక్యంగా వ్యవహరించాయి. ఈ పార్టీలు 21 స్థానాలకు పోటీచేసి, 53.73 శాతం వోట్లు సంపాదించి 16 స్థానాలను గెలుచుకున్నాయి.

ఈసారి ఏకాకిగా ఎన్నికలలో పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ ఆయిదు స్థానాలకు పోటీ చేసింది. విజయం మాట అటుంచినా ఈ పార్టీ అభ్యర్థులలో ఒక్కరికి కూడా డిపాజిట్లు దక్కలేదు.

పాఠ్యగ్రంథాల ముద్రణాలయం బందరులో ఏర్పాటుకు యోచన

—కౌన్సిల్‌లో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 — పాఠ్య పుస్తకాలను ముద్రించే ప్రాంతీయ ముద్రణాలయాన్ని బందరులో నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో విన్న తెలియజేశారు.

శ్రీ ఎం. బాలకృష్ణమ్మ అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి సమాధానం చెబుతూ, పాఠ్యపుస్తకాలను ముద్రించే ప్రెస్‌కు 25 ఎకరాల స్థలం కావాలని కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం కోరగా, కృష్ణా జిల్లా కలెక్టర్ స్థలం ఇస్తున్నారని, అందుచేత ముద్రణాలయాన్ని బందరులో ఏర్పాటు చేసే ఆలోచన వున్నదని అన్నారు.

పాఠ్య పుస్తకాలను ముద్రించేందుకు ప్రాంతీయ ముద్రణాలయాలు రెండింటిని ఏర్పాటుచేసే ఆలోచనలేదని కూడా మంత్రి స్పష్టం చేశారు.

"ప్రయివేట్ ఆస్పత్రులపై అదుపు లేదు"

రాష్ట్రంలోని ప్రయివేట్ ఆస్పత్రులు లేదా ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లను అదుపుచేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆరోగ్య, వైద్య శాఖల మంత్రి శ్రీ కె. రామమల్లు చెప్పారు. శ్రీ చెంగల్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయం చెప్పారు.

నర్సింగ్‌హోమ్‌లను, ఔషధశాలలను క్రమబద్ధంచేసి, నమోదుచేసే శాసనం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నదని కూడా మంత్రి వివరించారు.

చాలినంత ధనం లేని కారణాన, పలానా గడువులోగా రాష్ట్రంలోని గ్రామాలన్నింటికి మంచినీటి సరఫరా సౌకర్యం సమకూర్చాలనే కార్యక్రమం లేదని శ్రీ మాణిక్యారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాస్ కొవ్వీలో విన్న చెప్పారు.

ప్రభుత్వం బ్యాంకి నుంచి వెదర్లాండ్ ప్రభుత్వం నుంచి ధనసహాయం సంపాదించి గ్రామాలన్నింటికి ఈ ప్రాథమికావసరాన్ని సమకూర్చడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని మంత్రి చెప్పారు.

శ్రీ బాలకృష్ణ అడిగిన ప్రశ్నకు విద్యాశాఖమంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణారావు సమాధానం చెబుతూ రాష్ట్రంలో మరి అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్లను ప్రారంభించాలని ప్రభుత్వం నిశ్చయించింది. అందుకు అవసరమైన ప్రతిపాదనలను యు.జి.సి. పంపించిందని అన్నారు. సవరించిన ప్రతిపాదనలను పంపించవలసినదిగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను యు. జి. సి కోరింది. అవి ఇంకా రావలసివున్నదని మంత్రి చెప్పారు.

జాతీయ పాఠ్య పుస్తకాల బ్యూరో: విద్యా విషయిక బిల్లు జాయింట్ సెలక్టు కమిటీ సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 23— రాష్ట్ర విద్యా విషయిక బిల్లు జాయింట్ సెలెక్టు కమిటీ తన వివేదికలో విద్యను, జాతీయ విద్యావిధికి అనుగుణంగా వుండేటట్టు, సోషలిస్టు సెక్యులర్ ప్రజాస్వామ్య వ్యవస్థ స్థాపనకు, జాతీయ సమైక్యతకు దోహదకారిగా వుండేటట్టు రూపొందించాలని సూచించింది. దానికి నైపుణ్య చెక్నాలజీలతో అన్ని స్థాయిలలో విద్యాభివృద్ధి పెంపొందించవలసిన అవసరం వుందని అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

బాలబాలికలలో నైతిక, సాంఘిక, మానవతా విలువలు పెంపొందించవలేయడమేకాక, వారిలో కాయకష్టంపట్ల ఆసక్తి, దానిని తాము కూడా నిర్వహించాలన్న ఆకాంక్ష, క్రమశిక్షణ పెంపొందింప చేయాలని జాయింట్ సెలెక్టు కమిటి సిఫారసు చేసింది.

జాతీయ పాఠ్యపుస్తకాలకు ఒక బ్యూరో ఏర్పాటుచేయాలని, నిర్జీవ ప్రాంతాలలో నిర్బంధ ప్రాథమిక విద్యఅమలు బాధ్యతను జిల్లా పరిషత్తులకు అప్పగించాలని కమిటీ సూచించింది.

స్థానిక సంస్థలకు ప్రభుత్వ ఆసుపత్రితో విద్యా ప్రయోజనాలకోసం స్థానిక పన్నులు విధించడానికి ఈ బిల్లు వీలుకల్పిస్తుంది. రాష్ట్రస్థాయిలో ఎడ్యుకేషన్ సర్వీస్ ఏర్పాటు చేయడమే ఈ బిల్లు లక్ష్యం.

ఉపాధ్యాయ ప్రతినిధులతో సంప్రతించిన మీదట ఉపాధ్యాయుల విధి నిర్వహణ విషయంలో వారికి ఒక ప్రవర్తనా నిబంధనావళిని నిర్ణయించాలని ఈ బిల్లులో సూచించబడినది.

జయప్రకాశ్‌కు రాజ్‌నారాయణ్ కృతజ్ఞతలు

పాట్నా, మార్చి 23— రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి శ్రీమతి ఇందిరాగాంధిని ఓడించి లోకసభకు ఎన్నికైన జనతాపార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ పిన్న జయప్రకాశ్‌కు టెలిఫోన్ చేసి తన "ప్రణామాలు" తెలియచేశారు.

ఈ టెలిఫోన్ వచ్చినప్పుడు శ్రీ జయప్రకాశ్ చికిత్సలో వున్న కారణంగా శ్రీ రాజ్‌నారాయణ్ ఆయన అంతరంగిక కార్యదర్శితో మాట్లాడి జయప్రకాశ్‌కు తన ప్రణామాలు తెలియజేయవలసిందిగా కోరారు.

అసెంబ్లీ సమావేశానికి అధ్యక్షులు

హైదరాబాద్, మార్చి 23— శ్రీమతి జి. కమలాదేవి, శ్రీమతి ఎస్. విజయలక్ష్మి శ్రీయుతులు అప్పన్నదొర, కె. కాంతయ్య ఎస్. పాపిరెడ్డి, పంకా సత్యనారాయణలను శాసన సభ తొమ్మిదవ సమావేశానికి చైర్మన్‌లుగా స్పీకర్ నామినేట్ చేశారు. ఆ విధంగా శాసన సభలో ఆయన విన్న ప్రకటించారు.

లోకసభలో జనతా బలం

(1వ పేజీ తరువాయి)

రద్దయిన లోకసభలో 24మంది సభ్యులుగల కమ్యూనిస్టు పార్టి ఈ ఎన్నికలలో 91 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఏడుగురు మాత్రమే ఎన్నికయ్యారు. ఆ పార్టీ ప్రాతినిధ్యం యిప్పుడు కేరళ, తమిళనాడులకు మాత్రమే పరిమితమై వుంది.

రద్దయిన లోకసభలో 12 మంది సభ్యులుగల డి. ఎం. కె 19 స్థానాలలో పోటీచేసి ఒక స్థానాన్ని మాత్రం గెలుచుకొంది

1971 లో జరిగిన ఎన్నికల ఫలితాలతో పోల్చి చూచినప్పుడు తన స్థితిని మెరుగుపరుచుకొన్న చిన్న పార్టీలలో అఖిల భారత అన్నా డి. ఎం. కె. అకాలీదళ్‌లు పున్నాయి. కాంగ్రెసుతో ఎ. డి. ఎం. కె. జనతాపార్టీతో అకాలీదళ్ పొత్తు పెట్టుకోవడం వల్ల ఈ విజయాలు లభించాయి.

తమిళనాడు, పుదుచ్చేరిలలో అఖిల భారత అన్నా డి.ఎం కె. 21 నియోజకవర్గాలలో పోటీచేసి 19 స్థానాలలో గెలుపొందింది. రద్దయిన లోకసభలో ఆ పార్టీ బలం ఆరు మాత్రమే.

రద్దయిన లోకసభలో ప్రాతినిధ్యం లేని అకాలీదళ్ పంజాబ్‌లో తొమ్మిది నియోజకవర్గాలలో పోటీచేసి ఎనిమిది స్థానాలలో విజయం సాధించింది. తొమ్మిదవ నియోజకవర్గం-హోషియార్‌పూర్-లో తిరిగి పోలింగ్ జరగవలసి వుంది.

గొడ్డాలో జనతా అభ్యర్థి విజయం

బీహార్‌లోని గొడ్డా పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి జనతా పార్టీ అభ్యర్థి శ్రీ జగదాంబి ప్రసాద్ యాదవ్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జగదీష్‌ప్రసాద్ మండల్‌పై 1.25 లక్షలకు పైగా ఓట్ల మెజారిటితో గెలుపొందాడు.

మహారాష్ట్రలో 113 మందికి ధరావతు గల్లంతు

బొంబాయి, మార్చి 23-మహారాష్ట్రంలో లోకసభ ఎన్నికలలో పోటీచేసిన 109 మంది ఇండిపెండెంట్లు (ఏ పార్టీ మద్దతు లేనివారు), నలుగురు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు ధరావతులు కోల్పోయారు.

వారిలో ఇద్దరు డాక్టర్ ఎస్. ఎస్. కైలాస(ఇండి). శ్రీమతి లోటాదేశాండే (కమ్యూ)రద్దయిన లోకసభ సభ్యులు.

మిగిలిన ఏ ఇతర పార్టీ అభ్యర్థి ధరావతు కోల్పోలేదు.

మండపాక గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No. 54/77 Dated 21-3-77

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా మండపాక గ్రామ పంచాయితీకి కావలసిన ఈ క్రింద పేర్కొనబడిన బదులులు సప్లయి చేయుటకు ది 6-4-1977 సం॥ లేదీ బుధవారం సాయంత్రం 4 గంటల వరకు టెండర్లు తీసుకొనబడి అదేరోజు హాజరైన టెండరుదార్ల సమక్షములో పదరు టెండర్లు 4-30 తెరువబడును, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావతు సొమ్ము
1.	1977-78 సం॥నకు వీధులలో చెత్త ప్రోగులు ఎత్తుటకు టెండెర్లబండి సప్లయి చేయుట.	రు. 10-00
2.	ఈ పంచాయితీ తాలూకు వైర్ బ్రాడ్‌కాస్టింగు యాంప్లిఫైర్‌కు కావలసిన సామానులు వేసి. రిపేరు చేయుట.	25-00

(సం) జి. రామారావు,
కార్యనిర్వాహణాధికారి.

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
(ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

టెండరు నోటీసు

మేనేజరు సమీకృత పాల సరఫరా పథకము, విశాఖపట్నం వారిచే 1-6-1977 నుండి ఒక సంవత్సరంపాటుగాని లేదా ఈ లోగా విశాఖ కో-ఆపరేటివ్ మోడరన్ డైరీ విశాఖపట్నం వారి పనిప్రారంభం వరకుగాని. టవున్ మిల్కు డిస్ట్రిబ్యూటింగు రూటు నెం. 1 లో ప్రైవేట్ లారీలద్వారా పాలు సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండర్లు తే 4-4-77 రీ మధ్యాహ్నం గం. 3-00 లకు తీసుకొనబడును.

టెండరు ఫారము పరతులకు ఒక వెట్ పై సదుపరించిన మేనేజరు వారి కార్యాలయము నుండి రూ॥ 10-40 పై॥ పొవ్వున చెల్లించి ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును.

టెండర్లు 4.4-77 మధ్యాహ్నం గం॥ 3-15 నిలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును

టెండర్లు నిలుపు చేయుటకుగాని లేదా పూర్తిగా రద్దు చేయుటకుగాని ఈ దిగువ సుదిహరించు వారికి పూర్తి అధికారము గలదు.

సం॥ వి. సాంబశివమూర్తి
మేనేజరు
సమీకృత పాలసరఫరా పథకము
విశాఖపట్నం-10.

ది ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
లాలాపేట. హైదరాబాద్ — 500 789

టెండరునోటీసు నెం. 9644/1.3/77 తేదీ17-3-77

1977-78 సంవత్సర కాలములో కార్పొరేషన్ యూనిట్ల నుంచి దిగువ తెలియపర్చబడిన స్క్రాప్ మెటీరియల్ డిస్పోజల్ చేయుటకు సీలువేసిన టెండర్లు దిగువ సంకలనమునందు వివరించే కోరబ

'బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా కాంగ్రెస్'

పార్టీ కార్యవర్గ సమావేశంలో తీర్మానం: శ్రీమతి గాంధి నాయకత్వంపట్ల విశ్వాసం

న్యూఢిల్లీ మార్చి 22—కాంగ్రెస్‌కార్యవర్గం నేడు శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంపట్ల విశ్వాసాన్ని పునరుద్ఘాటించింది

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో "నిర్మాణాత్మకమయిన బాధ్యతాయుతమయిన ప్రతిపక్షం"గా పనిచేయగలదని ఒక ప్రకటనలో నేడు పేర్కొన్నది.

కాంగ్రెసు కార్యవర్గం నేటి సమావేశంలో రెండు తీర్మానాలను ఆమోదించింది. వీటిలో ఒకటి: ప్రజలు బ్యాలెట్ పెట్టె ద్వారా వెలిబుచ్చిన అభిప్రాయాన్ని తీర్పును ఆమోదిస్తూ చేసిన తీర్మానం. రెండవది శ్రీమతి ఇందిరాగాంధి తమ నాయకురాలుగా కొనసాగగలదని ఆశిస్తూ చేసిన తీర్మానం.

రెండుగంటలపాటు పార్టీ ప్రెసిడెంటు శ్రీ డి. కె. బారువా అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశానికి శ్రీమతి ఇందిరా గాంధి ఇతర సభ్యులు హాజరైనారు.

త్వరలో పార్టీ ఎన్నికలు

నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ పార్టి కార్యవర్గం పార్టీ స్థాయి ఎన్నికలను జరపడానికి నిర్ణయించింది ఈ విషయాన్ని పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూర్ణిమఖరి నేడు విలేకరులకు తెలియజేస్తూ పెట్టెంబరు 30వ తేదీ పరికి పార్టి స్థాయి ఎన్నికలు పూర్తి కాగలవని సభ్యులను చేర్చి చేందుకు ఆఖరి గడువును మార్చి 30 వ తేదీవరకు పొడిగించామని తెలిపారు

ఈ ఎన్నికలు పూర్తియ్యేవరకు శ్రీ డి. కె. బారువా అధ్యక్షులుగా కొనసాగుతారని శ్రీమతి ముఖర్జీ తెలియజేశారు

ఎన్నికల అనంతరం పరిస్థితిని సమీక్షించేందుకై వర్కింగ్ కమిటీ పది రోజుల పిదప సమావేశాలు జరపగలదని ఆమె తెలియచేశారు.

జార్జి ఫెర్నాండెజ్ బెయిల్‌పై విడుదల

న్యూఢిల్లీ మార్చి 22- శ్రీజార్జి ఫెర్నాండెజ్‌తో సహా ఐరోడా డైనమైట్ కేసులో నిందితులు ఎది మందిని నేడు జామీనుపై విడుదల చేశారు. ఈ జామీను మార్చి 26వ తేదీవరకే పనిచేస్తుంది, 26వ తేదీన వీరు కోర్టుకు హాజరుకావలసి వున్నది.

జార్జ్కాలిక మైన బెయిలీను మంజూరు చేస్తూ నేడు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ మొహమ్మద్ సలీమ్ ఆదేశాలిచ్చారు. జార్జి ఫెర్నాండెజ్ తరపున ఇతర నిందితుల తరపున రెండు బెయిల్ పిటిషన్లను పరిశీలించిన పిదప ఆయన ఇందుకు ఆదేశించారు.

కేరళ శాసనసభ రద్దు

త్రివేంద్రం. మార్చి 22— ప్రస్తుతమున్న కేరళ అసెంబ్లీని రద్దుచేస్తున్నట్టు గవర్నర్ శ్రీ ఎన్.ఎన్. వాంచూ నేడొక ప్రకటన విడుదల చేశారు.

ఈ రద్దు తక్షణం అమలుకు వచ్చింది ముఖ్యమంత్రి సలహాపై అసెంబ్లీ రద్దుకు అదేశాలిచ్చినట్టు రాష్ట్రపతి విడుదల చేసిన ప్రకటన తెలుపుతున్నది.

ఇరాన్‌లో భూకంపం

టెహరాన్. మార్చి 22— ఇరాన్ దక్షిణ తీరంలో బందర్ అబ్బాస్ నగరంలో నేటి వేకువఝామున సంభవించిన తీవ్ర భూకంపంలో 60 మంది మరణించారు.

రాజకీయాల నుంచి సంజయ్ నిష్క్రమణ

న్యూఢిల్లీ. మార్చి 22—"రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నాను. ప్రశాంతమైన నిర్మాణాత్మక కృషికే నేను అంకితం కాదలచుకున్నా"నని శ్రీ సంజయ్ గాంధి నేడు ప్రకటించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, వ్యక్తిగతహోదాలో తాను చేసినపనులవల్ల యావజ్జీవితం విస్వార్థసేవతో గడిపిన తన తల్లికి అపఖ్యాతి రావడంవల్ల ఆయన విచారం వ్యక్తంచేశారు.

పత్రికలపై సెన్సార్‌షిప్ రద్దు

న్యూఢిల్లీ. మార్చి 22— అత్యయిక పరిస్థితి రద్దు చేసిన దృష్ట్యా పత్రికలపై సెన్సార్‌షిప్‌ను రద్దుచేస్తూ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసింది

తాడేపల్లిగూడెంలో నిషేధాజ్ఞలు

తాడేపల్లిగూడెం మార్చి 23— పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె బాలకొండయ్య పట్టణంలో 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించారు.

నేడే కేంద్రంలో నూతన ప్రభుత్వం అవతరణ

న్యూఢిల్లీ, మార్చి 22—

ఎన్నికలలో విజయం సాధించిన జనతా పార్టీ పార్లమెంటరీ నాయకుని ఎన్నుకొన్న వెంటనే గురువారంనాడు కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది.

జనతా పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. కె. అద్వాని నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, శుక్రవారం నాడు పార్లమెంటు సమావేశం ప్రారంభం కాగలదని భావిస్తున్నట్టు పేర్కొన్నారు.

నాయకుని ఎన్నికకు ముందు జనతా పార్టీలో ప్రజాస్వామ్య కాంగ్రెసు విలీనం సమస్యపై నిర్ణయం జరుగుతుంది. రేపు సాయంత్రం ఇక్కడకు వస్తున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షత వహిస్తున్న రెండు పార్టీలనాయకులతో చర్చలు జరుపుతారు.

జనతాపార్టి పార్లమెంటరీ నాయకుని ఎన్నిక ఈనెల 24వ తేదీన పార్లమెంటు సెంట్రల్ హాలులో జరుగుతుంది.

మంత్రివర్గం గురించిన నిర్ణయాధికారం పార్లమెంటరీ పార్టి నాయకునిదే అయినా, మంత్రివర్గం పెద్దదిగా వుండరాదని జనతాపార్టి జాతీయకమిటీ నిర్ణయించిందని శ్రీ అద్వాని అన్నారు

జనతాపార్టీలోని నాలుగు పార్టీల ఏకీకరణ

జనతా పార్టిలోని నాలుగు పార్టీలు—సంస్థాకాంగ్రెస్, జనసంఘం, బి ఎల్ డి, సోషలిస్టుపార్టీల సంపూర్ణ విలీనీకరణ ఎప్రిల్ మాసాంతంలేక, మే మాసారంభంలో జరుగుతుందని శ్రీ అద్వానీ వివరించారు.

ఈ విలీనీకరణకు అవసరమైన లాంఛనాలను బి ఎల్.డి, సోషలిస్టుపార్టీలు ఇదివరకే పూర్తిచేశాయని, జనసంఘం, సంస్థా కాంగ్రెసు కూడా ఎప్రిల్‌లోగా ఈ లాంఛనాలను ముగించగలవని ఆయన అన్నారు.

సంస్థా కాంగ్రెస్ ఎజనసి సి., జనసంఘం ప్రతినిధి సభ వేర్వేరుగా సమావేశం కాగలవని ఆ పిమ్మట జనతాపార్టీ రెండు రోజుల మహాసభ జరపగలమని ఆ తేదీ నిర్ణయించవలసివున్నదని అయన పేర్కొన్నారు.

ప్రజలకు జనతాపార్టీ ధన్యవాదాలు

తమ యందుంచిన విశ్వాసానికై భారత దేశ ప్రజలకు జనతాపార్టీ నేడు కృతజ్ఞత తెలుపుతూ "విశ్వాసంతో, సోదరభావంతో మహత్తరంగా ముందంజ (గ్రేట్ లీప్ ఫార్వర్డ్) వేయడానికి జాతి సమాయత్తమై వున్నదని" జనతాపార్టి జాతీయకమిటీ సమావేశంలో నేడు ఆమోదించిన తీర్మానం పేర్కొంటున్నది.

"స్వేచ్ఛపట్ల తమ అచంచలమైన ప్రేమను చరిత్రాత్మకమైన రీతిలో వ్యక్తం చేసినందుకు ప్రజల సర్వసత్తాక ప్రతిపత్తిని సాటిలేనిరీతిలో ఉద్ఘాటించినందుకు" జనతా పార్టి ప్రజలకు కృతజ్ఞతలు చేసింది.

ప్రజాస్వామ్యంలో భారత ప్రజల ప్రగాఢ విశ్వాసాన్ని యావత్ప్రపంచం అత్యాశ్చర్యంగా గమనించిందని. ఇకపై వ్యాలట్ "న్యాయాన్ని కాంక్షించే వారందరిలో విప్లవానికి సంకేతం" కాగలదని తీర్మానం పేర్కొన్నది.

పార్టి ఎన్నికల ప్రణాళికను ప్రజలు ముక్తకంఠంతో ఆమోదించారని పేర్కొంటూ "భుక్తికై కృషి వి. స్వేచ్ఛను సమ్మిళితంగా నిలవడానికి. ప్రజలలో సర్వవిధ సమానత్వాన్ని నెలకొల్పడానికి, భారత దేశానికి గర్వకారణం. విశ్వాసమైన మత, సాంస్కృతిక వైవిధ్యాన్ని సుసంపన్నం చేయడానికై" కృషి జరపగలమని జనతా పార్టి వాగ్దానం చేసింది.

తమ పార్టికి అపార బలాన్ని చేకూర్చిన యువత "మనం కలలు కనే భారత దేశ" నిర్మాణ కృషిలో చేరాలని విజ్ఞప్తి చేసింది.

జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెస్ సమాలోచనలు

న్యూఢిల్లి, మార్చి 22— దేశంలో వచ్చిన కాంగ్రెసు వ్యతిరేక పెనుగాలి ఫలితంగా అధికారంలోకి రాబోతున్న జనతా పార్టి, దాని మిత్రకూటమి కేంద్ర మంత్రివర్గం ఏర్పాటును గురించి నేడు సమాలోచనలు ప్రారంభించారు.

విజయాన్ని సాధించిన పార్టిల నాయకులు యిప్పుడు రాజధానిలో పరస్పరం సంప్రతించుకుంటున్నారు.

నాలుగు పెద్దపార్టిలను కలిపి జనతా పార్టీగా ఏర్పాటుచేయడానికి కారణభూతుడైన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రేపు యిక్కడికి వస్తున్నారు.

జనతాపార్టి, ప్రజాస్వామ్య కాంగ్రెసుల పార్లమెంటరీ విభాగాలు ఈ నెల 24 న ఇక్కడ సమావేశమై కొత్త నాయకుడిని ఎన్నుకుంటాయి. ఆయన భారతదేశానికి తొలి కాంగ్రెసేతర ప్రధాని కాగలరు.

ఎన్నికలలో పరాజయం పొందిన కాంగ్రెసుపార్టి నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి నేడు తమ మంత్రివర్గం రాజీనామను జాతీయ రాష్ట్రపతి శ్రీ వి. డి జెట్టికి సమర్పించారు.

జనతాపార్టి, ప్రజాస్వామ్య కాంగ్రెసులు కలిసి 296 స్థానాలను గెల్చుకున్నాయి, మార్క్సిస్టు పార్టితో సహా అరడజను పార్టిలు జనతా పార్టి కూటమిని బలపరుస్తున్నాయి. కాంగ్రెసు పార్టి 145 స్థానాలను మటుకే గెలుచుకున్నది. రద్దయిన లోక్‌సభలో కాంగ్రెసుకు వున్న బలంలో ఇది అయిదింట రెండు వంతులు మాత్రమే.

జనతా పార్టితో సి. ఎఫ్. డి. విలీనం సమస్య: జగ్జీవన్ ప్రకటన

న్యూఢిల్లి. మార్చి 22— ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రముఖ నాయకులు రేపు ఇక్కడ సమావేశమై జనతా పార్టీతో విలీనం సమస్యపై తుది నిర్ణయం గైకొనగలరని ఆ పార్టీ చైర్మన్ శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడిక్కడ ప్రకటించారు.

"ఈ విషయంపై మేమింకా ఎట్టి నిర్ణయానికి రాలేదు" అని ఆయన తెలియజేశారు.

జనతాపార్టీలో విలీనం కావలసిందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రజాస్వామ్య కాంగ్రెస్ పంచేసిన విజ్ఞప్తిని ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్యను పూర్తిగా రేపే పరిశీలించడం జరుగుతుందని శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు విలేకరులకు తెలిపారు.

విలేకరి ప్రశ్న : ప్రధాని పదవిని నిర్వహించవలసిందని కోరితే అందుకు మీరు సిద్ధంగా ఉన్నారా?

శ్రీ జగ్జీవన్‌రామ్: దేశం నాకు అప్పగించిన ఎట్టి బాధ్యతనూ నే నెప్పుడూ కాదనలేదు.

ఇంకొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ నాయకత్వం సమస్యపై ప్రజాస్వామ్య కాంగ్రెసు, జనతా పార్టిల మధ్య ఎట్టి సంభాషణలు జరగలేదని ఆయన చెప్పారు.

తాను అశించిన పలు ప్రధానమయిన అంశాలు పలప్రదమైన దృష్ట్యా తిరిగి కాంగ్రెసు పార్టీలోకి పోవాలని అనుకుంటున్నారా అని అడుగగా ఈ విషయంపై తన వైఖరిని ఇంతకుముందే ఒకటికంటే ఎక్కువసార్లు వివరించానని ఆయన అన్నారు.

తానాశించిన ఫలప్రదమైన ప్రధానమైన అంశాలలో ఒకటి శ్రీమతి ఇందిరా గాంధి తిరిగి ప్రధాని అయ్యే అవకాశాలను కోల్పోవడం, ఆమె నాయకత్వానగల కాంగ్రెస్ పార్టికి విధానాలను, దేశాన్ని కాదని వ్యవహరించే అవకాశాలు మృగ్యం కావడమేనని ఆయన వివరించారు.

వీటితో పాటు కాంగ్రెస్ పార్టి ఏక వ్యక్తి పలుకుబడి నుంచి విముక్త మొందిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎంతగా ప్రేళ్ళూనుకొని వున్నదో ప్రపంచం చూడగలిగిందని ఆయన అన్నారు.

ప్రపంచంలోని ఏ ఇతర దేశంలో కంటె ఇక్కడ ప్రజాస్వామ్యం పటిష్ఠంగా వున్నదని ఇండియా సగర్వంగా చెప్పుకోవచ్చని ఆయన అన్నారు.

తాము ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కోరుకుంటున్నామని ప్రజలు నిస్సంకోచంగా స్పష్టపరిచారని ఆయన అన్నారు.

సోషలిజంపట్ల జనతాపార్టి వైఖరేమిటని అడుగగా ఆర్థిక సమస్యల పరిష్కారానికి సోషలిజం ఒక్కటే మార్గమని. ప్రతి పార్టి ఆమోదించక తప్పదని, తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు జనతా పార్టి మినహాయింపు కాలేదని ఆయన పేర్కొన్నారు.

తన దృక్పథంలో సోషలిజాన్ని గురించి వివరిస్తూ "అది ఎప్పుడూ వికాసం చెందుతూ వుండే భావన"యని ఆయన చెప్పారు.

ఫిరోజ్‌పూర్‌లో తిరిగి ఎన్నిక జరపాలని నిర్ణయం

న్యూఢిల్లి, మార్చి 22— ఫిరోజ్‌పూర్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికను రద్దు చేసినట్టు నేడు ప్రకటన వెలువడింది.

ఆ నియోజకవర్గంలో తిరిగి ఎన్నిక జరిపే తేదీని ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుంది.

హైదరాబాద్, మార్చి 22— రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు 1976-77 సంవత్సరానికి అనుబంధ బడ్జెట్ అంచనాలను అసెంబ్లీకి సమర్పించారు ఈ అంచనాలు 77 కోట్ల 76 లక్షల రూపాయల వరకు ఉన్నవి.

రాష్ట్రంలో జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెస్ ఐక్య ప్రతిపక్షం

—త్వరలో ఏర్పడే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22— రాష్ట్ర శాసన సభలో జనతాపార్టి, ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లకు చెందిన 49 మంది శాసన సభ్యులతో ఒక ప్రతిపక్షం ఒకటి, రెండు రోజులలో ఏర్పాటుకానున్నట్టు అర్థంగా తెలుస్తున్నది. ప్రస్తుతం అసెంబ్లీలో ఏ పార్టికి ప్రతిపక్ష ప్రతిపత్తిలేదు ప్రోగ్రెసివ్ ప్రంట్ ఇతర పక్షాలతోపాటు ఒకమిడిమంది శాసనసభ్యులున్న సి.పి.ఐ ప్రతిపక్షంగా వ్యవహరిస్తుంది.

ఇష్టాగోష్ఠి చర్చలు జరిపేందుకుగాను శాసనసభ్యుడు శ్రీ జనార్దన్‌రెడ్డి ఆహ్వానంపై జనతాపార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసు లెజిస్లేటర్లు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఒకే లెజిస్లేచర్ పార్టిని ఏర్పాటుచేసే విషయంపై పరస్పరంతమ అభిప్రాయాలను మార్చుకున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర అసెంబ్లీలో సమర్థమైన ప్రతిపక్ష పార్టిగా వ్యవహరించవలసినదిని ఇష్టాగోష్ఠికి హాజరైన సభ్యులకు ప్రజాస్వామ్య కాంగ్రెస్‌కు చెందిన శ్రీ ఎ. శ్రీరాములు చెప్పినట్టు తెలుస్తున్నది. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టిగా గుర్తింపబడాలంటే కనీసం 29 మంది సభ్యులు ఒక గ్రూపులో వుండాలని ఆయన వారికి చెప్పారు. ప్రతిపక్ష పార్టిగా గుర్తింపు పొందడానికి అవసరమైనంత మంది శాసనసభ్యులు ప్రతిపాదించిన జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెస్ పార్టిలలో వుండగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేసినట్టు తెలుస్తున్నది.

ఈ ఇష్టాగోష్ఠికి శాసన సభ్యులు శ్రీయుతులు ఎ. శ్రీరాములు కె రంగదాస్, జి. వి రత్నయ్య, అయ్యపురెడ్డి, నిహెచ్. పరశురామనాయుడు. జనార్దన రెడ్డి, నిహెచ్. కాశయ్య, నరసింహారెడ్డి, ఎస్ వెంకట రత్నం, గామాగో, శ్రీయుతులు వి. పి. రామారావు, జూపూడి యజ్ఞనారాయణ, డి.ఎస్ పి. రెడ్డి హాజరయ్యారు.

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం: కౌన్సిల్‌లో ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22—ఉభయసభల సమావేశంలో గవర్నర్ చేసిన ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని శ్రీ కె. రోశయ్య నేడిక్కడశాసనమండలిలో ప్రవేశపెట్టారు

సుమారు 100 సంవత్సరాల చరిత్ర గల 20 లక్షల ఎకరాలపైగా వున్న గోదావరి డెల్టా నారవిహీనం కావడానికి గల కారణాలను పరిశీలించేందుకు నిపుణుల సంఘం ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని శ్రీ రోశయ్య తన ప్రసంగంలో సూచించారు.

శ్రీ కొమ్మాల వెంకటేశ్వరరావు తీర్మానాన్ని బలపరుస్తూ, వర్షాలు లేని రాయలసీమ ఇత్యాది ప్రాంతాలలో ఖమ్మంజిల్లాలోని ఇల్లెందు మొదలైన గిరిజన ప్రాంతాలలో క్రిస్తు మిషనరీయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రం నుంచి పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో అక్రమాలకు అవకాశం వున్న దృష్ట్యా శాస్త్రీయంగా పరిశీలించడానికి కమిషన్ ఏర్పాటవాలని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ సూచించారు.

ముఖ్యమంత్రులు అంతా అట్టబొమ్మలని ఆయన అన్నారు. రాజకీయవాదులను గవర్నర్లుగా నియమించి, గవర్నర్లను తిరిగి రాజకీయాలలోకి దించి గవర్నర్ హోదాను కించపరిచారని ఆయన ఆరోపించారు.

డాక్టర్ నేలటూరి వెంకట రమణయ్య మృతి

హైదరాబాద్, మార్చి 22 — సుప్రసిద్ధ చారిత్రకవేత్త, పరిశోధకులు డాక్టర్ నేలటూరి వెంకటరమణయ్య ఇక్కడి ఉస్మానియా ఆస్పత్రిలో నిన్న సాయంత్రం పరమపదించారు. సంస్కృతం, తెలుగు భాషలలో ఆయన పండితులు.

ఆయన నెల్లూరు జిల్లాలోని నేలటూరు గ్రామంలో 1893లో జన్మించారు. మద్రాసు క్రిస్టియన్ కాలేజీలోను, మద్రాసు విశ్వవిద్యాలయంలోను ప్రొఫెసరుగా ఆయన పని చేశారు. ఆ ఉద్యోగం నుంచి విరమించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టరు ఉద్యోగంలో ఆయన చేరారు.

ఆయనకు భార్య, ఇద్దరు పుత్రులు వున్నారు.

చంద్రపూర్‌లో శివలక్ష్మి సిస్టర్స్ నృత్యం

చంద్రపూర్ (మహారాష్ట్ర). మార్చి 23— ప్రవాస ఆంధ్రులు ఉగాది ఉత్సవాల సంఘం చంద్రపూరు అర్డినెన్సు ఫ్యాక్టరీ పిల్చింది అవ్వాన ఉగాదినాడు విశాఖపట్నానికి చెందిన కుమారి గద్దం శివలక్ష్మి, నిస్టర్సు. బ్రదర్సు కూచిపూడి డాన్సుపై నృత్య ప్రదర్శన జరిగింది. విపర భాషలకు చెందిన ప్రేక్షకులు వీరిని ప్రశంసించారు.

శ్రీమతి లంకా అన్నపూర్ణ సౌజన్యం, శ్రీ ముదునూరి రాధాకృష్ణమూర్తి, మృదంగం శ్రీ హస్సన్ కిలాడినెట్టు మొదలగు వాయిద్యములతో సహకరించారు.

సినీ థియేటర్ల ఉద్యోగుల కనీస వేతనాల రేట్లు

గెజిట్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. మార్చి 22— రాష్ట్రంలోని సినీ థియేటర్లలోని ఉద్యోగులకు సంబంధించిన కొన్ని అదనపు క్యాటగిరీల వారికి కనీస వేతనాల రేట్లను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక గెజిట్ ప్రకటన చేసింది.

ఈ రేట్లు మార్చి 18 వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

కనీస వేతనాలు వర్తించే క్యాటగిరీ కింద సినిమాయోర్లలో పనిచేసే ఉద్యోగులను నాలుగు జోన్‌లుగా విభజించినట్టు గెజిట్ ప్రకటనలో తెలుపబడినది.

నాలుగు జోన్‌ల వారీగా నెల వేతనాలు: క్యాషియర్; 258-39, 233-16, 207-06, 180-96 రూపాయలు.

టార్చర్ లేడగైడ్ 158-34, 142-687 130-60, ఎయిర్ కండిషనర్ ఆపరేటర్: 187-10, 258-39 229-68, 200-9, రూపాయలు.

పైకిల్ స్టాండ్ టోయ్: 142-68 రూపాయలు 130-60 రూపాయలు మిగిలిన జోన్‌లు.

శ్రీ ఉద్యోగుల విషయంలో పురుషులు చేసే పనే చేసేవారికికూడా పురుషుల వేతనాలు చెల్లించాలని గెజిట్‌లో పేర్కొన్నారు.

15 సంవత్సరాల లోపల వయస్సుగల పిల్లలను వారుచేసే పనివిబట్టి శ్రీ, పురుష ఉద్యోగులకు నిర్ణయించిన కనీసవేతనాలలో 75 శాతం మొత్తాన్ని వేతనం కింద చెల్లించాలి.

అకౌంటెంట్లు గార్డెనర్స్, పారిశుద్ధ్య సిబ్బంది మరియు వారిని పార్టు టైమ్ ఉద్యోగులుగా పరిగణించి వారికి అదే క్యాటగిరీలకు నిర్ణయించిన నెలవారి కనీస వేతనాల రేట్లు 50 శాతం మొత్తాన్ని చెల్లించడం అవసరం అని దాంలో తెలిపారు.

కాంగ్రెస్ నుంచి 7గురు లెజిస్లేటర్ల రాజీనామా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. మార్చి 22— కాంగ్రెస్ పార్టికి చెందిన ఎడుగురు లెజిస్లేటర్లు రాజీనామాచేసినట్టు అసెంబ్లీ స్పీకర్ శ్రీ దళవరి రామిరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నుంచి రాజీనామా చేసిన సభ్యుల డాబితా తనకు అందినట్టు ఆయన చెప్పారు.

రాజీనామా చేసిన సభ్యుల పేర్లు: శ్రీయుతులు కొండా లక్ష్మణ్ బాపూజీ. సి. నారాయణరెడ్డి. ఎస్.జైపాల్‌రెడ్డి, జి.వి. రత్నయ్య, అయ్యపురెడ్డి, నిహెచ్. శ్రీనివాసరావు గామాగో.

శ్రీ మూర్తిరాజు రాజీనామా

ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎన్నికయిన శాసనసభ్యుడు శ్రీ నిహెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు అసెంబ్లీలో నేడు స్పీకర్ వెల్లడించారు. ఆ రాజీనామాను తాను అంగీకరించినట్టు ఆయన తెలియజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

శ్రీయుతులు ఎ. వి. నారాయణరెడ్డి, డి శివరామరాజు కాంగ్రెస్‌పార్టిలో చేరినట్టు నేడిక్కడ రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు శ్రీ సిద్ధి వెంకటసుబ్బయ్య శాసనమండలిలో ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టికి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, శ్రీ షంషీర్ బేగ్ రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరినట్టు కూడా ప్రకటించారు.

నల్గొండ డి. సి. సి. సభ్యుల రాజీనామా

నల్గొండ డి. సి. సి. సభ్యులు శ్రీయుతులు నిహెచ్. బ్రహ్మణాచారి, పందూరి లక్ష్మయ్య కాంగ్రెసు నుంచి రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరినట్టు ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలియజేశారు.

కాంగ్రెస్ నుంచి బహిష్కరణ

కాంగ్రెస్ లెజిస్లేటర్లు శ్రీయుతులు వి ఉమారెడ్డి, నిహెచ్. కాశయ్యలను పార్టి నుంచి బహిష్కరించినట్టు స్పీకర్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

24న జనతా పార్టి ఊరేగింపు

విజయవాడ, మార్చి 22— జనతాపార్టి నూతన ప్రభుత్వ ప్రధాని ఎన్నిక సందర్భంగా ఈనెల 24వ తేదీన కంచికచర్ల నుంచి జగ్గయ్యపేట వరకు ట్రాక్టర్లతో పూరేగింపు జరపడానికి రాష్ట్ర అగ్రికల్చరల్ ట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్ణయించినట్టు ఆరగైజింగ్ సెక్రటరీ శ్రీ గుడే వెంకటేశ్వరావు తెలియ జేశారు. ప్రజలు విరివిగా ఈ పూరేగింపులో పాల్గొన వలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

నూతన ప్రభుత్వానికి 'నిర్మాణాత్మక సహకారం'

—శ్రీమతి గాంధి వాగ్దానం

న్యూఢిల్లీ. మార్చి 22— కేంద్రంలో ఏర్పడనున్న నూతన ప్రభుత్వానికి శ్రీమతి ఇందిరా గాంధి తమ శుభాకాంక్షలు తెలిపారు. జాతి నిర్వహించవలసిన సమష్టి కర్తవ్యాల విషయంలో తాను తన కాంగ్రెస్ పార్టి "నిర్మాణాత్మకంగా సహకరించగలము" అని ఆమె అన్నారు.

ప్రధాని పదవికి రాజీనామా సమర్పించిన కొన్నిగంటలఅనంతరం ప్రకటనచేస్తూ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ, "ప్రజల సమష్టి తీర్పును గౌరవించి తీరాలి" అని ఆమె అన్నారు.

". మ. నా సహోదరులు ప్రజల తీర్పును నిర్ద్వంద్వంగా. వినయభావంతో అంగీకరిస్తున్నాము" అని ఆమె అన్నారు.

భారతదేశపు సెక్యులర్, సోషలిస్టు, ప్రజాస్వామిక పునాదులు పటిష్టం కాగలవని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు

శ్రీమతి గాంధి ప్రకటన పూర్తి పాఠ ఈ విధంగా వున్నది :

"ప్రజల సమష్టి తీర్పును గౌరవించి తీరాలి నేను, నాసహచరులు నిర్ద్వంద్వంగా పవినయంగా ఆ తీర్పును అంగీకరిస్తున్నాం.

"ప్రజాస్వామ్య విధానానికి మనం ప్రగాఢంగా విశ్వాసులమై వున్నాము. ఆ విధానంలో ఎన్నికలు ఒక భాగం. మన దేశాన్ని పటిష్టం చేయడం. మన ప్రజలకు మెరుగైన జీవనాన్ని సమకూర్చడంకన్న ఎన్నికలలో గెలుపు ఓటములు ముఖ్యంకావని నేను ఎప్పుడూ చెబుతూనే వున్నాను. అదే నా విశ్వాసం.

"ఏర్పడబోతున్న నూతన ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. భారత దేశపు సెక్యులర్ ప్రజాస్వామ్య పునాదులు పటిష్టం కాగలవని ఆశిస్తున్నాను జాతి నిర్వహించవలసిన కర్తవ్యాల విషయంలో నిర్మాణాత్మకంగా సహకరించడానికి కాంగ్రెసు పార్టీ, నేను సంసిద్ధంగా వున్నాము.

"మహత్తరమైన మనదేశం గురించి మనం గర్విస్తున్నాం. ప్రధానిగా మీమంచి సెలవు తీసుకొంటూ ఇన్ని సంవత్సరాలుగా నా పై విశ్వాసం చూపిన సహకరించిన నా సహచరులకు నా పార్టికి, కోట్లాది శ్రీ పురుషులకు నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

"ప్రజలలో ప్రతి వర్గం పట్ల నాకు గల ప్రేమ, వారి సంక్షేమంపట్ల నా ఆసక్తి యథాతథంగా వుంటాయి. నాశక్తి మేరకు ప్రజలకు సేవ చేయాలనేదే బాల్యం నుంచి కూడా నా ఆశయంగా వుంటూ వచ్చింది. ఆ కృషి నేను కొనసాగిస్తాను.

"ఇప్పుడూ, మరెప్పటికీ మీకు నా శుభాకాంక్షలు."

ఎ. కె. గోపాలన్ మృతిపట్ల జె. పి. ప్రభృతుల సంతాపం

పాట్నా, మార్చి 22— శ్రీ ఎ. కె. గోపాలన్ మరణ వార్త దిగ్భ్రాంతికి కలిగించిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ పేర్కొన్నారు. శ్రీ గోపాలన్ మృతిలో జాతి ప్రజల కోసం, ముఖ్యంగా అణగార్చబడిన ప్రజల ప్రయోజనాలకోసం పోరాడిన ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని శ్రీ జయప్రకాశ్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ గోపాలన్ మృతిపట్ల శ్రీ జయప్రకాశ్ తన తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చారు. శ్రీ గోపాలన్ కుటుంబానికి, అశేష మిత్రులకు అభినందనలకు, తన సానుభూతిని ఆయన ప్రకటించారు.

జగ్‌జీవన్‌రామ్ సంతాపం

న్యూఢిల్లి, మార్చి 22— మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మృతితో దేశం ఒక "మహోన్నత స్వాతంత్ర్య యోధుని" కోల్పోయిందని ప్రజాస్వామ్య కాంగ్రెస్ చైర్మన్ శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

శ్రీ గోపాలన్ మొత్తం దేశంలో సాంఘిక ఆర్థిక పరిణామాలను సాధించడానికి గణనీయమైన కృషి సల్పారని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు. ఆయన మృతివల్ల ఒక్క మార్క్సిస్టు పార్టికేకాక దేశం మొత్తానికే తీరని లోటు వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు.

###

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

ఛాయాగ్రహణ కళ: క్రమానుగత పరిణామాలు



"చదరంగపు ఆటగాళ్లు" ఇది 1839లో ప్రపంచంలో తీసిన మొదటి ఛాయా చిత్రం. రెండవది 1900లో స్వామి వివేకానంద షిల్లాంగ్‌లో సరదాగా తీయించుకున్న ఫొటో

మన దైనందిన జీవితంలో "ఫొటోలు" ఒక భాగమైపోయాయనడం అతిశయోక్తికాదు. 'ఫొటో లాగాడు" అని కోస్తా ఆంధ్రుడు అంటే, "తస్వీర్ గుంజిన్రు" అని తెలంగాణా తమ్ముడు అంటాడు. "ఫొటో దొత్తారవి" రాయలసీమవాసి అంటాడు. ఏదైనా ఒకటే–ఫొటోతీయడం.

ఫొటోగ్రఫీని స్థూలంగా నాలుగు భాగాలుగా విభజించవచ్చు. 1) వినోదానికి, వుపయోగానికి స్టూడియోలలోతీసే ఫొటోలు 2) సౌందర్య దృష్టితో ఔత్సాహికులచే తీయబడేవి 3) వైజ్ఞానిక రంగంలో వుపకరించేవి 4) చలనచిత్ర రంగానికి సంబంధించినవి.

ఇప్పుడు మనం మాట్లాడుకునేది సర్వే సర్వత్రా మనకు కనిపించేవ్యాపారికమైన ఫొటో స్టూడియో గురించి. పెళ్ళిళ్ల, పేరంటాలు, నన్మానాలు, సమావేశాలు, ఊరేగింపులు, ఉత్సవాలు, లాంటిమధుర ఘట్టాలను ఫొటోల"రూపంలో చిరస్థాయిగా విత్పుకోవాలని అందరూవుబలాటపడతారు. ఆఫీసరు బదిలీ అయినా, పదవీ విరమణ చేసినా కాస్తంత వూపిరి పీల్చుకున్న కార్యాలయ సిబ్బంది ఒక"గ్రూప్ ఫొటో"ఏర్పాటు చేసే అనవాయితీ వుంది. ప్రతిపుట్టిన రోజుకు ఒక కార్డుసైజు ఫొటోదిగి వరసగా ఆల్బమ్‌లో అంటించుకునే అలవాటుకొందరికి. కాలేజి వదిలినా, క్లాసుమారినా"గుంపు ఫొటో"దిగడం సంప్రదాయమే; ఇవిగాక తిరునక్షత్రం మొక్కులు



"ట్రిక్ ఫొటో"

ఫొటో తీయించుకోవాల్సిన సందర్భాలు అనేకం. పరీక్షలకు వెళ్ళాలన్నా, విద్యోగం కావాలంటే పేరుచెప్పించుకోవాలన్నా, రైల్లో సీజన్ టిక్కెట్టు కొనుక్కోవాలన్నా, బ్యాంకిలో అప్పు కావాలన్నా, పింఛనుకి దరఖాస్తు పెట్టాలన్నా, పెళ్ళి చూపులకోసమైనా యివి కావాలి. ఇంకా విదేశాలకు వెళ్ళాల్సివచ్చినా, కథలపోటీలో కన్సోలేషన్ బహుమతి వచ్చినా పాస్ పోర్టు సైజు ఫొటో తప్పనిసరి. పరీక్ష రోజుల్లో విద్యార్థిపీ విద్యార్థులతో ఫొటో స్టుడియోలు నిండి వుంటాయి.

ట్రిక్ ఫొటోగ్రఫీ

ఇది తమాషాగా ఫోటోలు దిగడం కాజ మహల్ వీడలో మనం వున్నట్టు డబుల్ ఫోజులో. ఇలా చిత్ర విచిత్రంగా తయారు చేసి యిస్తారు స్టుడియోల్లో. ఒకే ముఖాన్ని నాలుగు మూలల నుంచి ప్రదర్శించడం లాంటివి కూడా చేసి యిస్తారు. ఇంకా ఒక ప్రఖ్యాత సినిమాతార ప్రక్కన కూర్చువున్నట్లు, చిత్రనాయకునితో మాట్లాడుతున్నట్టు వీడు చేసి యివ్వగలడు. ఇవి కాక మరికొన్ని పదుపాయాలు కూడా వుంటాయి. మీరు నటులు అయినా కాకపోయినా బాధ లేదు. పరదా వుంటే శ్రీకృష్ణుడిలా, రాజులవేషం వేసుకుని ఫోటో దిగవచ్చు. ఇంకా మాయలపకీరు, దేవదాసు, గిరీశంలా కూడా మేకప్ చేసుకోవచ్చు. ఈ వేషాలు వగైరాలను స్టూడియో వారే ఏర్పాటుచేస్తారు. అయితే దానికి అదనంగా బిల్లింగవలసి వుంటుంది. కలర్ ఫోటోగ్రఫీ ఖరీదు అధికం అవడంవల్ల, వాటిని ప్రోసెసింగ్ చేసే పదుపాయాలు అన్ని చోట్ల లేనందున, స్టూడియోవాళ్ళు సూక్ష్మంలో మోక్షం కనిపెట్టారు. నలుపు తెలుపు చిత్రానికి వీరే నీటి రంగుల్ని కుంచెతో జాగ్రత్తగా వేస్తారు. ఇవి సహజ వర్ణాలంత విందుగా లేకపోయినా కొంత సంతృప్తిగానే కనిపిస్తాయి.

లోగడ విశ్వ విద్యాలయాలలో స్నాతకోత్సవాల సందర్భంలో ప్రతి పట్టభద్రుడు స్నాతకోత్సవ దుస్తుల్లో తప్పనిసరిగా ఫొటో తీయించుకునేవాడు. నల్లటి గౌను, ఛాంబిస్ లాంటి టోపీ. చేతిలో కాగితపుచుట్ట, బాలా మంది యిళ్ళల్లో గోడలకు వేలాడుతూ కనిపించే ఫొటోనే ఇది! అయితే, మన రాష్ట్రంలో లోగడ విశాఖపట్నంలో ఆయా రోజుల్లో ఈ పండితి వుండేది. ఇప్పుడు ఆ సంప్రదాయం అంతరించిపోయింది. అప్పట్లో విశాఖలోని కొన్ని స్టూడియోల్లో ఆ దుస్తులు వగైరా అద్దెకు ఇచ్చేవారు. ఫోటో తీయించుకుని వస్తే తర్వాత సురక్షితంగా ఫొటోని పోస్టుద్వారా అందజేసేవారు. అలా ఫొటోలు తీసి పోస్టులో పంపే పదుపాయం బాలాచోట్ల వుండేది. ముఖ్యంగా యాత్రా స్థలాలలో ఈ యేర్పాటు వుండి. అగ్రాలో తాజ్ ముందు మనం ఫొటో తీయించుకుంటే అది ఇంటికే వస్తుంది. అగ్రశ్రేణి సినిమా నాయకుల బంగాళా దగ్గర కెమెరాతో ఒక ఫొటోగ్రాఫర్ సిద్ధంగా వుంటాడు. అసంఖ్యాకంగా వచ్చే అభిమానులకు ఫొటోగ్రాఫరను వెదికే శ్రమ వుండదు.

స్పాట్ ఫొటో సెంటర్స్

పారిశ్రామిక ప్రదర్శనలు, తిరునాళ్ళు, ఉత్సవాలు జరిగేటప్పుడు ఈ "సెంటర్స్"సు నెలకొల్పుతాడు. చిన్న వందిరి క్రింద ఈ స్టూడియోను అమరుస్తాడు. మనం అక్కడ మిత్రులతో ఫొటోదిగి అలాఒక్క"రౌండ్" కొట్టగానే మన ఫొటోని మనకు ఇస్తాడు. ఇది బాలామందిని ఆకర్షిస్తుంది. మంచి వ్యాపారం చేసుకుంటాడు. ఈ రోజులలో విదేశాలలో "ఇన్‌స్టెంట్ ఫొటోగ్రాఫ్స్" విరివిగా వున్నాయి. ఐదవ తూచేయంత్రం లోపలి నాణెం వేసి, ఫోజు యివ్వగానే అది మన ఫొటోను అందజేస్తుంది. ఇంకా ఇది మన దేశంలోకి విరివిగా రాలేదు.

ఫొటో స్టాంపులు

స్నేహితులకు, అభిమానులకు పంపుకోవడానికి, లేఖలపై అందంగా అతికించడానికి అమువుగా, పోస్టల్‌స్టాంపు సైజులో వీటిని తయారుచేస్తారు. అయితే యివి చేసే సంస్థలు తొంబయి. కలకత్తాలలో దొక్కువగా వున్నాయి. ఒక ఫొటో కాపీ పంపితే వాడు యెన్ని కావాలంటే అన్ని చేసి పంపుతాడు. తెలుపు నలుపుల్లో, గేవా కలర్‌లో కూడా చేసియిస్తాడు.

స్టూడియోల సంఖ్యా వివరాలు

ఆంధ్రప్రదేశ్‌లో 1500 స్టూడియోలు వున్నాయి. దక్షిణ భారతంలో వీటి సంఖ్య 6200 కాగా, యావద్భారతంలో 16 500 దాకా వున్నాయి. ఈ వృత్తిపై జీవిస్తున్న వారు దక్షిణ భారతంలో 66 000 మంది. దేశం మొత్తంమీద అయిదు లక్షలమంది వుండవచ్చునని అంచనా. ఆంధ్రప్రదేశ్‌లో సాలీనా ఎనుకోట్ల రూపాయల వ్యాపారం ఈ స్టూడియోలవల్ల జరుగుతుంది. దేశం మొత్తంమీద 60 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. ఈ వృత్తిపై జీవించేవారికి రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో సంఘాలున్నాయి. ఎస్ ఐ.పి.ఎ.టి.ఎ. (సౌత్ ఇండియన్ ఫోటోగ్రాఫిక్ ఎలైడ్ ట్రేడర్స్ ఎసోసియేషన్) డబ్ల్యు ఐ.పి.ఎ.టి.ఎ. (వెస్ట్ ఇండియన్ ఫొటోగ్రాఫిక్ ఎసోసియేషన్) అనేవి ప్రసిద్ధికెక్కినవి, అందరికీ కాకపోయినా చాలా మందికి ఇందులో సభ్యత్వం వుంది.

ఫొటో–పుట్టుపూర్వోత్తరాలు

15 వ శతాబ్దిలో కాగితంపై చిత్రాలను చిత్రించడం ప్రవేశపెట్టబడింది. తర్వాత శతాబ్దాలలో రాజులు తమ చిత్రాలను యథాతథంగా ప్రఖ్యాత చిత్రకారుల చేత గీయించుకుని భద్రపరచుకొనేవారు, అక్బర్ నామా, బాబర్‌నామా ప్రాతప్రతులలో ఇలాంటి చిత్రాలు కనిపిస్తాయి. 1519 లో లియనార్డో దావిన్సీ ఫోటోగ్రఫీని గురించి, కెమేరా గురించి కొంతవరకు వూహించాడు. 1826లో నీస్ పోరే విప్సీ అనే ఫ్రెంచి దేశీయుడు ఈ రంగంలో కొంత వరకు విజయాన్ని సాధించాడు. విలియమ్ హెన్రీ పాక్సుటాల్ బాట్ 1839లో మొట్టమొదటిఫొటోగ్రాఫ్‌ను సృష్టించినట్టు దాఖలా వుంది. 1839 ముందు ఫొటో లేవి వున్నట్టు కనిపించవు. 1884లో జార్జి ఈస్ట్‌మన్ కలర్ ఫొటో ఫిల్మును తయారుచేశాడు. అదే మనంవినే ఈస్ట్‌మన్ కలర్ అనేది. దక్షిణ భారతంలో మొట్టమొదటి ఫొటో స్టూడియో "వామన్ బ్రదర్స్" పేరిట మద్రాసులో స్థాపింపబడింది.

ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదట ఫొటోగ్రఫీని పరిచయంచేసిన వారు విజయనగరం మహారాజా ఫొటోగ్రఫీ 1870 లో మన రాష్ట్రానికి వచ్చింది. తర్వాత బొబ్బిలి, పిఠాపురం రాజస్థానాలకు పరిచయమైంది. పురిపేటతోపాటు ఫొటోలు దిగడంకూడా ఆనాటి పరదా అయింది రాజులకు.

ఫొటోలు తీయించుకునేవారి మనస్తత్వం

తమ ఫొటో అందంగా వుండాలనేది మొదటి కోరిక. రెండవది వీలైనంత త్వరలో ఫొటో కాపీ ఇచ్చెయ్యాలనేది. ఫొటో దిగకుండా పది సంవత్సరాలైనా గడవగలదు. కాని ఫొటో తీయించుకున్నాక మరుక్షణంలో ఇస్తే బాగుండుననుకుంటాడు. ఫోటోలు తీయించుకుని మళ్ళీ వాటికోసం రాని బాకాదార్లుకూడా వుంటారట. అందువల్ల పరిచయంలేని వ్యక్తులవద్ద పగానికి పైగా అడ్వాన్స్ పుచ్చుకోండి ఫొటో తియ్యండి.

ఫొటోలు–సైజులు

పాస్‌పోర్టు సైజు, కార్డుసైజు, క్యాబినెట్ సైజు, ఫుల్ సైజు, ఇంకా 10 × 12 సైజు ఇవి స్టుడియోలలో ఎన్‌లార్జిచేసే సైజులు. ధరలు కొంతవరకు అచ్చరంగానే వుంటాయి. అయినా బేరాలకు అస్కారం లేకపోలేదు. గ్రూప్ ఫొటోలకు ధరలు ప్రత్యేకంగా వుంటాయి.

స్టుడియో వారి ఇతర వ్యాపకాలు

ఫొటోలు తీయడం మాత్రమేకాదు. ఔత్సాహికులు తీసే ఫిల్మ్ రీళ్ళను డెవలప్ చేయడం, ఎన్‌లార్జిమెంట్లు, రీప్రింట్లు, కెమెరాల అమ్మకం వీరు చేస్తుంటారు. ఇంకా సినిమా స్లైడ్స్ (పాజిటివ్ స్ట్రిప్స్) కూడా వీరు చేసి ఇస్తారు. పెళ్ళిళ్ళకు, పదిలకు వీరు కెమేరాతో మనం కోరిన చోటికి వచ్చి ఫొటోలు తీస్తారు. ఫొటో స్టూడియోలు పట్టణాల్లో యువకులకు కూడలి కేంద్రాలు.

ఫొటో స్టూడియోల్లో వుండే ఫొటోగ్రాఫరు చాలా ఓర్పు, నేర్పు కలవాడై వుండాలి లేకుంటే రాణించడం కష్టం. పెద్దల్ని, పిల్లల్ని లాలించి, వారి ముఖాలను అందంగా కాగితంపైకి ఎక్కిస్తాడు. కాను నవ్వుతూ, వారిని నవ్విస్తూ, "రెడీ...రెడీ...కాస్తనవ్వండి...కొద్దిగా.. యస్, వన్ టూ...క్లిక్' తృప్తిగా వూపిరి పీల్చుకుంటాడు. మనకు శాశ్వతత్వాన్ని ప్రసాదించే మన ప్రతిరూపాలకు ప్రాణవాత ఫొటోగ్రాఫర్.

స్టుడియోల స్థితిగతులు

ఫొటో ఖరీదులో దాదాపు 50 శాతం ముడిసరుకులకు ఖర్చు అవుతుంది. ఇది కాక నిర్వహణ వ్యయం వుంటుంది. ఇటీవల స్టుడియో వ్యాపారంపై వ్యాపార సుంకం విధించరాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కనుక ప్రస్తుతం వీరికి ఆ బెడద లేదు. స్టుడియో వ్యాపారంలో దండగ రావడమంటూ వుండదు. మంచి సెంటర్‌లో వుండడం అవసరం. దానికి తోడు ఫొటోగ్రాఫర్ పనితనం, ముఖారవిందం కూడా కొంత వ్యాపారాన్ని సమకూర్చిపెడతాయి. ఈ వ్యాపారానికి కూడా సీజన్ వుంది. డిసెంబర్ నెలనుంచి మే నెలదాకా మంచి సీజన్.

ఉత్తుత్తి ఫొటోలు

పెళ్ళిళ్ళప్పుడు ఫొటోలకోసం పిల్లలు తెగఏడ్చేస్తారు. వాళ్ళ ఏడ్పులు అరికట్టడానికి ఫిల్మ్‌లేని కెమేరాలో ఫొటోలు తీస్తాడు ఫొటోగ్రాఫర్; దానికే ఎంతో సంతృప్తి చెందుతాడు పసివాళ్ళు.

ఫొటోగ్రఫీ–కొన్ని ఆసక్తికరమైన అంశాలు.

ఫొటోగ్రఫీ వచ్చిన ప్రారంభ దశలో బొమ్మను రికార్డుచేయడానికి గంట సమయం ఎట్టేది. ఇప్పుడు సెకండులో పదివేల వంతు సమయంలో తీయగల కెమేరాలు వచ్చాయి.

ప్రపంచంలో కెల్లా అతి చిన్న కెమేరా "అప్టిమా 1035" అనే జర్మను కెమేరా. అత్యాధునికమైన దీని సైజు 6 మిల్లీ మీటర్లు × 6.9 సెంటి మీటర్లు × 10.4 సెంటి మీటర్లు.

జర్మనీలో 430 లక్షల ఫొటోగ్రాఫర్లు వున్నారట. ప్రతి సెకండు కాలంలోను 62 ఫిల్మ్‌లు ఎక్స్‌పోజు అవుతున్నాయట.

ప్రఖ్యాత రూప దాయాచిత్రకారుడు యూసఫ్‌కార్షు ఇప్పటికి 19,000 మంది మహామహుల ఫొటోలు తీశాడు. కార్షు తీసిన చర్చిల్ ఫొటోను ఏడుదేశాల వాడు పోస్టల్ స్టాంపుగా ప్రచురించుకున్నాడు.

1950 సంవత్సరంలో కార్షుతీసిన పోప్ ఫొటో 260 లక్షలు కాపీలు అమ్ముడై ప్రపంచ రికార్డును స్థాపించింది.

మన దేశంలో సగటున ప్రతి 5 వేల మందికి ఒక కెమేరా వున్నట్టు అంచనా.

ఫొటోను మొట్టమొదట ప్రచురించిన తెలుగు పత్రిక భారత.

[ఈ వ్యాసరచనలో సహకరించిన మిత్రుడు శ్రీ రాదామనోహరన్‌కు శ్రీ వి. సత్యనారాయణ (బాలాజీ స్టుడియో, తిరుపతి)గార్కి, శ్రీ పుట్టా జగన్నాథరావు (విజయవాడ)గార్కి, తెనాలిలో శ్రీ వెంకటేశ్వర చిత్ర, వాణీ స్టూడియో యజమానులకు ఇంకా అనేక ప్రాంతాల్లోని స్టూడియోల వారికి నా ధన్యవాదాలు —రచయిత.]

శ్రీ రమణ

బాబ్బు. అయ్యప్ప దేవుని దర్శించబోయే వారు నిండు నీలాలతో ఫొటో దిగడం పరిపాటి. నాయకులతో కరచాలనం చేస్తూ, సినిమా హీరోలతో (థాంక్స్ దారికితే) ఫొటో తీయించుకోడానికి జాపత్రయ పడేవాళ్ళు కోకొల్లలు. సమ్మకం కుదరడానికి జ్యోతిష్యం చెప్పే కొండ కోయరాజు తమ ఏ.ఎమ్. జి. ఆర్. పరసనో, ఎన్. టి. ఆర్ వక్కనో దిగిన ఫొటో చూపిస్తాడు మనకు. దాంతో మనకు కోయదొరపై గురి కుదురుతుంది. పిక్‌నిక్‌లు అంటే కెమేరాల క్లిక్–క్లిక్‌లే గదా! అందరూ దిగుతారు ఫొటోలు. అయితే, కొందరివి ఫొటోజెనిక్ ఫేసులు అయివుంటవి. కొందరివి కాదు.

ఫొటో స్టుడియోల స్వరూప స్వభావాలు

స్టుడియో ముఖద్వారంలో పెద్దసైజు ఫొటోలు చట్రాల్లో అందంగా బిగించబడి ఆ స్టూడియో వారి పనితనాన్ని ప్రదర్శిస్తూ వుంటాయి. వీటిలో అధిక భాగం సినిమా తారల చిత్రాలే వుంటాయి. ఫొటోతీయించుకోవడానికి వెళ్ళేవారికి, వెళ్ళగానే ఫోటోలు గల రెండుమూడు ఆల్బమ్స్ చూపుతాడు. అందులో మంచి సైజుని, ఫోజుని మనం ఎంపిక చేసుకోవచ్చు. సాధారణంగా ఫొటో తీసేందుకు ఒక సెట్ వుంటుంది. పెద్ద స్టుడియోల్లో రెండు, మూడు సెట్లు కూడా వుంటాయి. సెట్ వెనకాల ప్రకృతి దృశ్యం తెర అందంగా వుంటుంది. పైభాగంలో ఫోకస్‌లైట్లు అమర్చబడివుంటాయి. ఇవికాక మరికొన్ని ప్రత్యేక యేర్పాట్లు వుంటాయి. అట్టతో చేయబడిన స్కూటరు, కార్లు లాంటివికూడా వుంటాయి. పరదా పడిన వారికి స్కూటర్‌పై వెడుతున్నట్టు (పెలియన్‌పై శ్రీమతివికూడా కూర్చోబెట్టుకోవచ్చు) కారుడ్రైవ్ చేస్తున్నట్టు. తండ్రిమాసులో విహరిస్తున్నట్టుకూడా ఫొటోలు తీస్తాడు. వీటికి అదనంగా వసూలు చేస్తాడు. ఇవి కాక పసిపాపలు పూగే కొయ్యగుర్రం, చిన్నసైకిలు లాంటివికూడా సప్లయిచేస్తాడు. మంచి ఫోజులో దిగాలనుకునే పరదారాయళ్ళకోసం–కోట్లు, జెర్కిన్లు, నల్లకళ్ళద్దాలు, చేతి గడియారాలు, పూలబొకేలు, నెక్‌టైలు, జరీ కండువాలు సిద్ధంగా వుంచుతాడు. అడవారికి కావలసిన సమస్త భరణాలు(గిల్టువి)కూడా వుంటాయి. ఇంకా రేడియో క్యాబినెట్, కనెక్షనులేని టెలిఫోను, అలారమ్ టైంపీసు, రకరకాల ఫ్లవర్ వాజ్‌లు ప్రతి స్టుడియోలోను వుంటాయి. అద్దం, దువ్వెన లాంటి అలంకార సామగ్రి కూడా వీరే సప్లయి చేయక తప్పదు.

పాస్‌పోర్టు ఫొటోలు

పరదాకి కాకుండా అవసరానికి మాత్రమే

"కారులో షికారు"

చంద్రలోకంలో విహరిస్తున్నట్టు, స్కూటర్‌పై షికారు వెడుతున్నట్టు ఫోటోలు తీయించుకోవాలని కొందరికి మోజు.

అమెరికా అణ్వస్త్ర నిర్మాణ రహస్యాన్ని సంగ్రహించిన రష్యన్ గూఢచారులు

1944 వ సంవత్సరం జనవరి తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం రెండు గంటల సమయం.

న్యూయార్క్ మహానగరంలో "ఈస్ట్ సైడ్" ప్రాంతం అంతా వచ్చేపోయే జనంతో, కార్ల రద్దీతో హడావుడిగా వుంది. ఆ ప్రాంతంలోనే ఒక మూల ఎలక్ట్రిక్ స్తంభానికి ఆనుకొని వున్న ఒక వ్యక్తి ఎవరికోసమో వెదుకుతూన్నాడు

ఆ వ్యక్తికి సుమారు నలభై ఏళ్ళు వుంటాయి. లావుగా పొట్టగా, సాధారణమైన దుస్తులలోవున్న అతనిని గురించి ఎవ్వరూ అంతగా పట్టించుకోవడం లేదు.

ఆ వ్యక్తి చేతులలో ఒక జత రబ్బరు గ్లోవ్స్, పచ్చబట్టవున్న ఒక మందమైన పుస్తకం వున్నాయి అతనికి తాను కలుసుకోబోతున్న వ్యక్తి ఎలా వుంటాడో కూడా తెలియదు. తనను కలుసుకోబోయే వ్యక్తి చేతిలో ఒక క్రొత్త టెన్నిస్ బాల్ వుంటుంది అదొక్కటే కొండగుర్తు ఇతనిని కలుసుకోబోయే వ్యక్తికి కూడా ఇతనిని గురించి తెలియదు. అతడు తనను గుర్తుపట్టడానికి వీలుగా ఇతడి చేతిలో గ్లోవ్స్, పచ్చరంగు వున్న పుస్తకం పట్టుకొని వున్నాడు సుమారు ఒక అరగంట గడిచిపోయింది

లావుపాటి వ్యక్తికి, దూరాన ఒక పొడుగాటి వ్యక్తి చేతిలో టెన్నిస్‌బాల్ వుంచుకొని నడిచి రావడం కనిపించింది. వెంటనే తనూ సద్దుకొని బలబడ్డాడు.

ఆ వ్యక్తికి ముప్పై ఏళ్ళు మించి వుండవు. పొడుగ్గా, సన్నగా, మంచి దుస్తులతో హుందాగా కనిపిస్తున్నాడు. కళ్ళకు దళసరి కళ్ళద్దాలు వున్నాయి.

ఇద్దరూ సంకేతాల ద్వారా ఒకరినొకరు గుర్తుపట్టారు. చిన్నగా నవ్వుతూ చిరకాల మిత్రులు కలుసుకొన్నట్టుగా కళ్ళతో పలకరించుకున్నారు. అక్కడి నుంచి ఇద్దరూ ఒక టాక్సీలో బయలుదేరి జన సమ్మర్దం

శ్రీ ముద్దా రమేష్

అంతగా లేని ఒక రెస్టారెంటుకి చేరుకొన్నారు. లోపల మూలగా వున్న ఒక టేబిలి దగ్గర కూర్చుని నెమ్మదిగా తాము కలుసుకున్న పని గురించి చర్చించుకోసాగారు.

ఆ క్షణంలో వారిద్దరూ దేనిని గురించి మాట్లాడుకుంటున్నారో, అదే కనుక అమెరికా ప్రభుత్వానికి తెలిసివుంటే, వారిద్దరూ ఆ క్షణంలోనే పోలీసుల విస్టల్ గుళ్ళకు బలై పోయి వుండేవారు.

వారిద్దరూ కలసి అమెరికా దేశానికి తలపెడుతున్న ద్రోహం అటువంటిది. వారిద్దరూ రష్యా గూఢచారులు!

ఆ లావుపాటి వ్యక్తి పేరు హేరీగోల్డ్. అతని నివాసంఫిలడెల్ఫియా. అతడు"పెన్సిల్వేనియాపురకంపెనీలో"కెమిస్టుగాఉద్యోగం చేస్తున్నాడు. కేవలం కెమిస్టుఅన్న పేరే కాని అతని ఉద్యోగపుల్ల నిగూఢంగా ఆకంపెనీ రహస్యాలను తెలుసుకోవడమే. రష్యా గూఢచారిగా అంతకు ముందు ఎదేళ్ళనుంచి అతను ఎన్నో ముఖ్యమైన రహస్యాలను మాస్కోకు చేరవేశాడు రష్యాకు నమ్మినబంటు అతను.

టెన్నిస్ బాల్ పట్టుకువచ్చిన వ్యక్తి డాక్టరు క్లాస్‌ఫస్; జర్మనీలో పుట్టి లండన్‌లో పెరిగిన కారణంగా అతడు బ్రిటిష్ పౌరస్వత్వం పొందాడు. అతడు "మన్‌హాటన్ ఇంజనీరింగ్ డిస్ట్రిక్ట్"లో ఫిజిషియన్‌గా పనిచేసేవాడు.

ఆ కంపెనీ మరొకటేదో కాదు. అది అమెరికా ప్రభుత్వం అణుశక్తిలో ప్రపంచాధిక్యతను పొందాలని నిరంతరం రహస్య పరిశోధనలు సాగిస్తున్న "అటామిక్ బాంబ్ ప్రాజెక్ట్"కు వున్న రహస్యమైన పేరు.

డాక్టర్ ఫస్ ఆ కంపెనీలో పని చేస్తున్నాడు కనుకనే అతనూ ఒక గూఢచారి అయ్యాడు. అలా గూఢచారిగా వుంటూ, అక్కడ అణుబాంబు పరిశోధన ఎంతవరకు వచ్చిందో, వాటి వివరాలేమిటో, అణుబాంబును తయారుచేసే విధానమెటువంటిదో అన్నీ రహస్యంగా చేరవేస్తున్నాడు.

అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్నది యుద్ధంలో ఎవరికి వారే తమ ప్రాబల్యాన్ని, ఆధిక్యతను చూపెట్టాలని శత విధాల ప్రయత్నిస్తున్నారు.

అమెరికాకు అన్ని విధాలా పోటీకి నిలిచిన, అణుశక్తిని ఉపయోగించడంలో రష్యా అమెరికా కంటె చాలా వెనుకబడి వుంది.

అప్పుడే అమెరికా అణుబాంబులనుకూడా పెద్దఎత్తున తయారు చేస్తున్నదనీ అతి త్వరలోనే జపాన్, రష్యా దేశాలమీద ప్రయోగించడానికి పన్నాగాలు పన్నుతున్న దనికూడా చాలా దేశాలకు వార్తలు వ్యాపించాయి.

అందుకే రష్యాకు ఆ ఆందోళన.

ఎలాగైనా ఆ అణుబాంబు రహస్యాలను తెలుసుకొని, తాము కూడా వాటిని తయారుచేసి అమెరికాకు పోటీగా నిలవాలని రష్యా తాపత్రయం.

ఆ ప్రయత్నాన్ని సవరీకృతం చేస్తున్న వ్యక్తి డాక్టర్ క్లాస్ ఫస్.

రెస్టారెంట్‌లో ఆ ఇద్దరూ అలా ఒక అరగంటసేపు మాట్లాడుకుంటూ గడిపారు.

చివరకు డాక్టరు క్లాస్ ఫస్ హేరీ గోల్డ్ వద్ద సెలవు పుచ్చుకొని వెళ్ళిపోయాడు. వెళ్తూ వెళ్తూ తన చేతిలోని అగ్గిపెట్టెను టేబిల్‌మీదే వదిలివెళ్ళాడు.

హేరీగోల్డ్ అక్కడే పరికొంతసేపు కూర్చొని, హాయిగా సిగరెట్ వెలిగించుకొని, అగ్గిపెట్టె టేబుల్‌మీద వేసికొని, బిల్లు చెల్లించి బయటకు వచ్చేశాడు.

చూసేవారికి ఎవరికైనా వారిద్దరి చర్యలోనూ ఎలాంటి అనుమానం కనిపించక పోవచ్చు. కాని ఫస్ అందించిన ఆ అగ్గిపెట్టెలో వున్న రెండు పుల్లలలో అమెరికా ప్రభుత్వానికిచెందిన అనేకానేక రహస్యాలు, బాంబు వివరాలు మైక్రోఫిల్మ్ రూపంలో దాగి వున్నాయి

ఆ మైక్రోఫిల్మ్‌లను రష్యాకు రహస్యంగా అందజేయడమే హేరీగోల్డ్ పని.

అనాడు వారిద్దరికీ అయిన పరిచయం అలా అలా రోజులు గడిచేకొద్దీ మూడు పూవులు ఆరుకాయలుగా పరిణమించింది. జనవరి నెల నుంచి జూన్ నెల వరకు వారిద్దరూ అనేకపర్యాయాలు రహస్యంగా కలుసుకున్నారు అమెరికాలో కొత్తకొత్త తయారీపనులకు సంబంధించిన వివరాలు అన్ని వారి మూలంగా రష్యాకు చేరుతున్నాయి

ఒకవారి జూన్ నుంచిదవ తేదీన వాళ్ళిద్దరూ సాంబాపీకొని "కాస్టిల్ స్ట్రీట్ బ్రిడ్జ్" దగ్గర కలుసుకున్నారు

అమెరికా అణుబాంబులను ఉత్పత్తిచేసి శత్రు దేశాల మీద ప్రయోగించడానికి కనీసం మరొక సంవత్సరమైనా పడుతుందని, ఇప్పుడిప్పుడే అణుబాంబువల్ల ప్రమాదంలేదనీ ఏమీలేవని డాక్టరీ హేరీగోల్డుకు చెప్పాడు. తరిగి మూడు నెలల తరువాత కలుసుకుంటానని చెప్పి వెళ్ళిపోయాడు.

అనుకున్నట్లుగానే వాళ్ళిద్దరూ 1945 సెప్టెంబరు 19 న ముందుగా కలుసుకున్నారు అయితే, అప్పటికి డాక్టరీ ఫస్ అందనా పూర్తిగా తారుమారైంది ఎందుకంటే ఆ నాటికే అమెరికా ప్రభుత్వం అణుబాంబులను పెద్ద ఎత్తున తయారుచేయడమే కాక, రెండు బాంబులను జపానీయులపై హిరోషిమా మీద ప్రయోగించబడింది కూడా.

అయితే డాక్టరీ ఫస్ తన అందనాతప్పినందుకు కాదు రష్యాకు తప్పుడు సమా

(మిగతా III వ పేజీలో)

కడుపునొప్పి-వివిధ రకాలు

డాక్టర్ కె. హరీష్

కడుపునొప్పి తరువాత తరచుగా మనిషిని బాధించేవ్యాధి కడుపునొప్పి. మామూలుగా కనిపించే ఈ లక్షణం కృతిమించి శస్త్రచికిత్సకుదారితీయవచ్చు. ఒక్కొక్కసారి ప్రాణానికే ముప్పు తేవొచ్చు. తరచు ఐడి ఎగ్జిట్టడానికి కడుపు నొప్పిని సాకు చూపే పిల్లవాడి బాధ నిజమో, అబద్ధమో గుర్తించడం ఒకోసారి అసాధ్యమన్న వైద్యునికే కష్టమవుతుంది. కడుపునొప్పినిమామూలుగా కొట్టిపారేసి, అజీర్ణమని కొద్దిగా అమృదం పుచ్చుకుని మర్నాడు ఆపరేషన్ చేయించుకున్నవాళ్ళు చాలామంది కనిపిస్తారు. మొదటిసారి పుట్టింటి కెళ్ళే శ్రీమతిగారి బట్టల పెట్టెలా, రకరకాల అవయవాలు పదిలంగా అమర్చబడిన పెట్టెలాటిది కడుపు. ఈ అవయవాలలో దేనికి కొద్ది దుర్గతి కలిగినా, కనిపించే మొదటిలక్షణం కడుపు నొప్పి. ఆహారాన్ని అణు రూపంగా మార్చి శక్తిని రక్తానికి అందించే జీర్ణకోశం. మిగిలిన విస్పిని బయటకు పంపించే మల విసర్జన కేంద్రము, శరీరానికి వంటగదిలాటి లివరు, వడపోతతో రక్తాన్ని శుద్ధిచేసే మూత్రరూపంలో మలినాన్ని బయటకుపంపేమూత్రవిసర్జనమండలము, అడవారిలో అయితే పాపాయిపిదిలంగా పెంచి పోషించేగర్భకోశము ఇలాచాలాఅవయవాలను కుదించి కుట్టిన పంచిలాటి కడుపు. వీటిలో ఏ అవయవాన్నుంచి నొప్పి బయలుదేరుతుందో గ్రహించనప్పుడే సరయిన చికిత్స సాధ్యపడుతుంది. కడుపు నొప్పికి కొన్ని అతి చిన్న కారణాలున్నాయి వేళ తప్పిన భోజనం, మితిమీరిన ఆహారం, కారం, మసాలాలు తెరలుగా బాధించే ఈ నొప్పి సమయం గడిచినకొద్దీ ఎక్కువ అవుతూ వుంటుంది. ఈ నొప్పికి బాధతో మెలికలు తిరిగిపోతాడు మనిషి. నొప్పితోపాటు వాంతులు, చెమటపట్టడం, నాడి వేగంగా కొట్టుకోవడం, అస్థిమితత, మిగతా లక్షణాలు. ముడుచుకుని పడుకున్నా, చేతితో వొత్తిపెట్టినా కొంచెం నెమ్మదించినట్టుగా అనిపిస్తుంది. ఎట్టి పరిస్థితులలోనూ సొంత వైద్యం పనికిరాని నొప్పులు ఇవి.

ఈ నొప్పి మూత్రపిండాలనుంచి మొదలైనట్లయితే దొక్క నుంచి బయలుదేరి గజ్జలవైపు కరెంటుషాకులా ప్రయాణిస్తుంది. నలభై దాటిన స్థూలకాయులైన స్త్రీలలో, పిత్తాశయపు బాధలు ఎక్కువ వీటిలో నొప్పి పొట్ట పైభాగాన కుడివైపున మొదలవుతుంది. చాలామందికి తెలిసిన పేగు నొప్పి ఒకటి వుంది 'అపెండైటిస్' అనే ఈ తీవ్రమైన నొప్పి బొడ్డు నుంచి ప్రారంభమై జరిగి పొట్ట కుడివైపులో తట్టున స్థిరపడుతుంది. "పెప్టిక్ అల్సర్"లో నొప్పి పొట్టపై పగంలో మధ్యభాగాన మొదలవుతుంది. సాధారణంగా ఆహారం తిన్న వెంటనేగాని, అరుగుదల సమయంలోగాని మొదలవుతుంది ఈనొప్పి.

శస్త్ర చికిత్సతో తప్ప ప్రాణాలను రక్షించలేని ప్రమాదకరమైన కడుపు నొప్పులు కొన్ని

అన్నిరంగాలలో పురుషులకు దీటుగా నిలుస్తున్న చైనా స్త్రీలు

చైనా మనకు పొరుగు దేశమే అయినా అక్కడి విషయాలు మనకు సరిగా తెలియవు. రాజకీయాల మాట అలావుంచి. రాజకీయేతర రంగాలలో జరుగుతున్న అభివృద్ధిని పరికిస్తే, అక్కడి స్త్రీల స్థితిగతులేమిటో తెలుస్తాయి.

1948 లో చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి చైనాలో స్త్రీల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వారు సంప్రదాయపు సంకెళ్ళు త్రెంచుకొని పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణింప సాగారు. చైనాలో స్త్రీలు సంప్రదాయం పేరుతో గడవదాటకుండా, గృహనిర్బంధంలో గడపడం ఇప్పుడు మచ్చుకైనా కనిపించదు. దేశాభివృద్ధికై జరుగుతున్న యే కార్యక్రమంలోనైనా స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

వైవాహిక చట్టంలో మార్పు

చైనాలో స్త్రీల విషయంలో మొట్టమొదట వచ్చిన గొప్ప విప్లవాత్మకమైన మార్పు వైవాహిక చట్టంలో చూడవచ్చు. 1950 మే ఒకటవ తేదీన ఈ కొత్త వివాహ చట్టం అమలులోకి వచ్చింది. దీనివల్ల స్త్రీ పురుషుల సమానత్వం అన్ని విధాలా ఆచరణలోకి వచ్చింది. భార్య తన ఇష్టం వచ్చిన ఉద్యోగం చేయవచ్చు. భర్త ఆస్తికి కుమారుల ఆస్తికి స్త్రీ కూడా ఇప్పుడు వారసురాలే. పైగా లోగడవలె స్త్రీ పెళ్ళి కాగానే తన వ్యక్తిత్వాన్ని పోగొట్టుకునే విధంగా పేరుతోసహా అన్నీ మార్చుకో నక్కరలేదు.

ఎలాంటి నిబంధనలతో నిమిత్తం లేకుండా, ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు విడాకులు పొందే అవకాశం వుంది. పెళ్ళిచేసుకోవడం ఎంత సులభమో విడిపోవడం కూడా అంతే సులభం. కోర్టులచుట్టూ తిరగడం. స్టేట్మెంట్లు ఫీజు చెల్లింపులు యిత్యాదులేమీ అవసరం లేదు. మారుమూలనున్న కుగ్రామాలలోని స్త్రీలకు సైతం వారి కొత్త హక్కులను తెలియపరచి, వాటిని సద్వినియోగం చేయడానికి ప్రభుత్వం తోడ్పడుతున్నది.

పెళ్ళిళ్ళు, విడాకులు అన్నీ తప్పని సరిగా నమోదు చేయవలసిందే. స్థానిక రాజకీయ ప్రతినిధి ఆ వివాహాన్ని అంగీకరించవలసి వుంటుంది. ఈ పద్ధతివల్ల అందరిపైన రాజకీయంగా అదుపు పెట్టే అవకాశంతోపాటు, స్త్రీలకు సంప్రదాయ బాధ్యతల స్థానే కొత్త రాజకీయావకాశాలు విస్తారంగా లభించాయి. కొత్తచట్టంవల్ల స్త్రీ, పురుషుల సాంఘిక సంబంధాలలో మార్పులు వచ్చాయి, సమష్టి స్నేహం, వర్గ సంబంధం ప్రధానంగా వుండవలసిన అవసరం ఏర్పడింది. దేశాభివృద్ధికి అడ్డంకంకాని రీతిలో ప్రేమకలాపాలు వుండాలి. స్త్రీని విలాసవస్తువుగా, పురుషులను ఆకర్షించు అటబొమ్మగాచూసి, డబ్బు సంపాదించే పద్ధతికి పూర్తిగాస్వస్తి పలకడం జరిగింది. కమ్యూనిస్టు పరిపాలన ప్రారంభంలో కొన్నాళ్ళు స్త్రీ, పురుషులకు దుస్తులుకూడా రాగద్వేషాతీతంగా, "యూనిఫారం" గావుండాలని నిర్ణయించారు. కాని క్రమేణా ఆ తీవ్రత తగ్గి, మళ్ళీ రంగు, అలంకరణ కొంత మోతాదులో ప్రవేశపెట్టారు. అయితేదుస్తులమట్టిధరవరలు, బీరువాల తేడా కాని, ఇతరవర్గ వివక్షణ కాని తెలుసుకోవడానికి ఇప్పుడు అస్కారం లేకుండా చేశారు.

దేశప్రగతికి సంబంధించినంత వరకు, వ్యవసాయం పరిశ్రమలలో పురుషులతోపాటు స్త్రీలుకూడా సమానంగా బాధ్యులే. సమానమైన పనికి స్త్రీ—పురుష వివక్షణ లేకుండా వేతనాలు ఇస్తున్నారు.

ఇంటినిదిద్దే ఇల్లాలు

గృహానికి సంబంధించినంత వరకు స్త్రీలు ఇంటిని చక్కదిద్దడం తప్పలేదు. ఇరుగు, పొరుగుతో సహకరించమని, తన భర్త బాగా కృషిచేయడానికి ప్రోత్సాహం చేయడం, పరిశుభ్రత, వస్తువులను కొని తేవడం వంటి బాధ్యతలను అందరూ పంచుకోవలసి వుంటుంది. ఇక్కడ పనిచేసినందుకు జీతాలివ్వరు. అది నిత్య కృత్యాలలో భాగంగానే పరిగణిస్తారు. గ్రామాలలో ఈ "కమ్యూన్" జీవిత విధానం బాగా వ్యాపించి, చైనా అంతటా నిలదొక్కుకున్నది.

స్త్రీని భార్యగా, తల్లిగాకాక, ఒక వ్యక్తిగా పరిగణించి, ఆమె కృషికి తగిన వేతనం చెల్లిస్తారు. దీనివల్ల స్త్రీ వ్యక్తిత్వానికి గుర్తింపు లభించడమేకాక, ఆర్థిక స్వేచ్ఛ, అంతస్తు లభించాయి. కుటుంబంలో ఆమెకు సమాన హోదా వుంది.

గృహ సంబంధమైన నిత్యకృత్యాల భారం బాగా తగ్గడంతో, స్త్రీలకు ఇతర బాధ్యతలు ఎక్కువయ్యాయి. రాజకీయంగా తన అభిప్రాయాలు సక్రమంగా వున్నాయో లేదో గమనించడం, పిల్లలు పరిగా చదువుతున్నారో లేదో పరిశీలించడం ఆమె కర్తవ్యమైంది.

శ్రీమతి ఎన్. కోమల

సమకాలిక నారీలోకం

ఇవ్వాలని. పిల్లలను సక్రమంగా చదివించాలని, తాము కష్టించి అధ్యయనం చేయాలని స్త్రీలకు బోధించారు. అయితే చైనాలో జరిగిన విప్లవాత్మక ఉద్యమాలవల్ల గృహం పట్ల స్త్రీలకు కల బాధ్యతలుకూడామారాయి. చిన్న చిన్న దుకాణాలు పెట్టడం, టైలరింగ్, వగటిపూట నర్సరీలు, కిండర్‌గార్డెన్ పాఠశాలలు నిర్వహించడంవంటివి ప్రస్తుతం స్త్రీల బాధ్యతలయ్యాయి. వీటన్నిటినిమించి కమ్యూన్ జీవన విధానం ఆరంభం కావడంతో స్త్రీల దృక్పథం పూర్తిగా మారిపోయింది.

సామూహిక కృషి

స్త్రీలు ఎవరి ఇళ్ళలో వారు వంట చేయడం, భర్తకు, పిల్లలకే పరిమితమై గృహకృత్యాలు నిర్వహించడం పోయి గ్రామానికి అంతటికి ఒకేచోట వంటచేసే కమ్యూన్ పద్ధతులు ఏర్పరిచారు. ఇదే విధంగా నగరాలలో కూడా ఇందులో వంట మాత్రమే కాక, కుట్టుపని, దుస్తులు ఇస్త్రీ చేయడం వంటి పనులు కూడా సామూహికంగా జరుగుతాయి. ఇవన్నీ సమష్టి కృషి అయినందువల్ల ఆర్థికంగా కలిసివచ్చి, ఆదాయం పెరిగి, స్త్రీలకు ఆర్థికపరమైన స్వేచ్ఛ లభించింది. ఇదివరకు ఆడపిల్లలు పుట్టడం అంటే ఆర్థికపరమైన నష్టమని భావించేవారు. కాని ఇప్పుడు ఆడపిల్లలు పుట్టడం ఆర్థికపరమైన లాభమని భావించడం మొదలైంది. ఆడపిల్లలు పుట్టడం ఆర్థికపరమైన లాభమని భావించడం వల్ల ఆడపిల్లలు పుట్టడం ఆనందకరమైన విషయమైంది. ఆడపిల్లలు పుట్టడం ఆనందకరమైన విషయమైనందువల్ల వారి పెంపకం, చదువు, ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించడం జరుగుతుంది.

నిర్బంధ విద్యా విధానం

స్త్రీలంతా తప్పనిసరిగా చదువుకోవాలి. ఇప్పుడు చైనాలో స్త్రీ విద్య అత్యంత ఉన్నత స్థాయిలో వున్నది. ఇదొక విప్లవాత్మకమైనమార్పు. ఏ ఉద్యోగానికైనా, ఏ పదవికైనా స్త్రీ అర్హురాలే సైన్యంలో ఇంజనీరింగ్‌లో, రాజకీయాలలో, ఒకటేమిటి దేశంలోని అన్ని రంగాలలో స్త్రీలు ప్రాధాన్యం వహించి పోటాలేదు. స్త్రీలను చైతన్యవంతం గావించడానికి, సంఘటిత పరచడానికి సంఘాలు వివిధ స్థాయిలలో ఎలా చేస్తున్నాయి. దీనివల్ల దేశంలో వెయ్యి సంవత్సరాల తరువాత పురాతత్వ శాస్త్రవేత్తలు చంద్ర, అంగారక గ్రహాలపై తిష్ఠవేసి, సూర్యునిచుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, నేటి భూమండల నాగరికతా నిక్షేపాలను తవుగానగలరని నపదేనా (కాలిఫోర్నియా) లోని జెట్ ప్రొపల్షన్ లేబరేటరీ డైరెక్టర్ డాక్టర్ బ్రూస్ లోవ్యం చెబుతున్నారు.

"మనలను మొట్టమొదటిసారిగా గ్రహాంతరాన్వేషణ జరిపిన సంస్కృతిగా చెప్పుకొంటారు. ఈ అసాధారణ అవకాశానికి, మనం ప్రదర్శించిన అద్భుత సాహస కార్యాలకు మనలను ఈ విశ్వం ఉన్నంత కాలం గుర్తుంచుకొంటారు" అని ఆయన వాషింగ్టన్‌లో ఇటీవల జరిగిన 'ఉమన్స్ నేషనల్ డెమొక్రాటిక్ క్లబ్' సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

'వైకింగ్—దాని అవలు', అనేఅంశంపై ప్రసంగిస్తూ డాక్టర్ బ్రూస్, బ్రహ్మాండమైన "సోలార్ నౌకలు" సౌర వ్యవస్థ గుండా రాకపోకలు సాగిస్తూ, అంగారక గ్రహంనుంచి మచ్చులను రవాణాచేస్తూ, 1980 లో సౌర వ్యవస్థ లోపలికి రానున్న 'హేలీ' తోకచుక్కలో చుట్టరికం చేస్తాయి అని చెప్పారు.

ఇప్పుడు మనకు నిరుత్సాహం కలిగిస్తున్న విషయం అక్కడికి వెళ్ళలేక పోవడం, ఆ కొత్త లోకాన్ని కళ్ళారా చూడలేకపోవడం అంటారు డాక్టర్ బ్రూస్.

"ఎప్పుడో ఒకప్పుడు—అదెప్పుడో నేను చెప్పలేను—మనుషులు అంగారక లోకంలో కార్లవంటి వాహనాలలో ప్రయాణం చేయగలరు" అన్నారాయన.

కుజ గ్రహంలో జీవరాశిని తనుగూనే సాధనాలు పంపిన సమాచారంలో, అక్కడ జీవరాశి వున్నదీ, లేనిదీ ఇంకా మనకు నిర్దిష్టంగా తెలియడం లేదు. కాని అక్కడ జీవరాశి లేదని చెప్పడం మరీ కష్టం అని అన్నారు. అంగారక గ్రహం నుంచి పేకరించిన మృత్తిక భూమిమీది మన్నులాగా వుండకపోవడం ఇందుకు ఒక కారణం అన్నారాయన.

ఇకముందు, సౌర కుటుంబం అవల జీవరాశి కోసం అన్వేషించే ప్రయత్నం జరుగుతుంది అన్నారాయన.

భూలోకానికి, అంగారకలోకానికి మధ్య గల ఒక ముఖ్యమైన తేడా, భూగోళంలో ద్రవజలం ఉండడం. అంగారకునిలో జలమంతా నేడు ఘనీభవించి వున్నది. భూలోకంలో జీవకోటి మనుగడకు ఈ నీరే కారణం.

మన నక్షత్ర మండలంలో నీడున్న గ్రహాలు లక్షల సంఖ్యలో ఉండి ఉండవచ్చు. ఖరూరా అట్టి గ్రహాలు కొన్నిటిలో మనకంటె తెలివైన ప్రాణులు, మనకంటె నాగరిక సమాజాలు పరిఢవిల్లుతూ వుండవచ్చుఅంటారుడాక్టర్ బ్రూస్. అలాంటి అన్య నాగరిక సమాజాల నుంచి రేడియో సంకేతాలు వినడానికి జెట్ ప్రొపల్షన్ లేబరేటరీ ఒక కార్యక్రమాన్ని రూపొందించే ప్రయత్నాలు ప్రారంభించబోతున్నది.

సౌర శక్తితో పయనించే వ్యోమ నౌకలు

జెట్ ప్రొపల్షన్ లేబరేటరీలో పరీక్షిస్తున్న "సోలార్ నౌకల" నిర్మాణం అసాధ్యమైన దేమీ కాదు. "వైకింగ్ అంతక్లిష్టమైన సాంకేతిక సవాలు కాదు ఇది' అంటారుడాక్టర్ బ్రూస్.

ఈ నౌకలు ఒక్కొక్కదాని పేడల్పు ఒక మైలుదాకా ఉంటుంది. వీటిని "స్పేస్ షటిల్" వాహనాల సరకుల గదిలో అమర్చి, భూ ప్రదక్షిణ కక్ష్యలోకి తీసుకుపోయి ప్రయోగిస్తారు. 1980 వ దశాబ్దంలో స్పేస్ షటిల్ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

స్పేస్ షటిల్ నుంచి బయటికి తీసి కక్ష్యలోకి ప్రయోగించినప్పుడు ఈ సోలార్ నౌకలు విచ్చుకుంటాయి.

ఈ నౌకలు సూర్యరశ్మి పీడనం సహాయంతో నిర్దిష్ట మార్గంలో "స్వేచ్ఛగా" ప్రయాణం చేస్తాయి. ఈ పద్ధతిని 1974లో మేరినర్—10 నౌకను బుధ గ్రహం చుట్టూ ప్రదక్షిణ చేయించడానికి జెట్ ప్రొపల్షన్ లేబరేటరీ ఇంజనీర్లు రూపొందించారు. మేరినర్—10 నౌకలో ఇంధనం తగ్గిపోయినప్పుడు ఈ ప్రక్రియ ద్వారా ఈ త్యోమనౌకను నడిపారు.

భూలోకంలో ఆహారం, ఇంధనం కొరతలు, ఇతర పెద్ద పెద్ద సంక్షోభాలకంటె అంగారక గ్రహంలో జీవరాశి ఉన్నదో లేదో తెలుసుకోవడానికి ప్రపంచం హెచ్చు ఆసక్తి చూపించడంటే ఆశ్చర్యం లేదు అన్నారు డాక్టర్ బ్రూస్.

దీనినిబట్టి మానవుడు భవిష్యత్తు గురించి ఆశాజనకంగా వున్నాడని బుజువౌతుంది. అమెరికాలోకాని, సోవియెట్ యూనియన్‌లోకాని మరెక్కడైనాకాని, భవిష్యత్తుపై ఆశ ఉండబట్టే ఈ పరిశోధనలు కావిస్తున్నారు. భవిష్యత్తు కోసం వర్తమాన సంపదలను, శక్తి సామర్థ్యాలను పెట్టుబడి పెడుతున్నారు అన్నారు డాక్టర్ బ్రూస్.

కుజ గ్రహంలో వైకింగ్ ప్రయోగాలు కాని, ఇకముందు జరగబోయే యాత్రలు కాని కేవలం "సైన్సుకి సంబంధించిన తమాషాలు" కావు, "అవి సకల మానవ కోటికి సత్ఫలితాల నివ్వగల సాహసోపేతమైన శాస్త్ర ప్రయోగాలు" అని ఆయన చెప్పారు.

—ఎవర్లీ డ్రిస్కాల్

సౌర కుటుంబం అవల జీవరాశి?

బాలలను అలరించే గేయాలు

ఇందులో పిల్లల పాటలు 24 వున్నాయి. "ఆకసమున హరివిల్లు విరిస్తే అది మీకే అని ఆనందించే కూనల్లారా!" అన్న శ్రీశ్రీ గేయంలోని "హరివిల్లు" ఈ పిల్లల పాటల పుస్తకానికి పేరుగా అమరింది. పేరు ఎంత బాగుందో—పాటలూ అంత బాగున్నాయి.

ప్రకృతిలో "గనబడు అందాలన్నిటిని
కలలు కలలుగా తెలిగించీ
పాడిన పాటలు పాటలొహో
పావల లోయలి పాటలొహో !"
కలలు కలలుగా తెలిగించారట;చక్కని ఊహ,
"నక్షత్రాలు పొద్దున్నే రాలిపోయి,
లక్షపువ్వులై ఈ తోటలో పూస్తాయి.,'
అది పిల్లల రాజ్యంలో.
"చిన్నపాప చిరునవ్వులు వెన్నకంటె
తెల్లనివట !
వెన్నెలంత చల్లనివట! మరోపాప
నవ్వితే తెల్లని మల్లెలు పూస్తాయట!
పాటల్లో భావాలు మంచివి.

"జలజలమని వానినీరు
వాగై ప్రవహించింది!
రాలిపడిన ఆ కొక్కటి
పడవై ఏయనించింది!"
అది వానపాట
"వెలుగులనే ఉయ్యాలలో
జగమే ఒక పాపాయి"
అని దీపావళిలోని భావన గొప్పది.
చందమామ అనే పేరెలా వచ్చిందంటే—
"మన కందరికిని జనని లక్ష్మీయగు
జనని సోదరుడు మనకు మామయగు."

జానపదుల్లో మీద పాటలు బాగా వున్నాయి రెండు పాటలు విశ్వకవి టాగోరే రచనలకు అనుసరణలు. కృష్ణుడి ముద్దు, రాముడి మీద ప్రాసిన పాటలు పిల్లలకు సరదాగా వుంటాయి. వానలన్నా, బొమ్మల పెళ్ళిన్నా మచ్చటపడిరాడు పిల్లలు. అయితే ఈ పాటలు పిల్లలనే కాక పెద్దల్ని కూడా మురిపించేస్తాయి. లేలిక మాటలలో లయ తప్పకుండా ప్రాసిన వీ పాటలు.

1944—54 మధ్య పదేళ్ళు అప్పుడప్పుడు ప్రాసిన ఈ పిల్లల పాటలు రేడియోలో కమ్మగా వినిపిస్తుంటాయి ఈ మంచిపాటలకు దాపునాడు గీసిన మన చిబొమ్మలు వన్నె చేరుర్చాయి. [రచయిత—శ్రీ నండూరి రామమోహనరావు, పబ్లిషర్స్— బుడుగు బుక్స్ విజయవాడ—2 వెల— అయిదురూపాయలు డిస్ట్రిబ్యూటర్స్— నవోదయ పబ్లిషర్స్ విజయవాడ—2]

కథ చెప్పిన నిజం

ఇది కొత్త పద్ధతిలో రచించిన నాటిక. రేడియోలోను, సినిమాలోను ప్రయోగించే ఫ్లాష్‌బాక్ టెక్నిక్ ఈ నాటికలో చక్కగా ఉపయోగపడింది. ఇందులో వాసంతి నాయిక. ఆమె సామాన్య (అంటే ఒక రకంగాకులటఅనిచెప్పాలి)ఆమెతనకథచెపుతుంది. ఆమె తల్లి, పొట్టకోసం పెడదారిని పట్టింది. తల్లిపాటుకి పిల్ల తల్లడిల్లింది. తల్లి మీద కసి పుట్టింది. తాను కూడా పెడదారిని పట్టింది (ఆ కసి తీర్చుకోడానికి) ఆమె బ్రతుకులో కొద్దిమంది ఎక్కువవారు అడుగు పెటినా, ఎక్కువ మంది ఎయనుమళ్ళిన వారే చొరవజడ్డాడు ఆమె నిజంచెపుతుంది.

"ఈ నిజానికేమను అంత తేలికగా చూడకండి. ఇది ఈనాటిది కాదు. మానవనాగరికతలో పుట్టి పెరుగుతోంది" అంటుంది వాసంతి "స్త్రీ ఇరవైనాలుగు గంటలూ పిలానవస్తువుగా చూడడం సంస్కారం కాదు" అన్నది నిజమే. ఇందులో కొన్ని చిత్రమైన భావాలున్నాయి.

"గతం పిడ్డువు. భవిష్యత్తు శిశువు వర్తమానం బ్రహ్మ...మనం వర్తమానంలో వున్నాం. ఈ 'నేడు' రేపటికి గతంగా మారిపోతుంది" ఇటువంటి కొత్త పుంతల్లో ఈ నాటిక సన్నివేశాలో, చురుగ్గా సాగుతుంది ప్రదర్శన క్రమబద్ధంగా చెయ్యాలి ఆంధ్ర విశ్వ విద్యాలయనాటిక శాఖవారు అలా ప్రదర్శించారట!

చివరికి ఏం జరుగుతుంది నాటకంలో అంటే—

"ఏ కథకైనా నిజానికి ముగింపు అంటూ వుండదిం కథనం" అనిపించారు రచయిత్రి శ్రీమతి ఇందిరా పార్థసారథి అనువాదం [రచయిత—శ్రీ నండూరి రామమోహనరావు, పబ్లిషర్స్— బుడుగు బుక్స్ విజయవాడ—2 వెల— అయిదురూపాయలు డిస్ట్రిబ్యూటర్స్— నవోదయ పబ్లిషర్స్ విజయవాడ—2]

స్వీకారం

రామకృష్ణుని గీతా రామాయణం (పాటలు): నాలుగురంగుల ముఖచిత్రం. 265 పేజీలు. వెల : అరు రూపాయలు. ప్రాప్తిస్థానం : శ్రీ సాయి భక్తి ప్రచార సమితి. కేరాఫ్ డాక్టర్ వి. వి. ఎస్. ప్రసాదరావు, కోటవారి బిల్డింగ్, గాంధీనగరం విజయవాడ—3.

"యుగకవికేసేంద్ర" : చర్చలు లేఖల సంకలన గ్రంథం: సంకలన కర్తలు శ్రీ అమల సుబ్రహ్మణ్యం ప్రభృతులు. వెల: అయిదు రూపాయలు.

ప్రతులకు: 1. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 8281, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. 2. సి ఎల్. ఎన్. బుక్‌షాపు, నాంపల్లి స్టేషన్ రోడ్డు, హైదరాబాదు.

"అంతం కాని కథ" రచన శరత్‌బాబు ఎ. వి. సుకుమార్. వెల: మూడు రూపాయలు. ప్రచురణ: మాగ్నెట్ పాకెట్‌బుక్స్, మాచవరం, విజయవాడ—4.

"అంతరంగ చిత్రాలు"—గేయసంపుటి: రచన: డాక్టర్ బి. ఆర్ శాస్త్రి. వెల 1—80 రూపాయలు. ప్రచురణ: అమరభారతి ప్రచురణ. విజేకనగర్, హైదరాబాదు—20

"ఆంధ్ర పిడ్డువు"—పద్యకృతి: రచన : చేముగంటి నరసింహాచార్యులు. వెల 2—00 రూపాయలు. ప్రచురణ : సాహితీ వికాస మండలి, సిద్ధిపేట.

"వైనీ కథలు"కథల సంపుటి. సంకలనం : 21 స్ట్ సెంచెరి రైటర్సు, దాసన్న పేట, విజయనగరం, వెల : నాలుగు రూపాయలు.

"పైలురాయి" సామాజికనవల. రచన : అజాద్, వెల : రెండు రూపాయలు. ప్రచురణ : కళా ప్రచురణలు, రామరాజనగర్, విజయవాడ—1.

"ఏసూసా"—నవల. రచన : భల్లం సోమలింగేశ్వరరాజు. వెల: పది రూపాయలు, ప్రతులకు: శ్రీ ధూళిపాళ కోటేశ్వరరావు. చందర్లపాడు, కృష్ణాజిల్లా.

రాశిఫలం

27-3-77 మొదలు 2-4-77 వరకు

గ్రహస్థితి : మేషంలో కేతువు. వృషభంలో గురువు. కర్కాటకంలో శని. తులలో రాహువు. కుంభంలో కుజుడు, మీనంలో సూర్య, శుక్రులు, బుధుడు 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మీనంలో. తరువాత మేషంలో, చంద్రుడు మిథున, కర్కాటక సింహాలలో.

* * *

పేరుశనగపప్పు నూనెధరలు మార్చి 30, 31, ఏప్రిలు 1, 2 తేదీలలో మందీ అవుతవి.

మేషం : (అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

తగ్గాదాలు ఎక్కువ అవుతవి. వాటిల్లో నుంచి బయటపడడానికి కుయుక్తులు ఆలోచించవలసివస్తుంది. కొందరు మీకు ఉపకారం చేస్తామంటూ దగ్గరచేరి. చాలా విధాల నష్టాలు తెస్తారు. అతి ఆలోచనల వల్ల తలనరాలు బాగానలుగుతవి. ముఖంలో వాపు, అజీర్ణం వంటి చిక్కులు వస్తవి. అనవసరమయిన సందేహాలతో వృత్తి చెడుతుంది. 1, 2 తేదీలలో ప్రభుత్వాధికారులవల్ల బాధలు, ఆత్మీయుల అనారోగ్యం.

వృషభం : కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.

మీ ధైర్యం, సాహసం మీకు తోడుగా ఉంటవి. రానున్న ధన నష్టాన్ని జాగ్రత్తగా ఎస్పించుకొంటారు. కచేరీలలో, కోర్టులలో మీకు కావలసిన సహాయం అందుతుంది. చదువు చాలా కట్టుదిట్టంగా సాగుతుంది. దైవకార్యాలలో దిగి, చిందరవందరగా డబ్బు ఖర్చుపెట్టి, ఎళ్ళాల్సిన పడతారు. బంగారు నగలు సమకూర్చుకొంటారు. 27,28 తేదీలలో ప్రయాణాలు; ఆనారోగ్యం.

మిథునం : మృగశిర 3,4పా; అర్ద్ర; పునర్వసు 1,2,3 పా:

కుటుంబంలో వివాదాలు తలయెత్తుతవి. ఎన్ని వాదులు ఆలోచించినా అవి తీరేదారి కనబడదు. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతవి. శుభకార్యాలు గురించిన ఆదుర్దా పెరుగుతుంది. మీరు అడపిల్లల విచ్చిన చోట, తీసుకొన్నచోట, డబ్బు గురించి తగాదాలు వస్తవి. ఇవి పెద్ద చిక్కులుగా మారుతవి. ధనాదాయం బాగా ఉంటుంది. 29, 30 తేదీలలో బంధువుల రాకడ, ఉద్యోగంలో వృద్ధి.

కర్కాటకం : (పునర్వసు 4 పా: పుష్యమి, ఆశ్లేష)

భూములు, ఇళ్ళు మొదలయిన ఆస్తి సంపాదించుకొంటారు. ఉద్యోగంలో మీరు ఎదురుచూచిన అభివృద్ధి ఇప్పట్లో రాదు అని తెలుస్తుంది. జ్ఞానవంతులైన వయోవృద్ధులు మీమీద అభిమానంతో అవసరమయిన సందర్భాలలో సహాయం చేస్తారు. వ్యాపారాలు బాగా తోడుగా సాగుతవి. ధనాదాయం గత వారంకన్నా బాగుంటుంది. 30, 31 తేదీలలో ఆలోచించిన పనులు నెరవేరుతవి, నౌకర్లు సహాయం చేస్తారు.

సింహం : (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీకు చాలా విధాల నష్టాలు కలిగించే. కొత్త సహవాసాలు యీ వారం మీతో చేరుతాడు. మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. డబ్బు ఖర్చులు చాలా పెరుగుతవి. డబ్బు బాకీ. ఆస్తి, వస్తువులు అమ్మడం, తాకట్టు పెట్టడం వంటివి చేయగల సూచనలున్నవి. మీరు ఆవేశంలో పొరపాట్లు చేస్తే ధనహాని మాత్రమే గాకుండా, గౌరవ హాని కూడా జరుగుతుంది. 28, 29 తేదీలలో విందులు; ఉపయోగంలేని ఖర్చులు.

కన్య : ఉత్తర 2, 3, 4; హస్త : చిత్త 1, 2 పా

వృత్తి, వ్యాపారాలలో గొప్ప మార్పులు వస్తవి. మీరు డబ్బు కీర్తి సంపాదించుకొంటారు. కుటుంబంలో కష్టాలు తొంగి చూచే సమయమిది. అతిముఖ్యమయిన మంచి ఒకటి జరగడానికి తయారుగా ఉంటుండగా, అసహనపు వ్యక్తులు కొందరు, దానిని చెడగొట్టజూతారు. డబ్బు ఖర్చు యెక్కువ. మంచివాడు అన్న పేరు సంపాదించుకొంటారు. 27, 28 తేదీలలో ఎముకలకు దెబ్బలు; ప్రిష్ఠత.

తులా : (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3పా)

ఈ వారం చాలా ఇరకాటంగా ఉంటుంది. డబ్బుకు ఇబ్బందిగా ఉంటుంది. దీనికి తోడు, వ్యవహార విషయాలలో ఏమిచెయ్యాలో తోచని స్థితి వస్తుంది. ఆత్మీయులు బట్టలు, వస్తువులు మొదలైన వాటిని గురించి వివాదాలాడుతారు. వ్యాపారాలలో డబ్బు ఖర్చుపెట్టడంగా ఉంటుంది గాని, అందుకు తగిన ఆదాయం కనబడదు. ఉద్యోగంలో ప్రోత్సాహవంతంగా ఉంటుంది. 1, 2 తేదీలలో శరీరవేదన, ధనహాని.

వృశ్చికం : (విశాఖ 4 పా: అనూరాధ: జ్యేష్ఠ.)

ఆస్తుల సహాయంతో కార్యసాధన చేసుకొంటారు. ఈ వారం డబ్బు స్థితి తృప్తిగా వుంటుంది. అనుకోకుండా ఆదాయం వస్తుంది. వ్యవహార సందర్భాలలో మీ ఆశలు నెరవేరుతవి. బట్టలు, మీద వాటు, రేడియోలు మొదలైనవి సంపాదించుకొంటారు. స్త్రీసంఘాలలో గౌరవపదవులు వస్తవి, వృత్తి లాభకరంగా సాగుతుంది 29, 30 తేదీలలో నగలు, బట్టలు కొంటారు; ఉద్యోగం వస్తుంది

ధనుస్సు : (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీరాలోచించిన ఎనులేవీ నెరవేరవు. అందువల్ల పనస్సుకు బేజారుగా ఉంటుంది డబ్బు రాబడి చాలా నిదుత్సాహకరంగా ఉంటుంది. పదవుల గురించి తగాదాలు వస్తవి. మీరు ప్రారంభించే వ్యాపారాలు చాలా విదాసంగా సాగుతవి కుమారులు, కుమార్తెల ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది. మీరు ఆస్తిని గురించి వ్యవహారాలకు దిగుతారు. 1 2 తేదీలలో విందులు, దైవ కార్యాలకు అటంకాలు.

మకరం : (ఉత్తరాషాఢ 2, 3, 4పా. శ్రవణం, ధనిష్ఠ 1 2 పా)

కుటుంబంలో వివాహం మొదలైన శుభకార్యాలు జరుగుతవి డబ్బులో, మాట విలువల్లో లోటులేని వ్యక్తులతోకలిసి. వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రభుత్వం నుంచి మీ పనులకు అందదండలు సమకూరుతవి. సంఘంలో మాట చెలామణీ బాగుంటుంది. ఉద్యోగం సంపాదించుకొంటారు యంత్రాలవల్ల దండగలు వస్తవి 27, 28 తేదీలలో తీవ్రమయిన అనారోగ్యం; కుటుంబంలో బంధువుల రాక.

కుంభం : ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3

ఉద్యోగ, వ్యాపారాలు చాలా తృప్తిగా సాగుతవి. మాటనేర్పరితనం, బాలా సందర్భాలలో మిమ్ములను కాపాడుతుంది. ప్రభుత్వంతో వచ్చిన వివాదాలలో మీరు గెలుస్తారు. ఈవారం ధనాదాయం బాగా తృప్తిగా ఉంటుంది. ఈ రాశి వైద్యులు బాగా పేరు, డబ్బు సంపాదిస్తారు. విద్యార్థులకు ఈ వారం సంతోషదాయకరంగా ఉంటుంది. పదవులు గెలుచుకొంటారు. 30, 31 తేదీలలో ధనహాని; ప్రయాణాలు.

మీనం : (పూర్వాభాద్ర 4పా, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారం డబ్బు చింత ఎక్కువగా ఉంటుంది. నిర్వహించవలసిన బాధ్యతలు ఎక్కువగా ఉంటవి. ఆస్తికి చిక్కులు రాకుండా, తీసుకొనవలసిన జాగ్రత్తలు తీసుకొనండి వ్యాపారాలు విదుత్సాహంగా నడుస్తవి. నోటిలో పొక్కులు మొదలయిన బాదలేర్పడుతవి. మీరు తీర్చవలసిన అప్పులకు సంబంధించిన వత్తిడులు ఎక్కువవుతవి. రత్నాలు, వజ్రాలు కొంటారు. 29, 30 తేదీలలో మోసపోవడం, నౌకర్లతో వివాదాలు

—పాతూరి సుబ్బారాయశాస్త్రి

కుష్ఠు రోగులకు మంచివార్త

కాయకల్ప చికిత్సవల్ల కుష్ఠువ్యాధి ప్రథమదశలో వుంటే, మూడు మాసములలోను — వుండ్లు పడిన నాలుగు మాసములలోను అంకురము లేకుండా తొలగిపోవును. నెలరోజులకు సంతృప్తికరమగు గుణముకలుగును. చికిత్స పూర్తి అయిన తదుపరి ఇష్టము వచ్చినచోట పరీక్ష చేయించుకొనవచ్చును. ఈ వైద్యమునకు నెలకురెండు వేలరూపాయలు ఖర్చగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు మూడు రూపాయలు M.O. పంపవలయును.

ఇట్లు,
వివేకానంద
కార్యదర్శి.
శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు P.O
విశాఖపట్టణము—3

నేటి చైనా

జనాభా :	80 కోట్లు
విస్తీర్ణం :	36 91.502 చదరపు మైళ్ళు
రాజధాని :	పీకింగ్
నాణెం :	యువాన్

కథానిక

మనిషి-పశువు



కొన్ని సంఘటనలు చూస్తూంటే మనసు బాధతో మూలుగుతుంది.

ఆ రోజు.....

సాయంత్రం ఏడు గంటలవుతోంది. బజారు వైపు నడక సాగిస్తున్నాను ఒంటెద్దు బండిపై సిమెంటు బస్తాలు లోడు చేయడం అపుడే పూర్తయినట్టుంది కొరడాతో ఛళ్లు మనిపించాడు ఎద్దు. బండివాడు

నా గుండె ఝల్లుమంది. అంత గట్టిగా ఆ క



ఉప్పల్ పారిశ్రామిక వాటిక దృశ్యం

పెద్ద పరిశ్రమలతో విరాజిల్లుతున్న

ఉప్పల్ పారిశ్రామికవాడ

హైదరాబాద్–వరంగల్లు రోడ్డులో వున్న ఉప్పల్ పారిశ్రామికవాడ అనేక పెద్ద పరిశ్రమలకు ఉనికిపట్టు. వార్నర్ మందుల కాయారీ, నవభారత్ బొగాకు పరిశ్రమ, మోడరన్ బేకరీ (రొట్టెల తయారీ, అమృతాంజన్‌వారి విభాగాలు ఇంకా ఎన్నో ఇక్కడ వున్నాయి. ఇటీవలే మూతబడిన "షాలిమర్ బిస్కెట్ కంపెనీ"ని ప్రభుత్వం చేపట్టవచ్చునంటున్నారు.

చిన్న, పెద్ద యూనిట్లన్నీ కలిపితే మొత్తం 86 పరిశ్రమలు ఇక్కడ పనిచేస్తున్నాయి. మరి 8 యూనిట్ల నిర్మాణం పూర్తి అయింది, ఇంకా 11 పరిశ్రమల నిర్మాణం త్వరలో ప్రారంభించడం జరుగుతుంది. ఇక్కడున్నవాటన్నిటిలోకి ఎక్కువ పెట్టుబడితో (ఒక కోటి 50 లక్షల రూపాయలకు పైగా) 360 మందికి ఉపాధి కల్పిస్తూ వున్నది నవభారత్ బొగాకు కంపెనీ. తరువాత గంగప్ప కేబిల్స్", "జయంతి ఆయిల్ మిల్స్", "షానేస్టీల్ ప్రెస్", "టోర్సన్ స్ప్రింగ్ తయారీ", 'పెంగ్విన్ వస్త్రాలు', మొదలైనవి పేర్కొనదగినవి. "ఇన్‌ప్రాస్ట్రక్చర్స్"వారు చిన్నయూనిట్లకై కొన్ని షెడ్లు నిర్మించారు. మరికొన్ని నిర్మిస్తున్నారు.

ఉప్పల్‌లో పీటి కాలుష్య నివారణ పథకం అమలుజరపడానికై తక్కువ వడ్డీకి దీర్ఘకాలిక ఋణాలిచ్చే ఆలోచన వున్నది. ప్రస్తుతం పీటి కాలుష్య నివారణ సంస్థ ఏర్పడి, ప్యాక్టరీల ఇష్టానుసారం కాక నిర్ణీత పద్ధతులలో కాలుష్యాన్ని వదలడానికి అనుమతింపనున్నారు. 'భారత్ భారీవిద్యుత్ పరికరాల తయారీ సంస్థ'తో కలసి ఒక ఉమ్మడి పథకం ప్రకారం కాలుష్య నివారణ అమలుపరచాలనుకుని, వీమాసంస్థను సహాయం అర్థిస్తున్నారు.

రోజుకు 11 మిలియన్ గ్యాలన్ల నీరు కావలసిన ఉప్పల్ పారిశ్రామికవాడకు మంజీరా నదినుంచి నీరుసరఫరా చేసే ఆలోచన వున్నది.

ఉప్పల్‌వాడను ఆదోనగర్‌వాడతో కలపడానికై ఏడు వేల ఎకరాల స్థలాన్ని సేకరించారు. ఇది కార్యరూపం దాలిస్తే దేశంలోనే ఇదొక పెద్ద పారిశ్రామికవాడగా రూపొందగలదు.

'ఆంధ్రజ్యోతి'ప్రత్యేకప్రతినిధి,
హైదరాబాద్.



రేకు డబ్బాల తయారీ విభాగం



ప్రెసిషన్ పరికరాల తయారీ

స్వీడన్‌లో సామాన్యుని జీవన విధానం

ఇటీవల స్వీడన్, డెన్మార్క్, నార్వే, పశ్చిమ జర్మనీలు, నెదర్‌లెండులలో పర్యటించి వచ్చాను.

ఆయా దేశాలలో వివిధ రకాల పాఠశాలలను దర్శించి అక్కడి బోధనా పద్ధతులను, ప్రత్యేక విధానాలను గ్రహించి, వాటిని నాచే స్థాపితమైన "శ్రీ వివేకానంద గురుకుల విద్యాలయం"లో ప్రవేశపెట్టాలన్నది నా అకాంక్ష.

ఈ విషయంలో స్టాక్‌హామ్‌లోని ఇండియన్ ఎంబసీలో నాకు చాలా సహాయం లభించింది.

"స్వీడిష్ ఇన్పర్‌మేషన్ సర్వీస్" స్టడీ వర్కుల్ విభాగం, "స్వీడిష్ నేషనల్ ఎడ్యుకేషన్ బోర్డ్", 'ఇన్పర్‌మేషన్ ఫర్ ఇంటర్‌నేషనల్ పీపుల్స్' సంస్థలు కూడా ఈ విషయంలో నాకు ఎంతగానో సహకారాన్ని అందించాయి. రెండు రోజులపాటు స్వీడన్‌లోని విద్యాలయాలను సందర్శించి అక్కడ అనుసరిస్తున్న విద్యావిధానాలను క్షుణ్ణంగా అర్థంచేసుకున్నాను.

తరువాత మరి మూడు రోజులపాటు, అస్టర్‌సండ్ నగర సమీపంలోని మరి రెండు పాఠశాలలను చూశాను.

ఆ తరువాత గోటెన్‌బర్గ్ నగరంలో రెండు మామూలు పాఠశాలలను, ఒక మాంటిసోరీ స్కూలును చూడడం జరిగింది. ఆ సమయంలో నేనొక సాధారణ మానవుని జీవన విధానాన్ని గురించి ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నాను.

అతని వృత్తి గోతులను త్రవ్వి శవాలను పూడ్చడం. అతని వయస్సు 65 సంవత్సరాలు. అతనికి చాలా విద్యలు తెలుసు. ఇంజనీరింగ్, తాపీపని, వడ్రంగం ఇంకా చాలా తెలుసు. ఆ చుట్టుప్రక్కల వున్న వ్యవసాయదారుల ఇండ్లకు అతనొక పెద్ద దిక్కు. అక్కడ ఇరుగు పొరుగు ఇండ్లకు మధ్యదూరం అరమైలు, లేక మూడుఫర్లాంగులైనా వుంటుంది.

ఎవరింటిలోనైనా సైకిలు చెడినా, మోటారు సైకిలు మూలపడినా, ట్రాక్టరు చెడిపోయినా, ఇండ్లు రిపేరు చేయవలసి వచ్చినా ఇతని అవసరం వుంటుంది. ఇతడు అందరికీ మిత్రుడు. వ్యవసాయదారులకు తనకు తెలిసిన మూడనలు యిస్తూ, సహాయపడడం, ఇతరులకు ప్రతిఫలాపేక్ష లేకుండా సేవచేయడం ఇతని మంచిహృదయానికి కార్యాణం. ఏవని చేసినా, చివరకు శవాలను పూడ్చినా, వాళ్ళు ఇచ్చినంతేతప్ప అచ్చితంగా ఇంత ఇవ్వండి అని ఎదుటి వారిని బాధపెట్టడు.

అతనికి నాలుగు హెక్టార్ల పొలం వుంది. అతని కార్థానా ఎదురుగా రెండు గదులుగల ఆధునాతనమైన భవనం వుంది. అదే అతని నివాసం. వంటా వార్పులకు ఒక చిన్న పొయ్యి, గదిలో వెచ్చదనాన్ని కలిగించడానికి రాక్షసిబొగ్గు ఉపయోగించే మరొక రకమైన

పొయ్యి, టెలివిజన్‌పెట్టె, టెలిఫోన్, గది ఉష్ణోగ్రత చూసుకోవడానికి సెంటీగ్రేడ్ థర్మామీటరు, స్టాప్‌వాచి, గోడగడియారం, టేబిల్ టైమ్‌పీస్, రిస్ట్‌వాచి, బల్లలు, కుర్చీలు ఆధునిక సౌకర్యాలు అన్నీ ఆ ఇంటిలో వున్నాయి. విరామ సమయంలో కాలక్షేపం చేయడానికి విడేర్‌లాంటి రెండు, మూడు సంగీత వాయిద్యాలు కూడా వున్నాయి.

అతని ఇంటికి ఎదురుగావున్న కార్థానాలో ఒక భూగృహం వున్నది. దానిలో బంగాళదుంపలు, క్యారెట్స్ విలువ చేసుకున్నాడు. వాటిని అతడు విక్రయించడు. తాను తినగా మిగిలినవి ఇతరులకు ఉచితంగా పంచిపెడతాడు. ప్రక్కగా అతనికొక చిన్న మంచినీటి బావి వుంది. దాని లోతు నాలుగు అడుగులు వుండవచ్చు. అతనికి ఒక హెక్టారు విస్తీర్ణం గల అడవి కూడా వుంది. అక్కడి ప్రైవేటు వ్యక్తులకు చెందిన కొన్ని అడవులు వుంటాయి. సామాన్యంగా ఈ అడవులలో జింకలు, పిల్లులు, తోడేళ్ళు, కుందేళ్ళు వేసవిలో కనిపిస్తూ వుంటాయి.

అతనికి బ్యాంకిలో చాలా డబ్బువుంది. దుస్తుల విషయంలో చాలా నిరాడంబరంగా వుంటాడు. అంత వయస్సు వచ్చినా అతనిలో విరాళా నిస్పృహలు ధాయా మాత్రమైనా కనిపించవు.

ఇతనిని మన దేశ పరిభాషలో "కాటికాపరి" అంటాం. మనలో చాలా మంది కాటికాపరి అంటే చాలా తేలికగా చూస్తారు. కాని, అక్కడ అతనికి సంఘంలో మంచి గౌరవం వుంది. సాంఘిక కార్యక్రమాలపాలలో అందరివలె అతనికి గౌరవం వుంది. జాతి మత, స్త్రీ, పురుష విభేదంలేని స్వీడిష్ సంఘ జీవనంలోని విశిష్టత ఇతని జీవన విధానం ద్వారా విదితమవుతుంది.

శ్రీ వై. వెంకటరెడ్డి

శ్రీ సత్యజిత్‌రాయ్

(IVవ పేజీ తరువాయి)

అంటున్నా. ఈ మొత్తంతో సత్యజిత్‌రాయ్ బెంగాలీలో నాలుగు సినిమాలు తీయగలడు.

కడచిన రెండు దశాబ్దాలుగా హిందీ చిత్ర రంగాన్ని గురుదత్, బిమల్‌రాయ్, హృషీకేశ్ ముఖర్జీ, గుల్జార్ మొదలైన ప్రతిభావంతులైన దర్శకులు ప్రభావితం చేశారు. సత్యజిత్‌రాయ్ దర్శకత్వం హిందీ తలవ చిత్రసీమకు కొత్త వన్నెలు సంతరిస్తుందనడం అతిశయోక్తికాదు. 'షత్రంజ్ కే ఖిలారీ' చిత్రం హిందీ ప్రేక్షకులకు నూతన అనుభూతి కలిగిస్తుంది. 'ఏథేర్ పాంచాలి' చిత్రం బెంగాలీ ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతి కలిగించిందో హిందీ ప్రేక్షకులకు ఈ చిత్రం అలాంటి అనుభూతి కలిగించగలదని ఆశించవచ్చు.

'షత్రంజ్ కే ఖిలారీ' చిత్రకథకు ప్రఖ్యాత హిందీనవలా రచయిత ప్రేమ్‌చంద్ కథానిక మూలం. ఈస్ట్ ఇండియా కంపెనీ కార్యకలాపాలను, సాంఘిక రాజకీయ రంగాలలోని పరిణామాలను ఈ చిత్రం కనులకు కట్టినట్టు చూపిస్తుంది తమ పట్టణంలోనే జరుగుతున్న దారుణక పరిణామాలను ఏమాత్రం ఎట్టించుకోకుండా చదరంగం ఆడడంలోను కాలం గడిపే కొత్త అర్థం. ప్రత్యేక ప్రయోజనం గుర్తుంచే రెండు పాత్రలు ఈచిత్రంలో ముఖ్యమైనవి. దని దిలీప్‌కుమార్ పేర్కొన్నాడు.

చివరకు వారు పరస్పరవినాశనానికి కారకులవుతారు.

1940 ప్రాంతంలోనే సత్యజిత్‌రాయ్ శాంతినికేతన్‌లో ఈ కథానిక చదివి కథాంశం పట్ల బాగా ఆకర్షితుడైనాడు. ఆ కథను పరిపూర్ణంగా అర్థం చేసుకోవడానికై ఆయన ముందుగా ఇంగ్లీషులో సంభాషణలు సమకూర్చాడు. ఆ తర్వాత ఆయన వారదకుల సహకారంతో ఆయా పాత్రలకు అనుగుణంగా ఉర్దు, అరబి భాషలలో సంభాషణలు సమకూర్చాడు.

అనంతరం చిత్రీకరణకు సరియైన స్థలం కోసం సత్యజిత్‌రాయ్ ఉత్తరప్రదేశ్ అంతటా అన్వేషించాడు. తన చిత్రానికి చారిత్రక నైపథ్యాన్ని అచ్చితంగా సమకూర్చాలనేది ఆయన ఆకాంక్ష అందుకై అనాడు వాడిన వస్తువులకై తీవ్ర అన్వేషణ సాగించి మొత్తంమీద వాటిని సాధించాడు.

ఈ చిత్రంలో సంజీవకుమార్, షబ్నా, అమ్జద్, అంజాద్‌ఖాన్, సయీద్ జాఫరీ, దేవిద్ మొదలైనవారు నటిస్తున్నారు.

సంజీవకుమార్ ఈ చిత్రంలో నటన తన నట జీవితానికే ఒక సవాలుగా భావిస్తున్నాడు. సత్యజిత్‌రాయ్ చిత్రంలో నటించడం అసాధారణ కాదని, ఎలిక్రే ప్రతి మాటకు, అభినయించే ప్రతి భంగిమకు ఎంతో ప్రాముఖ్యం వుంటుందని, వాటి

ఆంధ్రా యూనివర్శిటీ
నోటిఫికేషన్

రెండవ సంవత్సరాంతమున బి. ఎ., బి. ఎస్. సి & బి. కాం. (న్యూస్కీము) డిగ్రీ పరీక్ష తప్పిన అభ్యర్థులు తాము మొదటి పేపరు ఎప్పుడు వ్రాయవలయునో వివరాలుకోసం అడుగుతూ వ్రాస్తున్న అభ్యర్థనలు అందుతున్నాయి. వారి సమాచారం కోసం దిగువ పద్ధతి గమనించవలెను.

బి. ఎ & బి. ఎస్సి. డిగ్రీ పరీక్ష (న్యూస్కీము) క్రింద రెండవ సంవత్సరాంతమున పార్టులు II & III సబ్జక్టులలో తప్పిన అభ్యర్థులు 9–4–1977 తేదీన మొదటి సంవత్సరం అభ్యర్థులకు జరుగు పరీక్షలతోపాటు మొదటిపేపరు వ్రాయవలయును.

ఎకనామిక్స్, అక్కౌంటెన్సీ పేపరు–I కమర్షియల్ జాగ్రఫీలో తప్పిన బి కాం.(కొత్తస్కీము) అభ్యర్థులు పై సబ్జక్టులలో పరీక్ష 9-4-1977 తేదీన మొదటి సంవత్సరం అభ్యర్థులకు ప్రారంభమయ్యే పరీక్షలతోపాటు వ్రాయవలయును.

(బై ఆర్డరు,
సి. హెచ్. శ్రీరామమూర్తి,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

యూనివర్శిటీ ఆఫీసు,
వాల్తేరు.
22–3–1977

ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి
ప్రకటన

ఎసిఎస్సి/267. 76–77 తి. 28–2–77

దిగువ పేర్కొనబడిన ఉద్యోగములకు భారతీయ దేశస్థులనుండి తెల్లకాగితంపై (టైపు చేయబడినది) దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎ) క్రికెట్ కోచ్ (గ్రేడ్ III)

అర్హతలు :– అర్హత/సైన్సు/కామర్స్‌లో గ్రాడ్యుయేట్ లేక భారతీయ యూనివర్శిటీలకు చెందిన గుర్తింపబడిన ఏ కళాశాలనుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ డిగ్రీ కలిగి వుండాలి లేక దానికి సమానమైన యన్. ఐ యస్. పాటియాలా లేక బెంగుళూరు నుండి స్పోర్ట్సు/గేమ్సులో డిప్లొమా కలిగివుండాలి.

లేక

నేతాజి సుభాస్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు నుండి క్రికెట్‌లో డిప్లొమా లేక విదేశాలలోని గుర్తింపబడిన సంస్థనుండి దానికి సమానమైన డిప్లొమాతోపాటు మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష ఉత్తీర్ణులై వుండాలి. రాష్ట్రం లేక దేశం తరపున ఆడిన అభ్యర్థులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.

వయస్సు : 21 మరియు 35 సంవత్సరాల మధ్యవారై ఉండాలి. కోచింగ్‌నందు మంచి నైపుణ్యం విజయాలు సంపాదించి వారికి వయోపరిమితి సడలించబడును.

జీతం : రు. 250–10–350–EB–15–500/– (మార్పు చేయు ఆలోచనలో నున్నది)

బి) ఫిజియోథెరపిస్ట్ :

అర్హతలు : గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి ఫిజియోథెరపీలో డిప్లొమా లేక డిగ్రీ. ఆర్థోపెడిక్ ఒక హాస్పిటల్ లేక ఏదైనా హాస్పిటల్‌లో ఫిజియోథెరపీ శాఖలో పనిచేసిన వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును.

వయస్సు : 21 మరియు 35 సంవత్సరాల మధ్య వయస్సు కలవారై ఉండాలి. అధిక అనుభవం కల వ్యక్తులకు వయోపరిమితి సడలించబడును.

జీతం : నెలకు స్థిరమైన జీతం రు 400/–

వయస్సు : విద్య మరియు ఇతర అర్హతల ధృవీకరణ పత్రములతోబాటు దరఖాస్తులు సెక్రటరీ, ఎపి స్పోర్ట్స్ కౌన్సిల్, లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాదు వారికి తి. 15–4–77 లోగా చేరునట్లు పంపాలి.

సెక్రటరీ,
ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి.

విసిగించే పనులు : కొన్ని చిన్న చిట్కాలు

హడావుడి, గాభరాలవల్ల ఏవని సవ్యంగా పొగదు. తొందర పాటును ఒక మోతాదు తగ్గించుకొని, కొద్దిగా మెలకువగా వ్యవహరిస్తే చాలు. పనులన్నీ సజావుగా పూర్తి చేసుకోవడానికి చిట్కాలు మనకు అందుబాటులోనే వున్నాయి. ఇందువల్ల రోజూ చేసే పనులలో గందరగోళం, చికాకు తగ్గి ప్రశాంతంగా వుండడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

ఉదాహరణకు ఉష్ణంవల్ల పదార్థాలు వ్యాకోచిస్తాయని, శీతలంవల్ల సంకోచిస్తాయనే పరిజ్ఞానం మనకు ఎన్నో విధాలుగా సహకరిస్తుంది.

సీసా బిరడా బిర్రబిగిస్తే....

ఒక్కొక్కసారి సీసా బిరడాలు బిర్రబిగిసి కూచుంటాయి. ఎలా తీయబోయినా బిరడా విరగకుండానో, సీసా పగలకుండానో అది తీయడం సాధ్యం కాదనిపిస్తుంది. కాని అలాంటప్పుడు సీసామూతిచుట్టూ బాగా వేడినీళ్ళతో తడిపిన గుడ్డచుట్టి, బిరడాపైన రెండు మూడు చుక్కలు చల్లటి నీళ్ళు పోస్తే, సీసా వ్యాకోచిస్తుంది. బిరడా సంకోచిస్తుంది తేలికగా బిరడా తీయడానికి వీలవుతుంది. చూశారుగా ఎంత తేలికో!, హడావుడి పడితే పనులు కావు మరి.

ఒక్కొక్కసారి రెండు గ్లాసులు ఒకదానిలో ఒకటి ఇరుక్కుపోయి: ఎంత లాఘవంగా తీద్దామనుకున్నా 'వీడని బంధం'లా అవి వదులవేదుగా రానేరావు. ఏమిటీ? బలప్రయోగం చేస్తామంటారా? అబ్బే! లాభంలేదండీ! అన్నటికి ఒకటే మంత్రమైతే ఎలా? కొద్దిగా బుర్ర కూడా ఉపయోగించి చూడండి ఏంలేదు. లోపలి గ్లాసులో చల్లటి నీళ్ళుపోయండి. అంతే, వచ్చేసిందిగా మరి. చల్లటి నీళ్ళు పోయడంతో లోపలి గ్లాసు సంకోచిస్తుంది. మన పని సాఫీగా పూర్తవుతుంది.

ఏమిటి? వేడివేడి కాఫీ గాజు గ్లాసులో పోస్తే అది పగిలిందనా మీ ఫిర్యాదు? మరి అంత వేడి కాఫీ పోస్తే పగలకేం చేస్తుంది? దీనికొక చిట్కా వుంది. వేడిగా వుండే కాఫీ, టీ ఇలాంటివి ఏవైనా గాజు పాత్రలలో పోసే ముందే ఆ పాత్రలలో ఒక స్పూను వుంచి అప్పుడు పొయ్యండి. కొంత ఉష్ణాన్ని స్పూను గ్రహిస్తుంది. గ్లాసు పగలకుండా రక్షిస్తుంది.

పేము కుర్చీ : చిన్న చిట్కా

ఆ పేము కుర్చీ బాగానే వుందిగా? మరి వాడకుండా పక్కన పడేశారెందుకు? పేము బాగా వదులై పోయిందంటారా? ఇంత మాత్రానికే పనికిరాదని ఇలా పారవేయడమేనా? చెప్పినట్టు చేస్తారా? మీ కుర్చీ మళ్ళీ బాగవుతుంది. వేడినీళ్ళతో ఆ పేమును బాగా తడపండి. ఆ తర్వాత ఆ కుర్చీని కడి అరేదాకా ఎండలో వుంచండి. ఇప్పుడు ఆ పేము చూడండి. ఎలా బిగుతుగా తయారైందో?

వంటయింటి సమస్యలు

ఏదైనా బొషరంలోకి జరిగిన పాలు కాచాలంటే, మామూలు పాలలో ఒక చెంచాడు వినిగర్ కలిపితేదాకా పాలు విరిగిపోతాయి. నిమ్మరసంపిండినా సరిపోతుంది.

పళ్ళను కాని టొమాటోలనుకాని వల్చని ముక్కలుగా తరగాలంటె రంపపుపళ్ళుండే చాకు ఉపయోగించండి. తరిగేటప్పుడు ముక్కలు చాకుకు అంటుకోకుండా వుండాలంటే ఆ చాకుకు వెన్న పూయండి.

మొక్కల పెంపకం కొన్ని చిట్కాలు

మొక్కలకు నీళ్ళు పోయడం అవసరమా? కాదా? అని తెలుసుకోవాలంటే ఆ మొక్క మొదట్లో ఒక సూది గుచ్చండి సూది బయటకి తీసినప్పుడు దానికి ఏ మాత్రం మట్టి అంటుకోకుండా వుంటే వెంటనే నీళ్ళు పోయడం అవసరం అన్న మాట.

మొక్కలకు తెగులు పోకిందనుకోండి. ఆ మొక్కలపై ఆవపొడి చల్లండి. పురుగులు బయటికైనా వస్తాయి. లేకపోతే చావనైనా చస్తాయి.

వాడని గులాబి

పూలు ఎక్కువకాలం వాడకుండాచూడడం ఎలా? చెట్టునుంచి పూలుతెంపి అలంకారం కోసమని 'ఫ్లవర్‌వేజ్'లో వుంచితే కొద్ది సేపటికే అవి వాడిపోతాయి. అందుకని అవి ఎక్కువకాలం వాడకుండా వుండాలంటే చెట్టునుంచి తెంచిన వెంటనే వాటి కాడను కాల్చి, ఆ తర్వాత ఫ్లవర్‌వేజ్‌లో వుంచితేసరి! బాగా కాలాగా వుంటాయి.

—రచన

రష్యన్ గూఢచారులు

(Iవ పేజీ తరువాయి)

దారం ఎంపినందుకు కాని విచారించలేదు. వాడు అలా కలుసుకుంటూనే వచ్చారు.

అణుశక్తి గురించి తద్వారా అణుబాంబు తయారుచేసే విధానాన్ని గురించి ఏమీ తెలియని రష్యా కూడా చివరకు 1962 నాటికల్లా అణుబాంబును తయారుచేసేస్థితికి రాలిగిందంటే దానికికారణం ఫస్‌మరియు గోల్డ్ లే!

అన్నీ అమెరికా ఇంజనీర్ల ప్లానులే! ప్రతి ఫార్ములా కూడా రష్యాకు అమెరికా నుంచి అందినదే!

రోజులు గడుస్తున్న కొద్దీ "అటామిక్ బాంబ్ ప్రాజెక్టు" నుంచి ముఖ్యమైన రహస్యాలు "లీక్" అవుతున్నాయనే సందేహం అధికారులకు కలిగింది.

అందుకు తగ్గట్టే రష్యాలో వున్న అమెరికా గూఢచారులు కూడా బాంబు రహస్యాలు రష్యాకు దిగుమతి అవుతున్నాయనే వార్తను ధృవీకరించారు.

ఇకనేం! అనుమానం రావడమే తడవుగా ఎఫ్ బి ఐ సంస్థ రంగంలోకి అడుగుపెట్టింది. అతి ఎటిష్టమైన వలలు వన్ను కంపెనీలోని ప్రతి ఒక్కడిని నీడలా వెంటాడి. ఎలాంటి హడావుడి చేయకుండా రెండు సంవత్సరాలపాటు రహస్య పరిశోధన సాగించింది.

1950 జనవరి నాటికల్లా అధికారులు అనుమానం డాక్టర్ ఫస్‌పై పడింది. చివరకు 'బ్రిటిష్ కౌంటర్ ఇంటెలిజన్స్' శాఖగా పేరుపొందిన ఎం. ఐ–5 అధికారుల సహకారంతో క్లాస్‌ఫస్‌ని జనవరి 24న అరెస్ట్ చేయగలిగారు.

డాక్టర్ ఫస్. తానుఅరెస్టుకావడంతోటే, సందేహించకుండా తన నేరాలన్నీ ఒప్పుకున్నాడు. తనకు తోడుగా మరొకరు వుండేవారని, అతని పేరు తనకు తెలియదని, అయితే, అతడుబయటికంపెనీలో కెమిస్ట్‌గా ఉద్యోగం చేస్తున్నాడని చెప్పాడు

నిజానికి ఫస్‌కు 'హేరీగోల్డ్' పేరు కూడా తెలియదు. వారు కలుసుకునేటప్పుడల్లా మారు పేర్లతో తిరగడమే అందుకుకారణం

అయితే, అమెరికా పోలీసులకు రెండవ అనుమానితుడు ఒక "కెమిస్ట్"గా వుంటున్నాడన్న ఒక్క "క్లూ" చాలనిపించింది. తీగ దొరికితే దొంకంతా కదిపే సమర్థులు అక్కడి ఏజెంట్లు.

ఇకనేం! ఎఫ్. బి. ఐ. అధికారి జార్జ్ హోవర్ కూడా స్వయంగా పరిశోధనలోకి దిగాడు.

వాషింగ్టన్, న్యూయార్క్, తదితర ముఖ్యపట్టణాలలో మొత్తం కెమిస్టులు 1,500 మంది దాకా వున్నారని తేలింది.

ఆ మొత్తం 1,500 మందిని సీక్రెట్ పోలీసులు కలుసుకొని రహస్యంగాను, బహిరంగంగాను వారిని గురించి దర్యాప్తు చేస్తూవచ్చారు. ప్రతి సైంటిస్ట్ ఫొటోను లండన్‌కు పంపి డాక్టర్ ఫస్‌కు చూపించి గుర్తుంటే ఎర్పాట్లు చేశారు.

చివరకు 1950 మే 15న ఎఫ్ బి ఐ ఏజెంట్స్ ఫిలడెల్ఫియా పట్టణంలోని ఒకానొక జనరల్ హాస్పిటల్‌లో కెమిస్టుగా వుంటున్న 'హేరీ గోల్డు'ను అనుమానంమీద అరెస్టు చేయగలిగారు.

మరికొన్ని రోజుల పరిశోధన అనంతరం హేరీగోల్డు తాను వెదుకుతున్న గూఢచారిగా పోలీసులు నిర్ధారణ చేసుకున్నారు.

చివరకు జులై 20న గోల్డు తన నేరాలన్నీ అంగీకరించడంతో కేసు కోర్టు కెక్కింది.

1950 డిసెంబరు తొమ్మిదిన శేదీన డిస్ట్రిక్ట్ జడ్జి జేమ్స్ పెక్ గ్రానరీ. "హేరీ గోల్డ్" కు 30 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు.

డాక్టర్ క్లాస్ ఫస్‌కు 44 సంవత్సరాల శిక్ష విధించారు.

నేడు రష్యాదేశం అణుబాంబుల విషయంలో అమెరికాతో సరిసమానంగా పోటీ పడగలుగుతున్నందుకు దానికి కారణం వీళ్ళేద్దరే! రష్యా వీళ్ళిద్దరికే ఎంతైనా ఋణపడి వుంది!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఇరిగేషన్ (పవర్ డిపార్టుమెంటు)

కృష్ణా, గోదావరి డెల్టా డ్రెయినేజ్ స్కీము

Lr No. D5/D2/F. 16(T)/1349. M. Dt. 22-3-77

టెండరు నోటీసు నెం. 55/76-77

దిగువ తెలియపర్చబడిన పనికొరకు విడివిడిగా సీలుచేసిన టెండర్లు డివిజనల్ కంట్రాక్టర్లు క్లాస్ I&II వారినుండి 28-4-1977 తేదీ సా॥ గం 3.00లు వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంట్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారిచే కోరబడుచున్నవి. టెండర్లు తెరిచి అదేరోజు సా॥ గం 4.00 లకు అప్పటికి హాజరుకాగల టెండరుదార్లు లేదా వారి అధికారియత ప్రతినిధుల సమక్షములో తెరవబడును

క్రమ సంఖ్య	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ చలాను లేక బ్యాంకుడ్రాఫ్టు రూపంలో	ఎర్నెస్టుమనీ డిపాజిట్ బ్యాంక్ గ్యారంటీ రూపంలో	కంప్లీషన్ టైము	టెండరు ఫారం అమ్మే చివరి తేదీ	టెండరు ఫారం వెల (తిరిగి చెల్లించబడదు)
1.	పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి తాలూకాలోని నాగిరెడ్డిగూడెం సమీపమున తమ్మిలేరు రిజర్వాయరు స్కీము పవర్ వర్కు: లింక్ ఛానల్ మరియు పైలాట్ ఛానల్ కి.మీ. 0.00 నుంచి 1.10 కి మీ.వరకు ఎక్స్‌కావేషన్	రు. 12,000/–	రు. 8,000/–	8 నెలలు	రు పై 41-70

1. టెండర్లు సీలుచేసిన కవరులో పెట్టి కవరుపై టెండరుదారుని పేరు మరియు పని యొక్క పేరు వ్రాసి, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేర పంపాలి.
2. టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 19-4-77
3. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తమ్మిలేరు రిజర్వాయరు డివిజన్ (న్యూ), ఏలూరు, పశ్చిమగోదావరి వారిపేర "88.2 P. W. Remittances - P.W. III Other remittances" హెడ్ క్రింద ట్రెజరీలో చెల్లింపు. అందుమీదట పొందిన చలానా, టెండరు షెడ్యూళ్ళకొరకు పెట్టుకొనే దరఖాస్తుకు జతపర్చాలి. కంట్రాక్టరు రిజిస్టరు అయినట్లు చూపు ధృవపత్రము, టెండరు షెడ్యూళ్ళకొరకు పెట్టుకొనే దరఖాస్తుతో జతపర్చాలి.
4. టెండరు షెడ్యూళ్ళు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయము నుండి 21-4-77 నుంచి 28-4-77 వరకు కార్యాలయం పనిచేయు దినములలో, పని గంటలలో స్వయంగా పొందవచ్చును.
5. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరువారు రిజర్వు చేసుకొని వున్నారు.

(సం) ఎస్. వి. లక్ష్మీపతిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, మదనపల్లి
రెండవ టెండరు నోటీసు

Rc 10/77 Date: 14-3-1977

ఇందు మూలముగా తెలియచేయడమేమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మదనపల్లి మార్కెటు యార్డునందు నిర్మించు ఈ క్రింద తనపరచిన పనులకుగాను వాటి కెదురుగా తెలియుపరచిన ట్రస్సులు, ఆర్. ఎస్. జె. కాలములు వగైరాలు వరపరా చేయుటకు మరియు దిగుమతుటకు సీలు వేయబడిన టెండరు కొటేషన్లు కోరడమైనది.

ఇందు విషయమై ఆసక్తిగలవారు వారందరూ సీలువేయబడిన నిర్ణీత టెండరు పెడ్యూళ్ళను కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ, మదనపల్లి వారు 4.4.77 సా॥ 4.00 గం.ల వరకు తీసికొందురు. సదరు టెండరు కొటేషన్లను ఆమోదించుటకు లేదా ఎట్టి కారణములు లేకయే తిరస్కరించుటకు ఆం.ప్ర మార్కెటింగ్ సంచాలకులు హైదరాబాదువారు అధికారము కలిగియుందురు. ఈ విషయములో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

వరుస నెం.	పని వివరము	కావలసిన సామానులు	టెండరు షెడ్యూలు ఖరీదు
1	2	3	4
1.	కవర్డు ప్లాటుఫారము 100'×40' రెండు	i ట్రస్సులు ii R.S.J. కాలములు మొ॥	20–80
2.	గోదాములు 60'×30' (నాలుగు)	ట్రస్సులు	20–80

1. పై పనులకు సంబంధించిన స్పెసిఫికేషనులు మరియు ఇతర వివరములు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము మదనపల్లె పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.
2. టెండరు ఫారములకొరకై చెల్లించిన మొత్తము ఎట్టి పరిస్థితులలో

"అదాలత్"లో వహీదా

"జరుగుతున్న కథ"

ఏలాగైనా మోసంతో పత్నపై కక్షతీర్చు కొందామనుకొన్నాడు రవి. తన కెన్నడూ ఉనికి అనేదే లేదని భావించిన అమాయక స్నేహితుడు దుర్బోధనలతో చెలి ఒడిగి తమ్మి అల్లరి చెయ్యడానికి పూనుకొన్న రవిని తన మంచితనంతో పశ్చాత్తాపంలో పడేస్తుంది పద్మ. నీతివంతుడుగా మార్చి వేస్తుంది. రవిగా చంద్రమోహన్, పద్మగా సుమిత్ర నటించిన వెంగమాంబా మూవీస్ వారి 'జరుగుతున్న కథ' చిత్రంలో ఇంకా రాజబాబు, దేవదాసు, సుధీర్, సారథి, కె. విజయ, అతిథినటుడుగా తాపు గోపాలరావు నటిస్తున్నారు.

కథ జి. ఎస్. మూర్తి, మాటలు ఆర్. వి. ఎస్. రామస్వామి, సంగీతం సత్యం, ఛాయాగ్రహణం కె. ఎస్. మణి నిర్వహించిన ఈ చిత్రానికి దర్శకుడు జి. శేషగిరిరావు నిర్మాత శ్రీ పి. వెంగళ రెడ్డి. ఏప్రిల్ ఒకటిన ఆంధ్రలో సుగుణా ఫిలింస్ ద్వారా విడుదల. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల వంపిణీదారులు శ్రీనివాస ఫిలింస్, కాదేవల్లిగూడెం.

"చిత్రాలలో వాస్తవికతను ఆదరించడం ప్రేక్షకులు అలవరచుకోవాలి"-వాణిశ్రీ

"ఉత్తమ చిత్రాలు తెలుగులో రావడం లేదని, అవాస్తవికతను ప్రతిబింబించే చిత్రాలు తెలుగులో పెట్రేపెడుగుతున్నాయని నిర్మాతలను, దర్శకులను నిందించడం సమంజసంకాదు. ఉత్తమ అభిరుచులతో, వాస్తవిక సంఘటనలను, పాత్రలను చూడడానికి మన ప్రేక్షకులు అలవాటుపడిన వారు తెలుగులో తప్పక ఉత్తమ చిత్రాలు వస్తాయి" అని నటి వాణిశ్రీ అన్నారు.

గత నెలరోజులుగా విశాఖపట్నం పరిసరాలలో శ్రీకృష్ణ పిక్చర్స్ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ పూర్తిచేసుకొని మద్రాసు తిరిగి వెళ్ళిపోతున్న సందర్భంలో స్థానిక "సన్-ఎన్-సీ హోటల్"లో "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో వాణిశ్రీ ఇష్టాగోష్ఠి జరుపుతూ, "సినిమా ఒక కథ" అని మనం పదే పదే అంటున్నా, అది భారీ పెట్టుబడితో జరిపే వ్యాపారం అని మనం మరువకూడదు అని అన్నారు. నటి అక్షయ, ఇరవై అక్షరాలు పెట్టుబడిపెట్టి చిత్రం తీసినపుడు, పెట్టుబడిని నష్టపోవడానికి ఎవరూ సిద్ధపడరు. ప్రేక్షకులు కొన్ని అవాస్తవిక దృశ్యాలను, అవాస్తవిక సంఘటనలను చూడడానికి అలవాటు పడిపోయారు. అవి లేని చిత్రాలు ప్రేక్షకులు చూడడం లేదు. కనుక నిర్మాతలు కూడా అటువంటి చిత్రాలను నిర్మించడానికే ఎగబడుతున్నారు" అన్నారు వాణిశ్రీ.

"ఉదాహరణకు, వాణిశ్రీ ఉత్తమ నటి అని మీరు అంటా అన్నా వాణిశ్రీని గ్లామర్ పాత్రలో చూడడానికే ప్రేక్షకులంతా అభిలషిస్తారు. ఒక వృద్ధురాలి పాత్ర, చింకిపాతలు ధరించిన బికారి పాత్ర ధరిస్తే ప్రేక్షకులు చూడరు. వాణిశ్రీ అందంగా అలంకరించుకొని, ఏ నాగేశ్వరరావుగారితోనో అందమయిన పూదోటలలో, డ్యూయెట్లు పాడుతూ వుంటే చూడాలని అభిలషిస్తారు. కథలో అటువంటి ఘట్టాలకు స్థానం లేకపోతే, కవిసం "డ్రీమ్‌సీన్" అయినా సృష్టించి నిర్మాతలు చూపించవలసి వస్తున్నది. దీనివల్ల వాస్తవికతకు దగ్గరగా వుండవలసిన కథ అవాస్తవికంగా తయారవుతున్నది అని ఆమె అన్నది.

"తెలుగు సినిమాలు అన్నీ ఒకే మూసలో నుంచి వచ్చిన బొమ్మలు అవుతున్నాయి. మన ప్రేక్షకులకు చిత్రంలో ప్రేమఘట్టాలు వుండాలి, పెళ్ళి హాస్యం వుండాలి, ఏడుపులు, పెడబొబ్బలు వుండాలి. ప్రేయసీ ప్రియులు విడిపోయి, కష్టాలపాలయి, మళ్ళా కలుసుకోవాలి, మధ్యలో కొన్ని సెంటిమెంట్లను కూడా విధిగా పాటించాలి. ఇవి అన్నీ వుండాలి అంటే అక్షర వాస్తవికానికి దూరంగా పోతవచ్చు. పాత్రలను అభినయించే నటులను చూడడానికే మన ప్రేక్షకులు అలవాటు పడ్డారుకాని, కథలోని పాత్రలను చూడగలిగే అలవాటు ఇంకా అలవడలేదు" అన్నారు వాణిశ్రీ.

సినీరంగంలో శరత్‌సాహిత్యం

శరత్‌బాబు సృష్టించిన పాత్రలు అంటే తనకు ఎంతో మోజు వుందని అంటూ, వాణిశ్రీ ఇలా అన్నారు: "శరత్ రచనలలో చిత్ర నిర్మాణానికి అర్హమైనవి ఇంకా అనేకం వున్నాయి. శరత్ సాహిత్యం అంటానేను చదివాను, అయితే ఆయన రచనలు కొన్ని నేడు సినిమాగా తీయడానికి ఇబ్బంది కలుగచద్దునను కుంటాను ఎందుకంటే, సమాజంలో నాటి సమస్యలు నేడు లేవేమోనని నాకు అనిపిస్తుంది. సమాజంలోని అనాచారాలను గురిఅవుతూ, తమలో తామే కుమిలుతూ అమాయకంగా గడిపే పాత్రలు శరత్ కథలలో మనకు ఎక్కువగా కనిపిస్తాయి. అటువంటి సున్నితమయిన పాత్రలను అవగాహన చేసుకోవడానికి ఉత్తమ అభిరుచులు కల ప్రేక్షకులు వుండాలి. సమాజంలోని అనాచారాలను ఎప్పటికప్పుడు ఎదిరించేపాత్రలను చూడడం అలవాటుఅయిన ప్రేక్షకులలో ఇటువంటి పాత్రలను అవగాహనచేసుకోవడంకష్టం' అన్నారువాణిశ్రీ. 'అయినా శరత్‌సాహిత్యంలో సినిమా తీయడానికి ఇంకా చాలా కథలు వున్నాయి'అని కూడా వాణిశ్రీ అన్నారు.

శిక్షణసంస్థలు: ఉత్తమనటులు

"ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్" శిక్షణవల్ల ఉత్తమ నటులుగారూపొందడానికిఅవకాశం వుందా? అనే ప్రశ్నకు, నటనలో ప్రాథమిక కళ నేర్పుతారు. ఆ తరువాత నటులు కాగలరని వాణిశ్రీ అన్నారు.

"నన్ను ప్రేమించు"లో విశాలి, జగదీష్

"వర్తమాన నటీమణులు జయప్రద, జయచిత్ర, జయసుధ మొదలైనవారి గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించగా, మద్రాసులో తెలుగు చిత్రాలు చూడడానికే మాకు అవకాశం లేదు. స్టూడియోలలో అప్పుడప్పుడు "ప్రివ్యూ"లు ప్రదర్శించినా, అన్నిటికి వెళ్ళడానికి మాకు అవకాశం వుండదు. కనుక వారిని గురించి నేను ఎలా చెప్పగలను? అన్నారు.

"హీరో వర్‌షిప్"

"తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్లు అనేకమంది కొత్తవారు వస్తూ వుండగా, హీరోలు ఎక్కువమంది రాకపోవడానికి కారణం ఏమిటి? అని ప్రశ్నించగా, "దక్షిణ భారతంలో "హీరోవర్‌షిప్" ఎక్కువగా వుంది. హిందీ ఫీల్డులో ఈ హీరోవర్‌షిప్ లేదు. కనుక హిందీలో అనేకమంది కొత్త హీరోలు వస్తున్నారు. అదికాక, హీరోయిన్లకు ప్రధాన ఆస్తి "గ్లామర్" అది వది లేక వదిహేను సంవత్సరాల కంటే ఎక్కువకాలం వుండదు. హీరోకు గ్లామర్ ప్రధానం కాదు కనుక వారు 25 లేక 30 సంవత్సరాలు తెరపై నిలుస్తారు" అన్నారు.

ఏడాదికి ఎన్ని చిత్రాలు?

"ఏడాదికి ఎన్ని చిత్రాలలో నటిస్తారు?" అని ప్రశ్నించగా, "ఏడాదికి ఇన్నిచిత్రాలు అనే నియమం నేను పెట్టుకోలేదు. నాకు నచ్చిన పాత్ర దొరికితే ఎన్ని చిత్రాలలో నయినా నటిచేస్తాను. పాత్రలు నచ్చకపోతే వదులుకుంటాను" అన్నారు.

విశాఖపట్నం వాతావరణం తనకు బాగా నచ్చిందని, ప్రేక్షకుల తెలివితక్కువతనం, ఇక్కడ అన్ని ప్రదేశాలు చూడడానికి తనకుఅవకాశంకలుగలేదని ఆమెఅన్నారు. చిత్రం షూటింగ్‌లేని కాలంలో, సముద్రపు ఒడ్డున వున్న "సన్-ఎన్-సీహోటల్"లోనే గడపుతూ వచ్చినని వాణిశ్రీ అన్నారు.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, విశాఖపట్నం.

"బంగారు బొమ్మలు"లో నాగేశ్వరరావు

"అత్తపోర్దు"

కోడలిని స్వంత కూతురుగా చూచుకోవలసిన అత్త గయ్యాళిగా తయారయింది. ఇల్లు-ఇల్లాలు స్వర్గమని, తల్లి దేవత అని అనుకున్న కొడుకు అత్త కోడళ్ళ తగాదాల మధ్య సతమతమవుతున్నాడు.

కట్టుకున్న భర్త, తన్నుకొడుకు అవినీతి పరులతో చేతులు కలిపారని తెలిసినవుడు ఆ ఇల్లాలు, ఆ తల్లి ఏ విధంగా తమిన చెందుతారు? దానికి పరిష్కారం ఏమిటో "అత్తపోరు" చిత్రం చూస్తే తెలుస్తుంది. ఈ చిత్రంలో వాణిశ్రీ, జయశంకర్, లక్ష్మి వెన్నిరాడై నిర్మల, బేబీ, శకుంతల, మనోహర్, వి. కె. రామస్వామి, శ్రీనివాస్, పుల్లిరాజన్ సుందరరాజన్ మొదలైనవారు నటిస్తున్నారు.

కథ: శ్రీ కొడాలి గోపాలరావు, పాటలు శ్రీశ్రీ, దాశరథి, కొడాలి గోపాలరావు, సంగీతం: వి. గోపాలం, దర్శకత్వం: ఎ. కాశీలింగం, నిర్వహణ: శ్రీ కొడాలి గోపాలరావు, నిర్మాత శ్రీమతి కె. సుజాత.

విడుదల: సీడెడ్: శ్రీ మహావీరఫిల్మ్స్, అదోని, నైజాం. మహాలక్ష్మి ఫిల్మ్స్, భాణేపేట, కృష్ణాజిల్లా. శ్రీనివాస మూవీస్ విజయవాడ.

ఏజెంట్ వినోద్

48 అడుగుల ఎత్తున నిర్మించబడిన ఒక పంటెనపై కాదు దూకడం — ఇతర కార్లపై 46 అడుగుల ఎత్తునుంచి కాదు జంప్ వంటి స్టాట్స్ యథాతథంగా వర్గం పిక్చర్స్ ప్రైవేటులిమిటెడ్ వారి ఈస్టుమన్ కలర్‌చిత్రం "ఏజెంట్ వినోద్"లో. చిత్రీకరించారు.

మహేంద్ర సాండు ఏజంట్ వినోద్‌గా నటించిన ఈ చిత్రంలో ఆశాసచ్‌దేవ్ నాయిక. జగదీప్, రవీంద్రకపూర్, ఇఫ్తికర్, నజీర్‌హుస్సేన్, సింధూరకపూర్, కె. ఎస్. సింగ్ మున్నగువారు కూడా నటించిన ఈ చిత్రంలో హెలెన్, శీతల్, లీనాదాస్, శోభానషా, గీతాఖన్నా, రెహనా సుల్తాన్‌లు కూడా నటిస్తారు.

జామిద్, నర్సిగిరిజ్ స్క్రిప్టు అధారంగా, రవీంద్రరావల్ పాటలతో కొత్త సంగీత దర్శకుడు జంట రామలక్ష్మణుల సంగీతంతో రక్తికట్టిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో రాజ్ పిక్చర్స్ ప్రైవేటులిమిటెడ్ విడుదల చేస్తున్నారు.

అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాల్గవ ఫ్లోర్ నిర్మాణం

శ్రీ శివాజీ గణేశన్‌చే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు "అన్నపూర్ణ స్టూడియోస్"లో నాల్గవ ఫ్లోర్ నిర్మాణానికి తమిళ సినీనటుడు శ్రీ శివాజీగణేశన్ నేటి ఉదయం రెండు గంటలకు శంకుస్థాపన చేయగా, శ్రీ ఎన్. టి. రామారావు మూడవ ఫ్లోర్‌కు ప్రారంభోత్సవంచేశారు. ఇంతకూ ఫిల్మ్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ ఆవరణలో నేటి ఉదయం శంకుస్థాపన, ప్రారంభోత్సవం విరాడంబరంగా జరిగింది.

శ్రీమతి ఎన్. టి. రామారావు, శ్రీ శివాజీ గణేశన్, దర్శకుడు శ్రీ పి.పుల్లయ్య ప్రభృతులు హాజరయ్యారు.

మూడవ ఫ్లోర్‌లో శ్రీ రామారావు తమ "చాణక్య-చంద్రగుప్త" చిత్రం షెడ్యూల్ షూటింగ్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ నాగేశ్వరరావు పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలోగానీ, పరిసర ప్రదేశాలలోగానీ కోటి రూపాయల విలువచేసే అత్యాధునిక అప్‌టేట్ ముద్రణాలయాన్ని నెలకొల్పాలని నిశ్చయించినట్టు తెలిపారు. ఈ ముద్రణాలయం వచ్చే ఉగాదినాటికి ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు

ముద్రణాలయం అమెరికాలో ఎం.బి.ఎ. కోర్సు చదువుతున్న తన కుమారుడు నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

"జరుగుతున్న కథ"లో చంద్రమోహన్, సుమిత్ర

'కొడుకు కోసం'లో లాయరుగా భానుమతి

తల్లులు తమ బిడ్డలు భవిష్యత్తులో ఉన్నత పదవులలో రాణిస్తూ, నలుగురిచేత కొనియాడబడుతుంటే చూసి ఆనందించాలనే కోరుకుంటారు. కాని, కొడుకు చేయరాని చెడ్డలు చేస్తూ ఇంటి గౌరవానికి మచ్చ తెచ్చేవాడుగా వుండకూడదనే పీతిని దాటి చెప్పే రంగుల చిత్రం భరణి పిక్చర్స్ సమర్పించే సులక్షణా మూవీస్ వారి "కొడుకుకోసం" చిత్రం. ఈ చిత్రం పూర్తయింది. త్వరలో విడుదలకు సిద్ధమౌతున్నది. ఎద్మ శ్రీ భానుమతి చట్టానికి ఎటువంటి హాని కలగనీయక ధర్మాన్ని కాపాడే లాయర్‌గా నటిస్తుంది.

ఇందులో ఇంకా చెన్నిరాజై నిర్మలకుమారి, మంజుల, మనోరమ, జయశంకర్, శ్రీకాంత్, ఎమ్. ఆర్. బాను మొదలైన వారు నటిస్తున్నారు.

గుడివాడలో ఫిలింఫాన్స్ మహాసభల సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ మహాసభలు ఏప్రిల్ 9, 10 తేదీలలో గుడివాడలో జరపడానికి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ పి. నిన్న మనేని కోటేశ్వరరావు గౌరవాధ్యక్షతన జరగను. శ్రీ యుతులు తమనూరి బాపిరాజు, ఎర్నేని ఉమాప్రసాద్, అట్టూరి వెంకటేశ్వరరావు ప్రభృతులతో ఆహ్వాన సంఘం ఏర్పడి కృషిచేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ కార్యాలయం వారు తెలియజేస్తున్నారు.

"సీత గీత దాటితే"లో చక్రపాణి, శ్రీధర్

చిత్రజ్యోతి

చిత్రసమీక్ష:

"సంగ్రామ్"

విధివైపరీత్యంవల్ల రక్తసంబంధీకులు విడిపోయినా చివరికి వారి కలయిక తథ్యమని, అలాగే చెడు నశించి మంచికి జయం కలగక తప్పదని మరొకసారి నోదాహరణంగా నిరూపించిన హిందీచిత్రం ఆర్.ఎం. ఆర్ట్స్ 'సంగ్రామ్':

చట్టంనుంచి తప్పించుకోవడానికి పారిపోతున్న స్మగ్లర్ దుర్జన్‌సింగ్‌ను షాకత్ హుస్సేన్ పట్టుకుని అతని అగ్రహానికి గురి అవుతాడు. షాకత్ హుస్సేన్ కుమారుడు సలీం. అతని స్నేహితుడి భార్య ఒక కుమారుని కని చనిపోతే ఆ పిల్లవాడిని కూడా షాకత్ పెంచుతాడు. అతడేశంకర్. బిన్న సంస్కృతులు కలిగిన ఆ పిల్లలిద్దరు పెరిగి పెద్దవారవుతారు.

జైలు నుంచి విడుదలైన దుర్జన్‌సింగ్ షాకత్‌పై పగతో అతని కుమారుడు సలీంను తెలివిగా తన చేజిక్కించుకుని అల్తాఫ్ పేరుతో తన ముఠాలో వుంచుకుంటాడు. సలీంతోపాటు ఇంటికి దూరమైన శంకర్ కూడా ఒంటరిగా జీవితంతో పోరాడి సంగ్రామ్ పేరుతో చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ పెద్దవాడవుతాడు.

షాకత్ హుస్సేన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనిల్ అవుతాడు దుర్జన్‌సింగ్ నారాయణ్ దాస్ అనే ముసుగులో ప్రజలకు సేవచేసే కార్యకర్తగా చలామణి అవుతాడు. అఖిల భారత అనాథ బాలుర, అంగవికలుర సహాయ సంస్థ అధ్యక్ష పదవి ఎన్నికలలో దుర్జన్ సింగ్ సావిత్రిదేవిని హత్యచేసి ఆ హత్యను షాకత్‌పై మోపి అతడ్ని జైలుకు పంపుతాడు. పరిస్థితులు కలిసివచ్చి సంగ్రామ్, అల్తాఫ్‌లు కలసి, తమ పేర్లు కారణమై, తండ్రిపై హత్యానేరం మోపిన దుర్జన్‌సింగ్ ఆటకట్టిస్తారు.

ఇందులో అల్తాఫ్, సంగ్రామ్‌గా దాసీ దేశాప్సా, శత్రుఘ్ననిన్హాలను ఎన్నుకోవడంలోనే దర్శకుడి ప్రతిభ ద్యోతకమవుతుంది. తక్కుటి కాంబినేషన్ అని చెప్పవచ్చు. అవధుల పేరకు అందరునటించారు. ఇతరపాత్రలలో రంజిత్, నజీర్‌హుస్సేన్, వీనారాయ్, అరుణాఇరాని. పూర్ణిమ, భగవాన్ దాదా మొదలైన వారు నటించారు.

ఒప్పిలశ్రీ సంగీత దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో "సుల్తానా మేరానామ్' పాట హంటింగ్. కెమెరాను వి. దుర్గాప్రసాద్ చేపట్టారు.

హార్మేష్ మల్హోత్రా దర్శకత్వం ప్రతిభావంతంగా వుంది. రతన్ మోహన్ నిర్మించిన ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులకు పూర్తి వినోదాన్ని కలిగిస్తుంది. ఆంధ్రలో సుగుణా ఫిలింస్ విడుదల.

—బాబు

బాపట్లలో సుగుణాపిక్చర్స్ వర్ణచిత్రం షూటింగ్

"సుగుణా పిక్చర్స్" వారి వర్ణచిత్రం షూటింగు రెండవ షెడ్యూలు ఇటీవల బాపట్లలో జరిగింది. ఈ షెడ్యూలులో అక్కినేని నాగేశ్వరరావు, మిక్కిలినేని, పి.జె. శర్మ మరికొంతమంది నటులు పాల్గొన్నారు. "హరి ఓం హరి ఓం' అనే అత్రేయ గీతాన్ని అక్కినేని తదితర నటులతో ఇక్కడి చిత్రీకరించారు.

అక్కినేని నాయకుడుగా, వాణిశ్రీ నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య కాంచన, విజయలలిత, జయమాలిని, హలం, సారథి, మిక్కిలినేని, పి.జె. శర్మ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. శ్రీ వి. మధుసూదనరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి అత్రేయ మాట పాటలను, కె విమహాదేవన్ సంగీతం, పి యస్. వెంకటాచలం కెమెరా, ఆర్ శ్రీనివాసరావు సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు. శ్రీ యం. శేషగిరిరావు నిర్మాతగా, శ్రీ హరిశ్చంద్రరావు నిర్మాణ నిర్వాహకుడుగా తయారయ్యే ఈ చిత్రం జూన్‌లో పూర్తిద్వారా విడుదల.

'కులమెందుకు?'

శ్రీ పిజ్జపు సోమేశ్వరరావు (సోమనాథ్ పైనాన్షియల్ కార్పొరేషన్ సమర్పించు నారాయణస్వామి ఫిల్మ్స్"కులమెందుకు?" చిత్రానికిగాను

"వింగికి లేదు-నేలకు లేదు
గంగకు లేదు-గాలికి లేదు
మనిషికి-కులమెందుకు
మంచికి కులమెందుకు?"

అనే పాటను ఎ.వి ఎం.లో ఇటీవల రికార్డు చేశారు.

ఈ చిత్రంలో నరసింహరాజు, జయలక్ష్మి (పటాపట్) నాయకా నాయికలుగా నటిస్తున్నారు. వీరుకాక ఈ చిత్రంలో నటించడానికి రాజశ్రీ, అంజలిదేవిలను ఇంతవరకు ఎన్నిక చేశారు. మిగిలిన వారిని కూడా నిర్ణయించి త్వరలో షూటింగు జరుపనున్నారు

కథ-పాటలు, మాటలు: శ్రీ కొడాలి గోపాలరావు, సంగీతం: శ్రీ వి గోపాలం కెమెరా: శ్రీ వి ఎస్. ఆర్. కృష్ణారావు, నిర్వహణ: శ్రీ కొడాలి గోపాలరావు, దర్శకత్వం: శ్రీ వైకుంఠ రామశర్మ, నిర్మాత: శ్రీ కె. ఉపేంద్రరావు, సమర్పణ శ్రీ పిజ్జపు సోమేశ్వరరావు.

చిత్రసమీక్ష

'సబ్ సేబడా రుపయ్యా'

ప్రపంచంలో రూపాయికున్న విలువ మరిదేనికి, చివరికి మానవుడి పరువు ప్రతిష్ఠలకు కూడా లేదనే సత్యాన్ని దాటి చెప్పిన చిత్రమే బాలాజీ కళాసుందర్ చిత్రం 'సబ్‌సే బడా రుపయ్యా'.

అమితాభ్‌రాయ్ కోటీశ్వరుడైన యువకుడు. అడిగినవారికి లేదనకుండా సహాయం చేస్తుంటాడు. అతడి ధార్మిక స్నేహితుడు నేకిరామ్‌కి ఇది నచ్చదు. ఈ విషయమై ఇద్దరికి వాదోపవాదాలు జరుగుతుంటాయి. ఇదివరకే ధనిరామ్ కుమార్తె సునీతతో అమితాభ్ వివాహం నిశ్చయిస్తారు. పెద్దలు డబ్బు లేనివారిని సమాజంలోకి రాకుండా చేయడం, ఇతరులకు దానధర్మాలు చేసినవారిని కూడా త్రిప్పికొడుతుందని అమితాభ్‌కి తెలియచెప్పి దాటికి నేకిరామ్ ఒక చక్కటి నాటకం ఆడతాడు. చిత్రం ముగింపులో నేకిరామ్ తను ఎందుకు ఆ విధంగా చేసింది చెబుతాడు.

ఇందులో నేకిరామ్‌గా మెహమూద్. అమితాభ్‌గా వినోద్ మెహ్రా ప్రతిభావంతంగా నటించారు. జీవన్, ఆగా, సుందర్, పోల్సన్, ఫరీదాజలాల్, మౌసమీ ఛటర్జీ ఇతర పాత్రలలో నటించారు.

సంగీతాన్ని రామమనోహర్ సమకూర్చారు రామనాథన్ దర్శకత్వం వహించారు. రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ నెల 25న ఆంధ్రలో విడుదల చేసిన ఈ చిత్రాన్ని ఇటీవల పత్రికలవారికి ప్రివ్యూ ప్రదర్శించారు.

'సింగన్న శపథం'

జయలలిత, శివాజీగణేశన్, నాగేష్, మత్తురామన్, మనోహర్, విజయకుమారి, జయకుమారి మున్నగు నటీనటులు నటించిన 'సింగన్న శపథం' చిత్రం (ఈస్ట్‌మన్ కలర్) రూపొంది విడుదలకు సిద్ధమైంది. శ్రీ ఉదయాంబిక మూవీస్ పతాకం కింద నిర్మించబడిన ఈ చిత్రంలో కాశ్మీర్ ప్రకృతి సౌందర్యం ప్రేక్షకులను ముగ్ధులను కావిస్తుంది. శివాజీగణేశన్ ధరించిన వీరోచిత పాత్ర, జయలలిత శృంగార నటన ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకోగలవు రాజశ్రీ మాటలు — పాటలు: ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీతం, పి. మాదవన్ దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రానికి నిర్మాత ఆర్. ఎం. సుబ్రమణియన్.

శ్రీ సత్యజిత్‌రాయ్ హిందీ చిత్రరంగం ప్రవేశం

ప్రపంచ ప్రఖ్యాత దర్శకనిర్మాత సత్యజిత్‌రాయ్ మొట్టమొదటిసారిగా హిందీలో ఒక చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇంతవరకు ఆయన తన మాతృభాష బెంగాలీలోనే చిత్రాలు నిర్మించారు. ఇది హిందీలో చిత్రనిర్మాణం కావించడానికి ఆయనఅంగీకరించలేదు. అయితే కాలంతో పాటు ఎన్నోవిషయాలలో మార్పు వచ్చింది. హిందీ సినిమా తీయాలనే కోరిక ఆయనలో చిగురించింది

మాతృభాష కాకపోయినప్పటికి హిందీలో సైతం చిత్రం నిర్మించగలననే ఆత్మవిశ్వాసం ఈ వయస్సులో ఆయనలో పెంపొందింది. హిందీ చిత్రాలకు మార్కెట్ చాలా విస్తృతంగా వుండడం కూడా ఈ పరిణామానికి దారి తీసి వుండవచ్చు. అయితే ఆయనకు మొదట ఒక ఇబ్బంది ఎదురైంది. అదే తగినంత ధనం అవసరమైన నటులకు సంబంధించిన లోటు. అయితే సత్యజిత్‌రాయ్ చిత్రానికి పెట్టుబడి పెట్టడానికి చిత్ర నిర్మాత సురేష్ జిందాల్ అంగీకరించడంతో ఈ సమస్య పరిష్కారమైంది.

సామాన్యంగా హిందీ సినిమాలు చాలా ఎక్కువ ఖర్చుపెట్టి తీస్తారు. సత్యజిత్‌రాయ్ దర్శకత్వం వహిస్తున్న 'షత్రంజ్ కే ఖిలారి' (చదరంగపు ఆటగాడు) చిత్రానికి కనీసం 15 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని

(మిగతా III వ పేజీలో)



"గడుసు అమ్మాయి"లో జయసుధ పాల్గొన్న ఒక సన్నివేశం

"రాజా కోరిన రోజా"లో వాణిశ్రీ, శివాజి

వచ్చే ఏడాది నీటిపారుదల పథకాలకు 107.17 కోట్లు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు 140 కోట్లు

(1వ పేజీ తరువాయి)

నుంచి రావలసిన ధాన్యం లెవీ రద్దు చేయడం జరిగింది. దీనికితోడు దెబ్బతిన్న ప్రాంతాలలో భూమిశిస్తు రెమిషన్ కూడా ఇచ్చారు. భూమి శిస్తు తక్కావీ ఋణాల వసూళ్ళు ఈ ప్రాంతాలలో వాయిదా వేయబడినవి. బాధితుల పునరావాస కార్యక్రమాలకోసం అవస్థాల తక్కావీ ఋణాలు మంజూరు చేయబడినవి. ఖరీఫ్ రబీ పంటల విషయంలో స్వల్పకాలిక ఋణాలు మంజూరు చేశారు.

బ్యాంకులనుంచికూడా ఋణాలు పొందడానికి వీలుగా పథకాలు రూపొందించడం జరిగింది. సహకార బ్యాంకులు, వ్యాపార బ్యాంకులుకూడా ఈ పథకాలను అమలు పరచడానికి కృషి చేస్తున్నాయి. గోదావరి అనకట్టకు గండిపడిన సందర్భంగా సత్వరచర్యలు తీసుకున్నారు. గోదావరి బరాజ్ నిర్మాణంలో ధవళేశ్వరం వైపు జరుగవలసిన పనులు త్వరత్వరగా జరగడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది వచ్చే ఖరీఫ్ పంట కాలానికి తూర్పు, మధ్య డెల్టా ప్రాంతాల పొలాలకు మామూలుగా నీటి సరఫరా జరుగుతుందని అనుకుంటున్నాం.

ధరల పరిస్థితి

1973, 1974 సంవత్సరాలలో దేశమంతటా వ్యాపించిన ద్రవ్యోల్బణ పరిస్థితులు 1975 సంవత్సరం రెండవ భాగంలో పూర్తిగా అదుపులోకి వచ్చాయి. 1976 సంవత్సరం ప్రారంభంవరకు ధరలు తగ్గుముఖంగానే వున్నాయి. ఆ తరువాత ధరలలో కొంత పెరుగుదల కనిపించింది. కాని మొత్తంమీద 1975 సంవత్సరంలోని ధరల గరిష్టస్థాయితో పోలిస్తే వాటికంటే తక్కువగానే వున్నాయి.

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం

సమర్థవంతంగా, శక్తిమంతంగా సమదికోత్సాహంతో మన రాష్ట్రంలో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు జరుగుతున్న విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. ఈ కార్యక్రమం క్రింద మనం సాధించిన కొన్ని విజయాలను గురించి యీ సందర్భంగా పేర్కొనడం అవసరం.

1975–76 సంవత్సరంలో మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 94.28 లక్షల టన్నులతో మునుపు ఎన్నడూ ఎరుగనంత గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. ఇది 1972–73 సంవత్సరపు ఉత్పత్తి మీద 40 శాతం ఎక్కువ. అధిక దిగుబడి విచ్చే వంగడాలను ఎక్కువ విస్తీర్ణంలో పండించడం ద్వారాను, కొత్త కొత్త ప్రాంతాలకు నీటి సదుపాయం కలిగించడం ద్వారాను యిది సాధ్యమైనది.

1971–72 సంవత్సరంలో 2.62 లక్షల టన్నుల నత్రజని ఎరువు సేకరణజరిగింది. 1975–76 నాటికి నత్రజని ఎరువు సేకరణ 13.61 లక్షల టన్నులకు పెరిగింది. 1976–77 సంవత్సరంలో వాతావరణ పరిస్థితులు వ్యతిరేకమై రైతుల మంచి పనులు కావలసిన లేదా రద్దు చేసినప్పటికి ఖరీఫ్ పంట తరుణంలో 3.5 లక్షల టన్నుల వరకు సేకరించగలిగాం. అయినా అవసరమైతే పంపిణీ చేయడానికి ప్రభుత్వంవద్ద తగినంతసరకు నిలువలో వుంది. నిత్యావసర వస్తువులు న్యాయబద్ధంగా ప్రజలకు పంపిణీ చేయడానికి 22 వేల చౌక ధరల దుకాణాలు పని చేస్తున్నాయి. 1970 మార్చికి ముందు మన రాష్ట్రంలో 31 సూపర్‌బజార్లు మాత్రమే ఉండేవి. ఆ తరువాత కాలంలో ఇంకా అదనంగా 110 సూపర్ బజార్లు ఏర్పడ కొత్తగా తెరిచారు. నిత్యం, గోధుమ, పంచదారవంటి నిత్యావసర వస్తువులు రాష్ట్రంలోని 3,296 హాస్టళ్ళకు సరసమైన రేట్లకు సప్లయి చేస్తున్నారు. దీనివల్ల 1.42 లక్షలమంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. ఈ ప్రయోజనం పొందిన వారిలో 44 వేల మంది షెడ్యూలు కులాలకు చెందిన విద్యార్థులు. 22 వేల మంది షెడ్యూలు జాతులకు చెందిన విద్యార్థులు కూడా వున్నారు.

భూ కమతాల గరిష్ఠ పరిమితిచట్టం క్రింద 10 లక్షల 64 వేల, 4 వందల 26 ఎకరాలు మిగులు భూమిగా ప్రకటించారు, ఇందులో 79 వేల 6 వందల 11 ఎకరాల భూమిని 52 వేల 194 మందికి పంచడం జరిగింది. ఈ విధంగా భూములు పొందిన వారిలో 28 వేల 2 వందల 33 మంది షెడ్యూలు కులాలకు చెందినవారు. 9 వేల 6 వందల 44 మంది షెడ్యూలు జాతులకు చెందినవారు. 00 వేల 6 వందల 40మంది రక్షిత కౌలుదార్లకు సుమారు 4.35 లక్షల ఎకరాల భూమి భూభాగమందుల మంచి నేలగా బదిలీచేయడం జరిగింది. త్వరిత గతిలో భూములు పంచే పథకం క్రింద భూమి లేని పేదలకు సుమారు 22 లక్షల ఎకరాల భూమి పంచారు.

ఇండ్లస్థలాల పంపిణీ

షెడ్యూలు కులాలవారికి, గ్రామాలలోని ఇతర పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను సమకూర్చే కార్యక్రమాన్ని వేగంగా అమలుపరచడానికి ప్రభుత్వం పూనుకున్నది. 1975 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి 3.5 లక్షల కుటుంబాల వారికి సుమారు 90 వేల ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలుగా పంచడం జరిగింది. ఇతరుల స్థలాలలో ప్రయివేటు భూములలో ఇండ్లు వేసుకొని నివసిస్తున్నవారికి ఆ స్థలాలపై యాజమాన్యపు హక్కును సంక్రమింపజేసే చట్టం క్రింద ప్రయోజనం పొందేవారు 82 వేల మంది వరకు వుంటారని అంచనా. వీరిలో ఇప్పటికే సుమారు 50 వేల మందికి యాజమాన్యపు హక్కు లభించజేశారు.

1975 ఆగస్టు నెలలో సన్నకారు రైతులు, భూమి లేని వ్యవసాయ కూలీలు, గ్రామీణ వృత్తి పనివారు ఇవ్వవలసిన అప్పుల వసూలును నిలుపుచేస్తూ ఒక ఆర్డినెన్సు జారీచేశారు. ఇటీవలనే సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ వృత్తి పనివారు ఇవ్వవలసిన ప్రైవేటు ఋణాలను పూర్తిగా రద్దుచేస్తూ ఒక కొత్త ఆర్డినెన్సు జారీచేయడం జరిగింది. ఋణాలు తీసుకున్నప్పుడు హామీగా పెట్టిన ఆస్తులను, తాకట్టుపెట్టిన స్థిరాస్తులనుకూడా ఋణదాతల నుంచి తీసుకొని ఎవరివి వారికి ఇచ్చివేయడానికి కూడా ఈ ఆర్డినెన్సులో అవకాశం కల్పించారు.

వ్యవసాయ ఋణాలు

సహకార సంస్థలద్వారా, ముఖ్యంగా సన్నకారు రైతులకు, ఒక మోస్తరు రైతులకు పరపతి సౌకర్యాలను ఎక్కువగా కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నది. వ్యవసాయ ప్రయోజనాల కోసం ఇచ్చే స్వల్పకాలిక ఋణాల స్థాయి 1974–75 సంవత్సరంలో రూ. 42.01 కోట్ల నుంచి 1975–76 సంవత్సరంలో రూ. 55.95 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదల 57 శాతం. వర్తమాన సంవత్సరంలో ఈ మొత్తం సుమారు రు. 87 కోట్ల వరకు పెరగవచ్చునని అంచనా. సహకార రంగం ద్వారా అందుతున్న పరపతి సౌకర్యాలలో సన్నకారు రైతులకు ఒక మోస్తరు రైతులకు లభిస్తున్న పరపతి శాతం కూడ పెరుగుతున్నది. 1975–76 సంవత్సరంలో పరపతి సౌకర్యంలో వీరి వంతు 46 శాతం. 1976 ఖరీఫ్ పంట కాలంలో ఇది 55 శాతానికి పెరిగింది. సహకార పరపతి సంస్థల ద్వారా అందుతున్న సౌకర్యాలకు తోడు ఇంకా అదనంగా పరపతి సౌకర్యాల కల్పన అవసరమనుకున్న ప్రాంతాలకు సహాయం చేయడానికై మన రాష్ట్రంలో మూడు గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేశారు. సన్నకారు రైతులు, ఒక మోస్తరు రైతులు, వ్యవసాయ కార్మికులకు సహాయపడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థల మనరాష్ట్రంలో 16 జిల్లాలలో పనిచేస్తున్నవి. వీటి ద్వారా 18 వేల 3 వందల బావుల త్రవ్వకం, అభివృద్ధి, 2 వేల ఒక వంద సామాజిక నేద్యపు నీటి పారుదల బావుల త్రవ్వకం, 4 వేల 2 వందల పంపు సెట్లు పని, 16 వేల 1 వంద పాడి పశువులు, 11 వేల గొర్రెల యూనిట్లు 4 వేల 5 వందల జతల నేద్యపు ఎద్దుల పంపిణీ మొదలైన కార్యక్రమాలు జరిగాయి.

ప్రణాళిక పెట్టుబడులు

1976–77 సంవత్సరంలో అభివృద్ధి కార్యక్రమాల వేగం తగ్గకుండా నిర్వహించారు. మన రాష్ట్రపు వార్షిక ప్రణాళిక పెట్టుబడి ఈ ఏడు రు. 262 కోట్లనుంచి రు. 281.50 కోట్లకు పెరిగిన విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. కాని, ఇప్పటి అంచనాల ప్రకారం ఈఏటి వార్షిక ప్రణాళిక రు. 290.73 కోట్ల వరకు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వార్షిక ప్రణాళిక పెట్టుబడి ఇంకా 26 శాతం పెంచడం ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాల కృషి వేగాన్ని 1977–78 సంవత్సరంలో కూడా కొనసాగించడం జరుగుతుంది.

1977–78 వార్షిక ప్రణాళిక

1977–78 సంవత్సరపు వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 365.76 కోట్లు ఉంటుంది. ఈ ప్రణాళికలో నేద్యపు నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు తగినంత ఎక్కువగా కేటాయింపు జరుగుతుంది. ఈ ఏడు విద్యుచ్ఛక్తి మీద కేటాయింపు రు. 114 కోట్లు. ఇది వచ్చే ఏడు రు. 140 కోట్లకు పెరుగుతుంది. అదే విధంగా నేద్యపు నీటి పారుదల రంగానికి కేటాయించిన రు. 80 కోట్లు వచ్చే ఏడు రు. 107 కోట్లకు పెరుగుతుంది.

వివిధరంగాలకు కేటాయింపులు

సహకార రంగంలో ఈ ఏడు మొదట్లో బడ్జెట్‌లో చేసిన కేటాయింపు రు. 4.16 కోటు. తరువాత దీనిని ఇంకొక కోటి రూపాయల వరకు పెంచారు. 1977–78 సంవత్సరానికి సహకార రంగం కేటాయింపు రు. 6.50 కోట్లకు పెంచడం జరిగింది. ఈ ఏడు అంటే 1976–77 సంవత్సరానికి వీరు, విద్యుచ్ఛక్తి అభివృద్ధి రంగానికి మొదట్లో రు. 161.20 కోట్లు కేటాయించి, తరువాత దానిని రు. 194.19 కోట్లకు పెంచారు. ఈ పద్దు క్రింద వచ్చే సంవత్సరపు కేటాయింపు రు. 247.17 కోట్ల వరకు ఉంటుంది. పరిశ్రమలు, బిజినెస్ రంగానికి 1976–77 సంవత్సరంలో రూ. 8.92 కోట్లు కేటాయించారు. దీనిని 1977–78 సంవత్సరానికి రు. 11.26 కోట్లకు పెంచడం జరుగుతుంది. అదే విధంగా రవాణా సౌకర్యాల పద్దు క్రింద సుమారు రు. 6 కోట్లు పెరుగుదల వుంటుంది. అంటే, ఈ ఏటి కేటాయింపు రు. 23.42 కాగా, వచ్చే సంవత్సరంలో ఇది రు. 28.37 కోట్లకు పెరుగుతుంది. సాంఘిక, సామాజిక సేవా కార్యక్రమాల పద్దు క్రింద ఈ ఏటి పెట్టుబడి రు. 37.37 కోట్లు వచ్చే సంవత్సరంలో ఈ పద్దుక్రింద కేటాయింపు రూ. 44.18 కోట్లు వుంటుంది. సాధారణ ఆర్థిక సేవా కార్యక్రమాల పద్దు క్రింద 1977–78 సంవత్సరపు పెట్టుబడి రు. 1.78 కోట్లు. ఈ ఏడు ఇది రు. 1.20 కోట్లు మాత్రమే.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి

ఈ ఏటి వార్షిక ప్రణాళికలోనూ, వచ్చే సంవత్సరపు ప్రణాళికలోనూ కొన్ని ముఖ్యమైన రంగాలలో ప్రాజెక్టువారీగా జరిగిన కేటాయింపుల వివరాలు:

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 1976–77 సంవత్సరంలో 20 వేల ఎకరాలకు నేద్యపు నీటి పారుదల వసతులు కల్పించే లక్ష్యం నెరవేరింది. 1977–78 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు పనులకోసం రు. 37.50 కోట్లు కేటాయించారు. 1977 జులై నాటికి అదనంగా 23 వేల ఎకరాలకు నేద్యపునీటి వసతుల సౌకర్యం కల్పించబడుతుంది.

పోచంపాడు ప్రాజెక్టు కింద 1976 జులై నాటికి మొత్తం 1.55 లక్షల ఎకరాలకు నేద్యపు నీటిపారుదల వసతి కలిగే ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. 1977 జూన్ నాటికి 116 వ కిలోమీటరువరకు త్రవ్వకం పని పూర్తిచేసి, మొత్తంమీద 2.49 లక్షల ఎకరాలకు నేద్యపు వసతికలిగే ఏర్పాట్లు చేయాలని సంకల్పించారు. 1977–78 లో 20 కోట్లు కేటాయించారు.

గోదావరి బరాజ్ కోసం 1977–78 సంవత్సరానికి కూడా, రు. 11 కోట్ల మొత్తం కేటాయింపు జరిగింది. 1977 జూన్ నాటికి గండిని పూడ్చడం ధవళేశ్వరం అనకట్టను గండిపడక పూర్వం వున్న స్థితికి తిరిగి తీసుకురావడం, బరాజ్ ధవళేశ్వరం విభాగంలో ఖిగిలి వున్న 61 స్తంభాల మధ్య ప్రదేశాలలో నేల పై భాగంవరకు పునాదుల నిర్మాణం, 62 నుంచి 70 వరకు స్తంభాల పై భాగం వరకు నిర్మాణం మొదలైన కార్యక్రమాలు పూర్తిచేయాలని సంకల్పించారు.

ఇతర భారీ, మధ్య తరహా నేద్యపు నీటి పారుదల ప్రాజెక్టులు వరద నిరోధం, ముడుగు నీటి పారుదల పథకాలకు 1976–77లో రూ. 20.76 కోట్లు మొదట్లో కేటాయించి దానిని తరువాత రూ. 24.68 కోట్లకు పెంచారు.

1977–78 సంవత్సరానికి ఈపద్దుక్రింద రూ. 34.82 కోట్లు కేటాయించారు. ఇందులో తుంగభద్ర ఎగువ కాలువ రెండవ దశ పనులు, వంశధార, సోమశిల, పని మిగిలిపోయివున్నవి. కొత్తవి, మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టుమీద పనులు చేరి వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేద్యపు నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా అనేక తొడిపోత పథకాలు, గొట్టపు బావుల త్రవ్వకం పనులను ప్రభుత్వం చేపట్టింది. జరుగుతున్న సంవత్సరంలో ఈ కార్పొరేషనుకు రు. 70 లక్షలు మంజూరు చేయడం జరిగింది. 1977–78 సంవత్సరానికి కార్పొరేషను వాటా రు.5 కోటి రూపాయలు విడుదల చేయడానికి కేటాయించడం జరిగింది.

విద్యుచ్ఛక్తి పథకాలు

మన రాష్ట్రపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళిక బ్రహ్మాండంగా పెరిగింది. 1973–74 సంవత్సరంలో విద్యుచ్ఛక్తి పథకాలకోసం కేటాయింపు రు. 45 కోట్లు వుండేది. 1977–78 సంవత్సరంలో విద్యుచ్ఛక్తి రంగానికి జరిగిన కేటాయింపు రూ. 140కోట్లు. శ్రీశైలం ప్రాజెక్టుకు కేటాయించిన రూ. 32 కోట్లు కూడా దీనిలో కలిసివుంది.

1976–77 సంవత్సరంలో దిగువసీలేరు పథకంలో 100 మెగావాట్ల యూనిట్ ఒకటి క్రొత్తగా ప్రారంభించి పనిచేయడం. కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం నార్లపాడులో ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లను పనిచేయించడం మొదలగు కార్యక్రమాలకు ఉద్దేశించారు. దిగువసీలేరుయూనిట్ పనిప్రారంభించింది కొత్తగూడెంవద్ద రెండు యూనిట్లలో ఒకటి పని చేయించడానికి సిద్ధంగా వుంది. దీనిని విద్యుచ్ఛక్తి గ్రిడ్ పని ప్రారంభించిన సమయంలో ప్రారంభించాలని వుంచారు. రెండోది 1977–78 సంవత్సరంలో పని ప్రారంభిస్తుంది.

శ్రీశైలం ప్రాజెక్టు పనులు శీఘ్రంగా జరుగుతున్నాయి.

1977–78 సంవత్సరంలో కొత్తగూడెం నార్లపాడలో రెండవ యూనిట్‌తోపాటు, దిగువ సీలేరు పథకంక్రింద 100 మెగావాట్ల యూనిట్లు, రెండు నాగార్జున సాగర్ వద్ద 110 మెగావాట్ల యూనిట్ ఒకటికూడా పని ప్రారంభిస్తాయి. వీటితో సహా రాష్ట్రంలో విద్యుదుత్పాదక శక్తి 1977–78 సంవత్సరాంతానికి మొత్తం 1648 మెగావాట్ల స్థాయికి చేరుకుంటుంది బదో ప్రణాళిక ప్రారంభంలో ఇది 668 మెగావాట్లు మాత్రమే.

ఇంతవరకు మన రాష్ట్రంలో 12 వేల 5 వందల అరవై గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం వుంది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతో అమలు పరచిన కార్యక్రమంవల్ల 3 వేల 6 వందలకు పైగా హరిజన వాడలకు కూడా విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించారు. ఇంతవరకు 2.94 లక్షల వ్యవసాయపు పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి లభించింది. 1977–78 సంవత్సరంలో యింకా 1.750 గ్రామాలకు 25 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి లభింపచేయాలని సంకల్పించారు.

కమాండ్ ఏరియా అభివృద్ధి

పోచంపాడు, నాగార్జునసాగర్ ఇవి ఒక కొత్త దృక్పథంతో జరుగుతున్నవి. గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి వారి అభివృద్ధికోసం వివిధ రంగాలలో విడివిడిగా జరుగుతున్న కృషినంతటినీ సమీకృతంగా అమలు పరచడమే ఈ నూతన దృక్పథం సారాంశం.

ఈ ఉప ప్రణాళికను అమలుపరిచే సాధనాలుగా విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాదు జిల్లాలలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలను ఏర్పాటుచేశారు. చెంచు ప్రజల అభివృద్ధికోసం ఒక ప్రత్యేక పథకం అమలు జరుగుతున్నది.

1977–78 సంవత్సరపు బడ్జెట్లలో గిరిజన సంక్షేమానికి కేటాయించిన రూ. 1.92 కోట్ల మొత్తంకాక, ప్రతి రంగంలోనూ ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాలలో ఖర్చు పెట్టడానికి ఉద్దేశించిన నిధుల లెక్కకోసం ఎడిగా ఒక హెడ్ ఆఫ్ అక్కౌంటును ప్రారంభించడం జరిగింది.

సాంఘిక సేవా కార్యక్రమాలక్రింద చేసిన ఇతర కేటాయింపులలో మరికొన్ని ముఖ్యాంశాలు: పట్టణ ప్రాంతాలలో నీటి సప్లయి. మురుగునీటి పారుదలకోసం రు. 11½ కోట్లు. గ్రామీణ ప్రాంతాల నీటి సప్లయి, పారిశుద్ధ్య కార్యక్రమాలకోసం రు. నాలుగు కోట్ల 25 లక్షలు. విద్యకోసం రు. 6 కోట్ల 69 లక్షలు, వైద్య, ఆరోగ్య కార్యక్రమాల కోసం రు. 4 కోట్ల 44 లక్షలు.

వరంగల్లు, గుంటూరు పట్టణాలలో రెండువిశ్వవిద్యాలయాలు, అనంతపురంలో స్వయంప్రతిపత్తి గల పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం నెలకొల్పబడిన విషయం గౌరవ సభ్యులకు తెలిసినదే. వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల ప్రభుత్వ నిర్వహణలోకి తీసుకొనడం జరిగింది.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి

హైదరాబాదులోని నగరాభివృద్ధి సంస్థ వారు పౌర కేంద్రాలు, వివాహ గృహ నిర్మాణాలు, జంటనగరాల కోసం ఒక రింగ్‌రోడ్డు నిర్మాణం మొదలగు అనేక పథకాలను చేపట్టారు. ఇప్పుడు జంట నగరాలలో చేపట్టి నిర్వహిస్తున్న పథకాలు పూర్తి అయితే, వీటివల్ల లక్షన్నర మంది మురికివాడలలో నివసిస్తున్న పేదవారికి ప్రయోజనం కలుగుతుంది. విజయవాడ, విశాఖపట్టణాలలో పరిసర ప్రదేశాల అభివృద్ధి, గృహ నిర్మాణం మొదలగు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఆరు సూత్రాల పథకం

ఇంతవరకు మనం పరిశీలించిన వార్షిక ప్రణాళిక కేటాయింపులుకాక, ఆరుసూత్రాల పథకం క్రింద వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. 1976–77 లో ఇటువంటి ఎత్తకాలకోసం రు. 18 కోట్లు లభించింది. 1977–78లో కూడా అంతే మొత్తం మనకు లభిస్తుంది. ఇదికాక 1976–77 లో రెండు కోట్లు. 1977–78 లో రు. 3.50 కోట్లు జంటనగరాల అభివృద్ధికోసం కేటాయించారు. ఈ మొత్తంలో రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించడమే కాకుండా, నైజామ్ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్సకు అత్యంత ప్రత్యేకమైన సౌకర్యాల ఏర్పాటు కొన్ని సౌకర్యాల విషయంలో స్వల్పలోపాలు మాత్రమే కలిగిన ఇతర ఆసుపత్రుల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయి. 1977–78 లో ఈ పథకాలక్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి మొత్తం రు. 21.50 కోట్ల సహాయం అందుతుందని ఆశిస్తున్నాం.

సంస్థాగత ఆర్థిక సహాయం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కేవలం ప్రణాళిక క్రింద బడ్జెటులో అభివృద్ధి కార్యక్రమాలకోసం కేటాయించుకున్న ఆర్థిక వనరులమీదే కాకుండా, ఆర్థిక రంగానికి ఇతర మార్గాలద్వారా లభించే పెట్టుబడుల మీదకూడా ఆధారపడి వుంటుంది. కనుకనే ప్రభుత్వం వివిధ ఆర్థిక సహాయ సంస్థలతో కలిసి మెలిసి పనిచేయడం ద్వారా, వారి వద్దనుంచి అందే ఆర్థిక సహాయం రాష్ట్రంలోని ప్రాజెక్టులకు ఇంకా ఎక్కువగా అందింపజేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది.

బ్యాంకులు లేకపోవడంవల్ల అభివృద్ధికి యిబ్బందిగా వున్న కేంద్రాలను ప్రణాళిక శాఖవారు గుర్తించారు. 73 చోట్ల బ్యాంకుల బ్రాంచీలు తెరుచుకోడానికి లైసెన్సులు మంజూరుచేశారు. అయిదవ పంచవర్ష ప్రణాళిక ముగిసేలోగా ఈ విధంగా ప్రణాళిక శాఖవారు గుర్తించిన అన్ని కేంద్రాలలోను బ్యాంకింగ్ సౌకర్యాల ఏర్పాటు జరిగేట్టు చూడడానికి యిటు కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకులోను, అటు వ్యాపార బ్యాంకులలోను ప్రభుత్వం నిరంతరంగా సంప్రదింపులు జరుపుతూనే వుంది.

రాష్ట్రస్థాయిలో, సంస్థాగత ఆర్థికసహాయ సమన్వయ సంఘం ఏర్పాటు అయింది దీనికి సంబంధించి వ్యవసాయ, వ్యవసాయేతర పరపతి విషయాల కోసం రెండు ఉప సంఘాలు కూడా వున్నాయి. ఈ సమన్వయ సంఘం, దాని రెండు ఉప సంఘాలు తరచుగా సమావేశాలు జరుపుతూ రాష్ట్రంలో వివిధ ఏజన్సీల నుంచి అందుతున్న ఆర్థిక సహాయాన్ని సమీక్షిస్తున్నాయి.

పరిశ్రమలు

మన రాష్ట్రంలోని భారీ పారిశ్రామిక సంస్థలలో ఒకటైన నింగరేణి బొగ్గుగనుల కంపెనీ అయిదో పంచవర్ష ప్రణాళిక కాలంలో రూ 83.9 కోట్ల పెట్టుబడితో ఒక పెద్ద విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో జరిగిన మరొక ముఖ్యమైన సంఘటన, కాకినాడలో 200 కోట్ల పెట్టుబడితో, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో, స్థాపించదలచిన నవరత్నాల పెట్రోలియం రిఫైనరీ నిర్మాణం విషయంలో స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించడం భద్రాచలంలో ఒకటి. కర్నూలు జిల్లా సమీపంలో ఒకటి రెండు కాగితం మిల్లులు ఏర్పడబోతున్నాయి. ఈ రెండింటికి కేంద్ర ఆర్థికసహాయం సంస్థలనుంచి నిర్ణీతకాల వ్యవధి ఋణాలకోసం అనుమతి ఎత్రాలు లభించాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ తమ అభివృద్ధి కార్యక్రమాలలో ముందంజ వేస్తున్నాయి.

చేనేత పరిశ్రమకు కూడా ప్రభుత్వం చెప్పుకోదగిన సహాయం చేసింది. జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో బడ్జెటులో కేటాయించిన రు. 1.39 కోట్లు కాకుండా అదు సూత్రాల పథకం నిధుల నుంచి రు 42.17 లక్షల మొత్తం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం అందించారు. గత సంవత్సరాంతంలో సంభవించిన హోరెత్తిన తుపానుల వలన దెబ్బతిన్న ప్రాంతాలలోని చేనేత పరిశ్రమకు సహాయంగా రూ. 50 లక్షల మొత్తం ప్రభుత్వం మంజూరుచేసింది.

ఈ సంవత్సరాంతంలోగా 35 వేల మంది చేనేత పారిశ్రామికులను సహకార రంగం పరిధిలోకి తీసుకురావాలని ప్రయత్నం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ జరుపు వస్త్రాల అభివృద్ధి కార్పొరేషన్ వివిధ జిల్లాలలో మూడు వేల మంది చేనేత పారిశ్రామికులకు ప్రయోజనకరంగా 9 ఉత్పత్తి కేంద్రాలను స్థాపించింది, చేనేత పరిశ్రమ తీవ్ర అభివృద్ధి పథకం ఒకటి, ఎగుమతులకు ఉద్దేశించిన ఉత్పత్తి కేంద్రాల స్థాపన పథకం ఒకటి. ఈ రెండు పథకాలు ప్రారంభిస్తున్నారు. వీటివల్ల 5జిల్లాలలోని 11 వేల మందికి పైగా చేనేత పారిశ్రామికులు ప్రయోజనం పొందుతారు.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ కడప జిల్లాలోని తమ బ్యారైట్సు గనుల పరిశ్రమలో మరి కొంత పెట్టుబడి పెట్టి పని చేస్తున్నది. భూగర్భంలోని అస్బెస్టాస్ గనుల పరిశ్రమ కార్యక్రమం కొనసాగిస్తున్నది. మైలారం రాగి గనులలో పని సంతృప్తికరంగా సాగుతున్నది. రాష్ట్రంలోని తొళ్ళ పారిశ్రామిక కార్మికుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచే ప్రధాన ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ చర్మకార పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ స్థాపించారు.

గ్రాంట్ల పెరుగుదల

సామాజిక సంక్షేమం దృష్ట్యా కీలకమైన అభివృద్ధితరళాలను అదునీకరణం చేయడం ప్రభుత్వం విస్మరించిందంలేదు.

మధ్యతరహా, భారీ ప్రాజెక్టుల క్రింద ఎకరానికి రు. 6 నుంచి రు 9 కి 100 యకరాల ఆయకటికు మించిన చిన్న తరహా ప్రాజెక్టులక్రింద ఎకరానికి రూ. 8లు వంతున నిర్వహణ గ్రాంటులు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతంలోను తుంగభద్ర ఎగువ కాలువ ప్రాంతంలోను, మధ్యతరహా ప్రాజెక్టుల విషయంలోను సత్వర నిర్వహణ ఖర్చుల క్రింద రు 94.50 లక్షలు అడ్వాన్సు గ్రాంట్లుగా కూడా మంజూరుచేయబడింది రోడ్డు విషయంలో నిర్వహణ ఖర్చులు ఈ సంవత్సరంలో రు 10.86 కోట్ల నుంచి రు. 14 కోట్లకు పెంచారు. ఇదికాక, సత్వర రోడ్డు అభివృద్ధి కోసం ఇంకా రూ. 1.6 కోటు అడ్వాన్సు గ్రాంటు కూడా మంజూరుచేయబడింది భవనాలకు జరుగవలసిన చిన్న చిన్న పనుల కోసం రు 88 లక్షల కేటాయింపు జరిగింది.

స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే సహాయక గ్రాంట్ల విషయం పునఃపరిశీలించి రహదారుల విషయంలో ఉన్న 50 పైసల గ్రాంటును 60 పైసలకు పెంచడానికి, 25 పైసల పరిశీలన గ్రాంటు ఎంచాయితీల విషయంలో రూ పాయికి, ఎంచాయితీ సమితుల విషయంలో 50 పైసలకు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది. మున్సిపాలిటీలలో పనిచేసే సిబ్బంది కరవుభత్యం, జీతాల స్కేళ్ళు పెంచడానికి వాటికి అయ్యే ఖర్చులో సగం గ్రాంటుగా ఇవ్వడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు 1977–78 బడ్జెటులో తగిన కేటాయింపు జరిగింది.

ప్రభుత్వ ఆసుపత్రులలో లోపలి రోగులకు సంబంధించిన మందులు, భోజనపు ఖర్చుల విషయంలో అదనంగా రు. 1.40 కోట్లు కేటాయించారు. దీనికితోడు ప్రభుత్వ ఆసుపత్రులలో బయట చికిత్స చేసుకునే రోగుల మందులకోసం రు. 75 లక్షలు కేటాయించారు ఎక్కువ వైద్యశాలలు, చికిత్సా కేంద్రాలకు ఎక్కువగా మందులనుసప్లయి చేయడంకోసం రు 30 లక్షలు మంజూరు చేశారు.

ప్రభుత్వోద్యోగుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ఆయా సమయాలలో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నది.

కోర్టుల భవనాలతో సహా వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి రు. 1.50 కోట్లు కేటాయించారు. కొత్తగా కోర్టులను ఏర్పాటు చేయడానికి రు. 10 లక్షలు కేటాయించారు. పోలీసు శాఖలోని పోలీసు బలగాన్ని అధునికీకరణ చేయడంకోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రు. 30 లక్షలు కాక రాష్ట్ర ప్రభుత్వపు వనరుల నుంచి రు. 50 లక్షలు కేటాయించడం జరిగింది అగ్నిమాపక శాఖలోని పాత వాహనాలస్థానే కొత్తవాటిని అమర్చడానికి, కొత్త వాహనాల కొనుగోలుకు రు. 24 లక్షల

రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీకి 57.5 శాతం ఓట్లు

హైదరాబాద్. మార్చి 23—లోక సభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పార్టీలకు లభించిన ఓట్ల వివరాలు ఈ దిగువ విధంగా వున్నాయి

రాష్ట్రంలోని 42 లోకసభ స్థానాలలో మొత్తం2 75.73 371మంది ఓటర్లు వుండగా, వారిలో 1.72 20.943 మంది మాత్రమే ఓటుచేశారు. వీటిలో చెల్లుబడి అయిన ఓట్లు 1.67.05 123 కాగా చెల్లుబడికాని 5 15 820 ఓట్లు.

రాష్ట్రంలోని 42 స్థానాలకు కాంగ్రెసు పార్టీ పోటీచేసి 41 స్థానాలను గెల్చుకుంది కాంగ్రెసు పార్టికి మొత్తం 95.82.708 ఓట్లు వచ్చాయి కాగా ఇది మొత్తం పోలయిన ఓట్లలో 57.6 శాతం.

జనతా పార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెస్ కలిసి 37 స్థానాలకు పోటీ చేసి. ఒక్క స్థానాన్ని మాత్రమే గెల్చుకోగలిగాయి. ఈపార్టీకి మొత్తం 54 00 646 ఓట్లు రాగా అది మొత్తం పోలయిన ఓట్లలో 32 శాతం

సి.పి.ఐ. పది స్థానాలకు పోటీ చేసి ఒక్క స్థానాన్ని కూడా సంపాదించలేదు. సి.పి.ఐ.కి లభించిన ఓట్లు 4.46 944కాగా, ఇది మొత్తం పోలయిన ఓట్లలో 2.7 శాతం. మాత్రమే.

మార్క్సిస్టు పార్టీ కూడా ఆరు స్థానాలకు పోటీచేసి ఒక్క సీటును కూడా గెల్చుకోలేకపోయింది. మొత్తం సి.పి.ఎం. కు 7 86,719 ఓట్లు వచ్చాయి. అంటే మొత్తం పోలయిన ఓట్లలో ఇది 4 9 శాతం.

35 నియోజకవర్గాలలోని ఇండిపెండెంట్లు. ఇతరులు మొత్తం 70 మంది పోటీ చేయగా వారికి ఒక్కస్థానంకూడా లభించలేదు వారికి 4.89 009 ఓట్లు వచ్చాయి. అంటే మొత్తం పోలయిన ఓట్లలో ఇది 2 9 శాతం మాత్రమే మొత్తం 70 మందిలో 68 మంది ఇండిపెండెంట్లు. ఒకరు రివల్షిక్షన్ పార్టీ అభ్యర్థి. మరొక అభ్యర్థి రామరాజ్య పరిషత్తుకు చెందినవారు.

"ప్యాసుకు చిహ్నం"
శ్రీ గిరిజా గైడ్సు
3,4,5 తరగతులకు
అత్యుత్తమ మైనవి
ప్రతి గైడు నందు
అన్ని పట్టిక్సు ఉంటాయి !
శ్రీ గిరిజా పబ్లికేషన్సు
విజయవాడ - 1.

లారీ మీదుగా పోగా సైకిలిస్టు మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం. మార్చి 23—తాడేపల్లిగూడెం శివార్లలో ఒక సైకిల్ మీదుగా లారీపోగా సైకిల్‌పై వెడుతున్న వ్యక్తి మరణించాడు. ఈ ప్రమాదం మొన్నరాత్రి జరిగింది.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 25

విజయవాడ

ఉ॥ 7.45 చిత్రతరంగిణి. 8.30 డి. రామారావు వేణువు. మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.05 డి. రామారావు: వేణువు 1.00 చిత్రతరంగిణి. 1.30 తరుణీమందిరి 2.10 చిత్రతరంగిణి. సా॥ 5.15 యువవాణి, 6.30 యువవాణి, 7.45 హైదరాబాదువరె. 8.00 పల్లె సీమలలో ఆకాశవాణి 8.30 వాద్య బృందం 9.30 దక్షిణప్రాంత సంగీతసభ: కె. కుప్పుస్వామి గానం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.30 చిత్రసీమ. 8.30 కె.ఆర్. సుబ్రహ్మణ్యం గానం. 12.05 ప్రాథమిక పాఠశాలకు బుర్రకథ. 1.00 చిత్రసీమ. సా॥ 5.15 సంగీతమధుర: గాయత్రి వీణ. 6.40 మాటా—మంతీ. 7.45 ఈనాటి వివరణం. 8.00 మీదు కోరిన పాటలు. 8.30 సంచికా కార్యక్రమం. 8.45 లలిత సంగీతం. 9.30 దక్షిణప్రాంత సంగీత సభ: కె. కుప్పుస్వామి: గానం.

హైదరాబాద్—బి

యువవాణి ఉ॥ 7.55 యువవినోదిని: అభాగిని—కథ. కవిత. మెరుపులు చిత్రసీమ సా॥ 6.15 కర్ణాటక సంగీతం. 7.05 చైతన్య స్రవంతి.

విశాఖపట్టణం

ఉ॥ 7.30 సుప్రభాత సంగీతం కె. రంగనాథం: వీణ. 7.45 మధురిమ. మ॥ 12.05 మధురిమ. 1.05 ఎర్విన్ సుల్తానా గానం సా॥ 8.15 చిత్రగుంజన్. 8.00 స్వరమాలిక 9.30 దక్షిణప్రాంత సంగీతసభ: కె. కుప్పుస్వామి: గానం.

కడప

ఉ॥ 7.30 కర్ణాటక సంగీతం ఆర్. కె. శ్రీకంఠన్: గానం 8.20 చిత్రమంజరి. మ॥ 1.00 చిత్రహరి. సా॥ 5.15 చిత్రమాల 8.05 ఇంద్రధనస్సు. 9.30 దక్షిణ ప్రాంత సంగీతసభ: కె కుప్పుస్వామి: గానం.

మద్రాసు—బి

9.30 తెలుగు కార్యక్రమం: విద్వాన్ విశ్వంగారి జీవితము, టి.వి.కె శాస్త్రిచే పరిచయం.

దేశంలో కాంగ్రెసుకు మరికొన్ని పరాజయాలు

న్యూఢిల్లీ. మార్చి 23—మధేపూర్ (బీహార్)లో జనతా అభ్యర్థి శ్రీ బిందేశ్వరిప్రసాద్ గెలుపొందారు. ఈయన బీహార్ మాజీ ముఖ్యమంత్రి.

జనతాపార్టీ అభ్యర్థి శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా శ్రీ సింగ్‌పై విజయం సాధించారు.

మధ్యప్రదేశ్‌లో విదిశ నియోజకవర్గంలో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ రాఘవజీత్ కాంగ్రెస్ ప్రత్యర్థి. అఖిలభారత యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ గుప్తరన్ ఆజమ్‌ను లక్షకుపైగా ఓట్ల తేడాతో ఓడించారు.

హాజీపూర్(బీహార్) నియోజకవర్గంలో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ రామవిలాస్‌పాస్వాన్ విజయం సాధించారు.

బిజ్‌నోర్(యు.పి.)లో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ మహీలాల్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పూల్‌సింగ్‌ను ఓడించారు.

ఒరిస్సా బెర్హంపూర్ నియోజకవర్గంలో మాజీ రాష్ట్రపతి శ్రీ వి.వి గిరి కుమారుడు శ్రీ శంకరగిరిని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. జగన్నాథరావు దూరైవేల ఓట్ల తేడాతో ఓడించారు.

దుమ్మా (బీహార్) నియోజక వర్గంలో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ రాజేశ్వరి హేమరామ్ గెలుపొందారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పృథ్వీచంద్ కిష్కును శ్రీరామ్ ఓడించారు.

సేలంపూర్ (యు.పి) నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థి శ్రీ రామ్‌సరేష్ కుష్వాహా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తారకేశ్వర్ పాండేను ఓడించారు.

బస్తీ (యు.పి) స్థానాన్ని జనతాపార్టీ అభ్యర్థి శ్రీ శివనారాయణ్ గెలుచుకున్నారు.

సైదాపూర్(యు.పి.)నియోజకవర్గంలో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ రామ్‌సాగర్ గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శంకర్ ప్రసాద్‌శాస్త్రిని ఆయన ఓడించారు.

శ్రీ సురేంద్రపాల్ సింగ్ ఓటమి

ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షార్ నియోజక వర్గంలో కేంద్రమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్‌ను జనతాపార్టీ అభ్యర్థి శ్రీ మహమూద్ హసన్ ఖాన్ ఓడించారు.

మహారాజ్‌గంజ్ (బీహార్) నియోజక వర్గంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దరోగారాయ్‌పై 2 61 లక్షల ఓట్ల తేడాతో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ రామదేవ్ సింగ్ గెలుపొందారు.

మిజోరాం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిని ఇండిపెండెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్. తాతుయామా ఓడించారు.

మధ్యప్రదేశ్‌లోని సియోని నుంచి జనతా అభ్యర్థి శ్రీ విశ్వలదంద్రిజై గెలుపొందారు

ఉత్తరప్రదేశ్‌లోని బాలియా నియోజకవర్గం నుంచి జనతా పార్టీ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ గెలుపొందారు. ఖలీల్‌బాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై జనతా పార్టీ అభ్యర్థి శ్రీ బ్రిజ్‌భూషణ్ తివారి విజయం సాధించారు.

"అస్సాంలోని కోక్రాజ్‌హార్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ చరణ్ గెలుపొందారు దాద్రే నియోజకవర్గంలో జనతా అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఇస్మాయిల్ హాన్స్ ఖాన్ విజయం సాధించారు

సి.పి.ఐతో ఎడమొగం కాంగ్రెస్ ఓటమికి కారణం

"ఇజ్వెస్టియా" వ్యాఖ్యానం

మాస్కో. మార్చి 23— ఎన్నికలలో శ్రీమతి ఇందిరా గాంధీ ఘోర పరాజయాన్ని పొందడానికి, అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పటి నుంచీ చేసిన పొరపాట్లు, దౌర్జన్యకాండయే కారణమని "ఇజ్వెస్టియా" అనే పార్టీ వార్తాపత్రిక పేర్కొంది.

ఎన్ని రాష్ట్రాలలో సి.పి.ఐతో సహకరించడానికి కాంగ్రెస్ పార్టీ సమ్మతించకపోవడం కూడా ఈ ఘోర పరాజయానికి పరిస్థితిందని "ఇజ్వెస్టియా" పేర్కొంటూ తన అభిప్రాయాన్ని కూడా ఈ పత్రిక ప్రకటించింది

ఇండియాలో న్యాయమైన ఎన్నికలు : పాక్ మాజీ మంత్రి ప్రశంస

రావల్పిండి మార్చి 23— పాకిస్తాన్ మాజీ మంత్రి శ్రీ అబ్దుల్ క్యయిమ్‌ఖాన్ నేడు ఒక ప్రకటనచేస్తూ ఇండియాలో జరిగిన ఎన్నికలు న్యాయంగా, దౌర్జన్యరహితంగా జరిగాయని అనడానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు ప్రజల తీర్పును శ్రీమతి గాంధీ హుందాగా గౌరవించినందుకు ఆయన అభినందించారు

బ్రిటన్‌లో సంచలనం

లండన్ మార్చి 23— ఇండియాలో జరిగిన ఎన్నికల ఫలితాలు లండన్‌లో భారతీయులకు పదారాన్ని కలిగించినట్లు వార్తలు వచ్చినా మొత్తంమీద బ్రిటన్‌లో పెద్ద సంచలనం కలిగించింది

బ్రిటిష్ పత్రికలన్నీ ఇండియా ఎన్నికల ఫలితాలను విశేషాలను ప్రముఖంగా అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రచురించాయి

అమెరికా మాజీ రాయబారుల వ్యాఖ్యలు

ఇండియాలో అమెరికా రాయబారిగా పని చేసిన శ్రీ పాట్రిక్ మొయినిహాన్ ఒక ప్రకటన చేస్తూ ఇండియాలో ఓటరు ఒక కీలక పరీక్షలో విజయం సాధించారని అన్నారు.

మరొక మాజీ రాయబారి శ్రీ కాక్స్ ఒక ప్రకటన చేస్తూ, ఇండియాలో శ్రీమతి గాంధీ కాంగ్రెసు ప్రభుత్వం పైదొలగడం వలన అమెరికా, ఇండియా సంబంధాలు మెరుగుకాగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

నంద్యాల మార్కెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల. మార్చి 23—

(క్వింటాలు)		రు.
వరలక్ష్మి వ్రత్తి		615.00
ఎం. పి. యు 5	360.00 నుంచి	605.00
ముంగారి	428.00 నుంచి	430.00
వేరుసెనగ పప్పు		390.00
వేరుసెనగ నూనె		880.00
కొత్తవింతపండు	380.00 నుంచి	900.00
మిర్చి	700.00 నుంచి	850.00
సెనగలు		160.00
పెసలు		190.00
కందులు		290.00
మినుములు		290.00

విపణివీథి

ధాన్యం—బియ్యం

విజయవాడ. మార్చి 23—

అక్కుపప్పు ధాన్యం	క్వింటాల్	90.00
మసూరి	"	106.67
మసూరి బియ్యం		168.00
అక్కుపప్పు	"	150.00

వేరుసెనగ నూనె

బందరు	955.00
విజయవాడ	955.00
వేరుసెనగ	290.00
మసూరి బియ్యం కొత్తవి	185.00
" పాతవి	220.00

అపరాలు

విజయవాడ. మార్చి 23—

కందులు	క్వింటాల్	200.00
మినుములు		240.00
పెసలు		190.00
సెనగలు		165.00

వేరుసెనగకాయ

కడప	290.00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	800.00	950.00
పాలకొల్లు	700.00	900.00

పసుపుకొమ్ములు

దుగ్గిరాల	415.50

రేపే ఉదయం ఆటతో
రేపే విడుదల
బిజయవాడ...శేష్‌మహల్ A.C.
పైజీగ్.....విలామహల్ A.C.
నెల్లూరు.....శ్రీరామ్ A.C.
మచిలీపట్నం..లక్ష్మీటాకీస్
కర్నూలు.....నేతాజీ
వినోద్‌మెహ్రా
ఫరిదాజలాల్
మోనిషా
మెహమూద్
నటించిన...
నవరసభరిత...
నవ్వుల్చిన...
నవ్వుల్చిన నవ్వుల్చిన
నిర్మాత: మెహమూద్, వర్ధమాన దర్శకుడు: కె.రామనాథన్
రాజశ్రీ పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్ బి.వి.రావు DEVI

నేటి నవతరంకోసం
నిర్మించిన చిత్రం!
దమ్మిత
1
విడుదల!
ఉదయం ఆటతో
పెంగమూరి మధుసూదన
భువనసుందరి కథ
సంగీతం: సత్యం
నిర్మాత: బి.వెంగళరెడ్డి
దర్శకత్వం: జి.యోగానంద్
కథ: భువనసుందరి నవల ఆధారంగా: త్రిపురనేని మారుతీరావు, తోట్టిపల్లి వెంకటేశ్వరరావు
సుగుణ కళాకేంద్ర
SUVARNA

ప్రకాశమైన
బిల్
సిరా
కయారీలు
ఇండస్ట్రియల్
రిసెర్చికార్పొరేషన్
మదరాసు-600 041
బెంగళూరు-560 003
ADWAVE/IRC/373 TEL

శ్రీమతి మాదిరెడ్డి సులోచన రామారావు నవలకు ఆధారంగా నిర్మించిన చిత్రం
సల్లని ఆర్ట్ పిక్చర్స్
శోభారాణి మనవి
ఈస్ట్‌మన్‌కలర్
7 వ వారం
శ్రీమతి లక్ష్మీకుమారి మధుసూదనరావు
నిర్మాతలు ఎస్.వెంకటరత్నం, కె.రవీంద్రనాథ్
లక్ష్మీ పిలింస్
LAKSHMIPUB8

సుప్రసిద్ధ ఆర్ట్ పిక్చర్స్ గజతోత్సవ సంవత్సరం
1952-1977
25
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
వ వారం
ఆలుమగలు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని రామారావు
సంగీతం: టి.చలపతిరావు
NVKR
నవయుగ

రేపే
బ్రహ్మాండమైన
విడుదల!
దేవరకొండ రామనాథశాస్త్రి సమర్పించు
ఫ్రెండ్స్ & చిత్కళా కంబైన్స్...
రాజు కోరిన రోజా
ఆంధ్ర: పూర్ణి లిజీష
నైజాం: విజయా సురేష్
కలర్
కళాభినేత్రి వాణిశ్రీ - పద్మశ్రీ శివాజీగణేశన్
పోటీపడి నటించిన రంగుల వైభవం!
నిర్మాతలు: పైడ్వాల సత్యనారాయణమూర్తి, దేవరకొండ నరసింహ అప్పారావు
నిర్వహణ: B.V.S. భాస్కరరావు
దర్శకత్వం: విజయన్

విజయవాడ — ఊర్వశి 70 ఎం. ఎం. (ఎ.సి): విజయనగరం — న్యూ పూర్ణా: రాజమండ్రి — జయశ్రీ: కాకినాడ — సత్యగౌరి: ఏలూరు — పాండురంగా పిక్చర్ ప్యాలెస్: గుంటూరు — రాధాకృష్ణా: తెనాలి — గెయిటీ: నెల్లూరు — వినాయక సినిమా: హైదరాబాద్ — సంగం: సికింద్రాబాద్ — రాజేశ్వరి: ఖైరతాబాద్ — రీగల్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010 Editor : Nanduri Ramamohana Rao.